సాక్షి 24|7
జయశంకర్ భూపాలపల్లి
మంగళవారం
29-8-2017

పేదరిక నిర్మూలనే లక్ష్యం

- ప్రతి ఇంట్లో ఎల్‌పీజీ కనెక్షన్ ఉండేలా చూడాలి
- వ్యక్తిగత పరిశుభ్రత, మరుగుదొడ్డి తప్పనిసరి
- జిల్లా అధికారులతో కలెక్టర్ ఆకునూరి మురళి

- వివరాలు 2లో▶



మత్స్య వికాసం..

- 2.10 కోట్ల చేప పిల్లలను వదలనున్న అధికారులు
- ఏర్పాట్లు పూర్తి చేసిన యంత్రాంగం
- నీటిపారుదల శాఖ చెరువుల్లో 79 లక్షలు
- గ్రామ పంచాయతీ చెరువుల్లో 94 లక్షలు

మొత్తం చెరువులు 667

100% రాయితీ

భూపాలపల్లి రూరల్:

కులవృత్తులకు మనుగడ లేక గ్రామీణ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమవుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఆ వృత్తులపై ఆధారపడినవారిని ఆదుకునేందుకు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టింది. ఇందులో భాగంగా మత్స్యకారుల సంక్షేమం కోసం గత సంవత్సరం నుంచి వంద శాతం రాయితీతో చెరువుల్లో చేప పిల్లల పంపిణీకి శ్రీకారం చుట్టింది. ఈ ఏడాది బడ్జెట్‌లో చేపల పెంపకం నుంచి మార్కెటింగ్ వరకు అన్ని దశల్లో వారికి అండగా ఉండేందుకు నిధులు కేటాయించింది. వారు గ్రామాల్లో తిరిగి చేపలు అమ్మేందుకు వారికి రాయితీపై వాహనాలు అందించేందుకు కసరత్తు ప్రారంభించింది. గత సంవత్సరంలాగే ఈ సారి కూడా చెరువుల్లోకి నీరురాగానే చేపపిల్లలను వదలాలని జిల్లా అధికార యంత్రాంగం ప్రణాళికలు రూపొందించింది. ఈ ఏడు జిల్లాలో మూడు రిజర్వాయర్లతోపాటు 667 చెరువుల్లో సుమారు 2.10 కోట్ల చేప పిల్లలు వదలనున్నారు.

2.10 కోట్ల చేప పిల్లల లక్ష్యం..

ఈ ఏడాది జిల్లాలోని చెరువుల్లో 2.10 కోట్లు చేప పిల్లలను వదలాలని లక్ష్యం పెట్టుకున్నప్పటికీ వర్షాలు ఇంకా పూర్తి

- మిగతా 2లో▶

మొత్తం మత్స్యకార సొసైటీలు 104

మొత్తం మత్స్యకార కుటుంబాలు 9,870

- కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం రద్దుకు పోరుబాట
- దశలవారీ ఆందోళనలకు ఉద్యోగుల సిద్ధం
- ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో పోరాటం
- 30న బైక్ ర్యాలీ.. సెప్టెంబర్ 1న నిరసన
- బైక్ ర్యాలీకి రాష్ట్ర నాయకుల రాక

ఢీపీఎస్



హన్మకొండ అర్బన్:

ఉద్యోగుల మెడపై కత్తిలా వేలాడుతున్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం(సీపీఎస్)ను రద్దు చేయాలనే డిమాండ్‌తో ఉద్యోగులు పోరుబాట పట్టేందుకు సిద్ధమయ్యారు. ఇప్పటికే వివిధ సంఘాల ఆధ్వర్యంలో నిరసనలు, వినతిపత్రాల అందజేత కొనసాగుతుండగా... ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసేందుకు వారు సమాయత్తమయ్యారు. టీఎన్జీఓస్

- మిగతా 2లో▶



పోరుబాట ఇలా..▶

ఆగస్టు 30 : ఎంజీఎం జంక్షన్ నుంచి అర్బన్ జిల్లా కలెక్టరేట్ వరకు ర్యాలీ.

సెప్టెంబర్1 : అన్ని మండల, డివిజన్, జిల్లా కేంద్రాలతో పాటు కలెక్టరేట్‌లో ఉద్యోగులు భోజన విరామ నిరసన కార్యక్రమం నిర్వహించనున్నారు. అనంతరం అధికారులకు సీపీఎస్ రద్దు కోరుతూ వినతిపత్రాలు అందజేస్తారు.



కేయూలో న్యాక్ పర్యటన

- వివిధ విభాగాలను సందర్శించిన పీర్ కమిటీ సభ్యులు
- ప్రొఫెసర్ ఎన్‌సీ గౌతమ్ నేతృత్వంలో మూడు బృందాలుగా ఏర్పడి తనిఖీలు
- పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించిన వీసీ
- ఐదేళ్ల ప్రగతిపై వివరించిన సాయన్న
- నేడు, రేపు కొనసాగనున్న పరిశీలన

- వివరాలు 11లో▶

రైతు సమితులు

సాక్షి, వరంగల్ రూరల్

రైతులకు సంబంధించి భూ సమస్యలు, గిట్టుబాటు ధర, ఆర్థికసాయం, ఇతర సమస్యలకు పరిష్కారం చూపాలనే ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం రైతు సమన్వయ సమితులకు శ్రీకారం చుట్టింది. సెప్టెంబర్ 1 నుంచి 9వ తేదీ వరకు వాటికి సంబంధించిన ప్రక్రియను పూర్తి చేయాలని సీఎం కేసీఆర్ సైతం ఆదేశాలు ఇచ్చారు. ఈ మేరకు గ్రామ స్థాయిలో అధికారులు కసరత్తు

- మిగతా 2లో▶

- సెప్టెంబర్ 9లోగా ఏర్పాటు చేయాలి
- డిప్యూటీ సీఎం కడియం, మంత్రి చందూలాల్‌కు బాధ్యతలు
- ఉమ్మడి వరంగల్ జిల్లాలో 6,27,415 మంది రైతులు
- ఈనెల 30న హన్మకొండలో, 31న హైదరాబాద్‌లో వ్యవసాయ అధికారులతో సమావేశం
- ఇప్పటి నుంచే పావులు కదుపుతున్న అధికార పార్టీ నాయకులు



జయశంకర్ భూపాలపల్లి
మంగళవారం | ఆగస్టు | 29 | 2017
సాక్షి

పేదరిక నిర్మూలనే లక్ష్యం

జిల్లా అధికారులతో కలెక్టర్ మురళి



మాట్లాడుతున్న కలెక్టర్ మురళి

భూపాలపల్లి: జిల్లాలో పేదరికాన్ని నిర్మూలించేందుకు అధికారులు అంకితభావంతో పనిచేయాలని కలెక్టర్ మురళి పిలుపునిచ్చారు. పేదరిక నిర్మూలన కార్యక్రమం అమలుకు ప్రయోగాత్మకంగా ఎంపిక చేసిన జిల్లాలోని 72 గ్రామాలను స్వచ్ఛందంగా దత్తత తీసుకున్న ఎంపీడీఓలు, ఈఓపీఆర్‌డీలు, సెర్ప్ ఏపీఎంలు, సీసీలు, పంచాయతీ కార్యదర్శులతో ఆయన స్థానిక జెన్‌కో సమావేశ మందిరంలో సోమవారం సమావేశమయ్యారు. జిల్లాలో పేదరిక నిర్మూలనకు చేపట్టాల్సిన పనులపై అధికారులకు మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఎంపిక చేసిన 72 గ్రామపంచాయతీల్లో పేదరిక నిర్మూలనకు గృహవసతి, ఆహార భద్రత, విద్య, వైద్యం, పారిశుధ్యం, జీవనోపాధి కల్పన, విద్యుత్, వంటగ్యాస్, రవాణా, శుద్ధిచేసిన తాగునీరు తదితర పది మౌలిక వసతులను కల్పించడమే అధికారుల లక్ష్యంగా ఉండాలన్నారు. ఎంపిక చేసిన గ్రామాల్లో ఎన్ని కుటుంబాలకు ఎల్‌పీజీ గ్యాస్ కనెక్షన్ ఉందో సర్వే చేసి వివరాలు అందించాలని ఆదేశించారు. అలాగే విలేజ్ వాటర్ అండ్ శానిటేషన్ కమిటీని ఏర్పాటు చేసి గ్రామంలో ఎంత మందికి మరుగుదొడ్లు ఉన్నాయో సర్వే చేసి వివరాలు సేకరించి సెప్టెంబర్ 8వ తేదీలోగా అందజేయాలన్నారు. సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి, డీఆర్‌ఓ చంద్రమౌళి, జిల్లా పౌరసరఫరాల అధికారి రాజారాం, ఎంపీడీఓలు, ఈఓపీఆర్‌డీలు, ఐకేపీ డీపీఎంలు, ఏపీఎంలు, సీసీలు, పంచాయతీ కార్యదర్శులు, స్వచ్ఛభారత్ మిషన్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ అంజన, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ చంద్రశేఖర్, సరిత, సయిమున్నీసా తదితరులు పాల్గొన్నారు.

కేఎల్‌పీలో 'స్వచ్ఛ పక్వాడా'



గని వద్ద పిచ్చి మొక్కలను తొలగిస్తున్న ఏరియా జీఎం కొండయ్య, అధికారులు

గణపురం(భూపాలపల్లి): స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ పక్వాడాలో ప్రతి కార్మికుడు, అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని సింగరేణి ఏరియా జీఎం పి. కొండయ్య పిలుపునిచ్చారు. మండలంలోని కాకతీయ లాంగ్ వాల్ ప్రాజెక్టులో ఆయన స్వచ్ఛ పక్వాడా కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించి కార్మికులు, అధికారులతో కలిసి గని ఆవరణలో పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొన్నారు. సింగరేణీయులు తమ ఇంటి ఆవరణ, గని ఆవరణ, కార్మికవాడలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ఆరోగ్యవంతమైన జీవితం సాధ్యమవుతుందన్నారు. అనంతరం గని ఆవరణలో పెరిగిన పిచ్చి మొక్కలను ఆయన గంట పాటు తొలగించారు. కార్యక్రమంలో ఎస్‌ఓ టు జీఎం పద్మనాభ రెడ్డి, ఏజెంట్ టీవీ రావు, మేనేజర్ ఠాగూర్, పర్సనల్ మేనేజర్ రాజేంద్ర కుమార్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ ఎస్. సాధన్ పాల్గొన్నారు.

'ధీ'పీఎస్..

▶మొదటిపేజీ తరువాయి

ఆధ్వర్యంలో ఉద్యోగ సంఘాల రాష్ట్ర జేఏసీ ఈ పోరాటంలో పెద్దన్న పాత్ర పోషిస్తోంది. ఈ క్రమంలో దాని అనుబంధ ఉద్యోగ సంఘాలు, ఉద్యోగులు కదం తొక్కేందుకు సై అంటున్నారు. సామాజిక మాధ్యమాల ద్వారా ఆందోళన కార్యక్రమాలను విజయవంతం చేయాలని విస్తృత ప్రచారం చేపట్టారు. ఇప్పటికే రాష్ట్ర స్థాయిలోఉద్యోగ సంఘాల నేతలు.. సీఎస్‌ను కలిసి వినతిపత్రాలు అందజేశారు. తదుపరి కార్యాచరణలో భాగంగా జిల్లాల్లో బైక్ ర్యాలీలు, నిరసన కార్యక్రమాలకు పిలుపునిచ్చారు.

సీపీఎస్ పరిధిలోకి 12 వేల మందికి పైగా..

కేంద్ర ప్రభుత్వ సూచనల ప్రకారం సీపీఎస్‌పై 2004 సెప్టెంబర్ ఒకటిన అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సర్కారు 653, 654, 655 జీఓలు జారీ చేసింది. ఈ ఉత్తర్వుల ప్రకారం 2004 సెప్టెంబర్ ఒకటి తర్వాత ఉద్యోగాల్లో చేరిన ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం వర్తించదు. వీరందరూ కొత్తగా రూపొందించిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం పరిధిలోకి వస్తారు. అయితే.. ఈ విధానంలో తమకు ఏమాత్రం రక్షణ లేదని, కనీస సదుపాయాలు లేవని, ఎవరైనా ఉద్యోగి మరణించినా సదరు కుటుంబానికి పెన్షన్ కూడా వచ్చే పరిస్థితి లేదని ఉద్యోగులు వ్యతిరేకించారు. ఈ స్కీంపై అప్పటి నుంచీ వ్యతిరేకత కొనసాగుతూనే ఉంది. అయితే సీపీఎస్ పరిధిలోకి వచ్చే ప్రభుత్వ ఉద్యోగుల సంఖ్య తక్కువగా ఉండడంతో ఈ సమస్యపై ఎవరూ పెద్దగా స్పందించలేదు. 2004 సెప్టెంబర్ తర్వాత జరిగిన నియామకాల్లో ఎక్కువ పోలీస్, టీచర్ పోస్టులే ఉన్నాయి. అటెండర్ నుంచి డిప్యూటీ కలెక్టర్ వరకు అందరూ సీపీఎస్ పరిధిలోని ఉద్యోగులే అయ్యారు. రానురాను కొత్తగా వచ్చే ఉద్యోగుల సంఖ్య క్రమక్రమంగా పెరుగుతూ వస్తోంది. ప్రస్తుతం ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో సీపీఎస్ పరిధిలోకి వచ్చే ఉద్యోగుల సంఖ్య 12 వేలకు పైగా ఉన్నట్లు అంచనా.

ఉమశమనమైనా కలిగించరూ..

ఉమ్మడి రాష్ట్రంలో సీపీఎస్‌పై ఇచ్చిన ఉత్తర్వులను పూర్తి స్థాయిలో మార్చడం కేంద్ర ప్రభుత్వ పరిధిలోని అంశం. అయితే రాష్ట్ర పరిధిలో అవకాశం ఉన్నంత వరకు అప్పటి రాష్ట్ర ప్రభుత్వం మార్పులు చేపట్టింది. ఉమ్మడి రాష్ట్రంలో ఇచ్చిన మూడు జీఓల్లో ఒకటైన 653ను రద్దు చేసింది. ఏపీలో ఉద్యోగులకు గ్రాడ్యుటీ, ఫ్యామిలీ పెన్షన్ వచ్చే విధంగా మార్పులు జరిగాయి. కానీ, కొత్తగా ఆవిర్భవించిన తెలంగాణలో అది అమలుకు నోచుకోలేదు. ఈ నేపథ్యంలో తెలంగాణలో కూడా రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని గ్రాడ్యుటీ, ఫ్యామిలీ పెన్షన్ అమలుకు చర్యలు తీసుకుని కొంత ఉపశమనం కల్గించాలని ఉద్యోగులు ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తున్నారు.

ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో పోరాటం

మొదట్లో సంఖ్యా బలం తక్కువ ఉన్నందున సీపీఎస్‌పై పెద్దగా గొంతుక వినిపించలేదు. క్రమంగా దాని పరిధిలోకి వచ్చే వారి సంఖ్య పెరిగింది. టీఎన్జీఓస్ వంటి పెద్ద సంఘాలు సీపీఎస్ పోరు విషయంలో మెతక వైఖరి అవలంబిస్తున్నాయనే ఉద్దేశంతో సీపీఎస్ పరిధిలోకి వచ్చే ఉద్యోగులు రాష్ట్ర, జిల్లా స్థాయిలో సంఘాలు ఏర్పాటు చేసుకుని పోరు ప్రారంభించారు. కాస్త ఆలస్యంగా అయినా సమస్య తీవ్రతను, తోటి ఉద్యోగుల ఇబ్బందులు గుర్తించిన టీఎన్జీఓస్, ఇతర ప్రధాన సంఘాలు సీపీఎస్‌పై తమ గొంతును పెంచాయి. ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి 'సీపీఎస్ అంతం.. ఉద్యోగుల పంతం' అనే నినాదంతో పోరుబాట పట్టాయి. ఉద్యోగులందరినీ ఏకం చేస్తూ జేఏసీగా ఏర్పడి సమరశంఖం పూరించాయి. రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకే జిల్లాలు, డివిజన్లు, మండల స్థాయి వరకు సీపీఎస్ పోరు ఊపందుకుంది. జేఏసీలో ఎన్జీఓలు, గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ సంఘాలు భాగస్వాములుగా ఉన్నాయి. సీపీఎస్ పోరులో భాగంగా ఉద్యోగ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 30న నిర్వహించనున్న బైక్ ర్యాలీలో జేఏసీ రాష్ట్ర చైర్మన్, టీఎన్జీఓస్ కేంద్ర సంఘం అధ్యక్షుడు కారం రవీందర్‌రెడ్డి, టీఎన్జీఓస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేందర్, జేఏసీ జిల్లా చైర్మన్ పరిటాల సుబ్బారావు పాల్గొననున్నారు.

ఐదు జిల్లాల్లో ఉద్యోగుల వివరాలు

జిల్లా పేరు	మొత్తం ఉద్యోగులు	సీపీఎస్ పరిధిలోకి వచ్చే ఉద్యోగులు
వరంగల్ అర్బన్	13,047	5,256
వరంగల్ రూరల్	8,500	3,026
జనగామ	4,510	1,502
మహబూబాబాద్	6,080	2,013
జయశంకర్	4,123	1,140
మొత్తం	36,260	12,937

సీపీఎస్ రద్దయ్యే వరకూ పోరాటం



సీపీఎస్ పథకం ఉద్యోగుల మెడపై కత్తిలా వేళాడుతోంది. సీపీఎస్‌ను రద్దు చేయించడం అన్నది సాధారణ విషయం కాదు. ఉద్యోగ సంఘాల ప్రతినిధులుగా మాకు సవాల్‌తో కూడుకున్నదే. రాష్ట్ర సంఘం, జేఏసీ పిలుపు మేరకు సీపీఎస్‌పై పోరుకు సిద్ధమయ్యాం. సీపీఎస్ రద్దుకు ఉద్యమాలకు కేంద్రమైన ఓరుగల్లు నుంచే సమర శంఖం పూరిస్తాం.

– రాజేష్‌కుమార్‌గౌడ్,
టీఎన్జీఓల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు

ర్యాలీని విజయవంతం చేయాలి..



సీపీఎస్‌పై పోరాటం మొదలైంది. సమస్య పరిష్కారమయ్యే వరకూ ఆపేదిలేదు. దశల వారీగా ఉద్యమం కొనసాగుతుంది. ఈ నెల 30న నిర్వహించే బైక్ ర్యాలీలో ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలి. సీపీఎస్ ఉద్యోగుల సమస్య మాత్రమే కాదు.. సంఘంగా ఉన్నప్పుడు ఇది సభ్యులందరి సమస్య. ఇందులో వేరే అనుమానాలకు తావులేదు. సీపీఎస్ అంతమే ఉద్యోగుల పంతం.

– రాజ్‌కుమార్,ట్రెస్సా అధ్యక్షుడు

రైతు సమితులు

▶మొదటిపేజీ తరువాయి

మొదలుపెట్టారు. ఇందులో భాగంగా ఈనెల 30న ఉమ్మడి వరంగల్ జిల్లాల వ్యవసాయ శాఖ అధికారులతో హన్మకొండలోని నందనా గార్డెన్‌లో డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి సమావేశం నిర్వహించనున్నారు. 31న హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో డీఏఓ, ఏడీ, ఏఓలతో రాష్ట్ర స్థాయి సమావేశం జరగనుంది.

ఇన్‌చార్జులుగా కడియం, చందూలాల్

ఉమ్మడి వరంగల్ జిల్లాలో రైతు సమన్వయ సమితుల ఏర్పాటును పర్యవేక్షణ బాధ్యతలను డిప్యూటీ సీఎం, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి, గిరిజన, పర్యాటక శాఖ మంత్రి అజ్మీరా చందూలాల్‌కు సీఎం కేసీఆర్ అప్పగించారు. వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్, జనగాం జిల్లాలకు కడియం శ్రీహరి, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలకు చందూలాల్ ఇన్‌చార్జులుగా వ్యవహరిస్తారు.

జిల్లా, మండల, గ్రామ స్థాయి సమితులు

ప్రతి జిల్లాకు జిల్లా, మండల, గ్రామ స్థాయి రైతు సమన్వయ సమితులు ఉంటాయి. జిల్లా సమితిలో 24 మంది సభ్యుల చొప్పున నియమించనున్నారు. ఒక్కో రెవెన్యూ గ్రామానికి 15 మంది సభ్యులతో గ్రామ సమన్వయ సమితిని నియమిస్తారు. సభ్యుల్లో మూడో వంతు మహిళలు ఉండేలా చూస్తారు. ఈ లెక్కన జిల్లా స్థాయిలో ఎనిమిది మంది, గ్రామ స్థాయిలో ఐదుగురు మహిళలు ఉంటారు. రాష్ట్ర స్థాయిలో నోడల్ విభాగంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ, జిల్లా నోడల్ ఆఫీసర్లుగా కలెక్టర్లు వ్యవహరించనున్నారు.

అధికార పార్టీ నేతల నజర్..

రైతు సమితులు రానున్న రోజుల్లో కీలకంగా మారనుండటంతో అధికార పార్టీ నాయకులు వాటిపై ఇప్పటి నుంచే దృష్టి కేంద్రీకరించారు. తమకు అనుకూలంగా ఉన్న వారినే రెవెన్యూ గ్రామాల్లో సభ్యులుగా చేర్చుకునేందుకు పావులు కదుపుతున్నారు. జిల్లా, మండల స్థాయిలోనూ తమకు ఉపయోగపడే వారే సభ్యులుగా ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఈ మేరకు రైతుల వివరాలు తెప్పించుకుంటున్నారు.

జిల్లా పేరు	సాగు విస్తీర్ణం ఎకరాల్లో	రైతులు	రెవెన్యూ గ్రామాలు
జయశంకర్	3,48,660	1,79,132	559
వరంగల్ అర్బన్	1,66,455	67,286	124
వరంగల్ రూరల్	3,11,693	1,33,925	225
మహబూబాబాద్	2,84,877	1,37,626	285
జనగామ	3,24,530	1,09,446	191
మొత్తం	14,36,215	6,27,415	

100% రాయితీ

▶మొదటిపేజీ తరువాయి

స్థాయిలో కురవకపోవడంతో చెరువులు నిండక ఆలస్యమవుతోంది. ప్రధాన జలాశయాలైన లక్నవరం, రామప్ప, గణపురం చెరువుల్లో 60 లక్షల చేపపిల్లలు వదలనున్నారు. నీటిపారుదల శాఖ పరిధిలో ఉన్న 141 చెరువుల్లో 79 లక్షల చేప పిల్లలు, పంచాయతీల పరిధిలో ఉన్న 526 చెరువుల్లో సుమారు 94 లక్షల చేపపిల్లలు పంపిణీ చేయనున్నారు. కానీ ఇప్పటికీ చిట్యాల, మొగుళ్లపెల్లి, టేకుమట్ల మండలాల్లోని చెరువులు కుంటలు నిండలేదు. ఇక్కడ చెరువులు నిండితేనే చేప పిల్లలను వదిలే అవకాశాలున్నాయి.

వారం రోజుల్లో చేప పిల్లల పంపిణీ



జిల్లాలో వర్షాలు కురవని కారణంగా చేపపిల్లలు పంపిణీ చేయలేదు. ఇటీవల కురిసిన వర్షాలకు చెరువులు 70 శాతం నిండాయి. చిట్యాల, టేకుమట్ల, మొగుళ్లపల్లి మండలాల్లో కూడా వర్షాలు కురుస్తున్నాయి. వారం రోజుల్లో చేప పిల్లల పంపిణీ కార్యక్రమం మొదలవుతుంది. అలస్యం అవడం వ ల్ల ఎలాంటి ఇబ్బంది లేదు. చేపపిల్లలను వదలడానికి సిద్ధంగా ఉన్నాం.

-వేణుగోపాల్, జిల్లా మత్స్యశాఖ అధికారి

మూడు రకాల చేపల పంపిణీ

ఈ సారి మత్స్యకారులకు అందించనున్న చేపపిల్లల్లో ప్రధానంగా చెరువుల్లో కట్ల రకం చేపపిల్లలు, రవులు బొచ్చులు, బంగారుతీగలాంటి చేపపిల్లలను సిద్ధం చేశారు.

9,870 మత్స్యకార కుటుంబాలకు లబ్ధి

చేప పిల్లల పంపిణీ ద్వారా 104 మత్స్యకార సొసైటీల పరిధిలో ఉన్న 9,870 కుటుంబాలకు ఆర్థికంగా లాభం చేకూరనుంది. ఈ సంఘాల్లో 12 మహిళా సంఘాలు, రెండు గిరిజన సంఘాలు ఉన్నాయి.

తల్లడిల్లిన పసిబాలుడు

- వేడిపాల గిన్నెలో పడి బాలుడికి తీవ్రగాయాలు
- విధుల్లో అంగన్‌వాడీ సిబ్బంది నిర్లక్ష్యం
- ఇద్దరిని విధుల నుంచి తొలగించిన అధికారులు
- దంతాలపల్లి అంగన్‌వాడీ సెంటర్–2లో ఘటన



అంగన్‌వాడీ సెంటర్-2 భవనం


విచారణ జరుపుతున్న డీడబ్ల్యూఓ స్వర్ణలత లెనినా


చికిత్స పొందుతున్న ప్రణీత్‌తేజ

అంగన్‌వాడీ కార్యకర్తల నిర్లక్ష్యం ఓ పసి బాలుడిని గాయాల పాల్జేసింది. వేడి పాల గిన్నెలో పడిన అతడు మంటను తాళలేక తల్లడిల్లిపోయాడు. ఓ వైపు బాలుడి తల్లి.. మరోవైపు అమ్మా అంటూ ఆ చిన్నారి చేసిన రోదనలు వైద్య సిబ్బందితో పాటు స్థానికులకు కన్నీళ్లు తెప్పించాయి.

దంతాలపల్లి(డోర్నకల్):

వేడిపాల గిన్నెలోపడిన బాలుడు తీవ్ర గాయాలపాలైన సంఘటన మండల కేంద్రంలో స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహిస్తున్న అంగన్‌వాడీ సెంటర్–2లో సోమవారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన సోమారపు సైదులు, విజయ దంపతుల కుమారుడు ప్రణీత్‌తేజ(4) స్థానిక అంగన్‌వాడీ సెంటర్–2లో చదువుతున్నాడు. సెంటర్–2లోనే ఉన్న మరో గదిలో అంగన్‌వాడీ 4వ కేంద్రాన్ని కొనసాగిస్తున్నారు. రోజులాగే సోమవారం కూడా ప్రణీత్‌తేజ సెంటర్‌కు వెళ్లాడు. అంగన్‌వాడీ కేంద్రంలో ఇద్దరు కార్యకర్తలు, ఇద్దరు ఆయాలు విధులకు హాజరయ్యారు. వంటగది లోపల పాలను వేడి చేసి గిన్నెను కింద ఉంచారు. ఈ క్రమంలో ప్రణీత్‌తేజతో మరో బాలుడు వంటగదిలోకి వెళ్లాడు. ఇద్దరు సరదాగా నెట్టివేసుకుంటుండగా ప్రణీత్‌తేజ ఒక్కసారిగా సమీపంలోని వేడిపాల గిన్నెలో పడి గాయాలపాలయ్యాడు. అక్కడే ఉన్న టీచర్ విజయ గమనించి ఏడుస్తున్న బాలుడిని పక్కకు తీసి స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లింది. వైద్యాధికారులు అక్షయ్‌కుమార్, సీతారామరాజు ప్రథమచికిత్స అందించి బాలుడి శరీరం సుమారు 45 శాతం కాలినట్లు తెలిపారు. మెరుగైన వైద్యం అందించాలని తల్లిదండ్రులకు సూచించడంతో అక్కడి నుంచి బాలుడిని వరంగల్ ఎంజీఎంకు తీసుకెళ్లి చికిత్స అందిస్తున్నారు.

ఇద్దరిని విధుల నుంచి తొలగింపు..

అంగన్‌వాడీ సెంటర్‌లో బాలుడు వేడిపాలలో పడి తీవ్రగాయాలయ్యాయనే సమాచారం తెలిసిన వెంటనే జిల్లా మహిళ శిశు సంక్షేమాధికారి స్వర్ణలత లెనినా, సీడీపీఓ శిరీష, సూపర్‌వైజర్ రమ, సంఘటనా స్థలానికి చేరుకొని ఘటనపై సిబ్బందిని వివరాలడిగి తెలుసుకున్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే ఎలా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమశాఖ డైరెక్టర్ విజయేంద్రబోయి, కలెక్టర్ ప్రీతిమీనా ఆదేశాల మేరకు నివేదిక తయారుచేసి సంఘటనకు బాధ్యులుగా చేస్తూ టీచర్ సోమారపు విజయ, ఆయా నెమ్మది లక్ష్మిని విధుల నుంచి తొలగిస్తున్నట్లు తెలిపారు. సెంటర్–4ను కూడా ఇందులోనే నిర్వహిస్తున్నారని, మిగతా ఇద్దరిపై విచారణ జరిపిన తర్వాత చర్యలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు.

రైల్వేస్టేషన్‌లో 82 కిలోల గంజాయి పట్టివేత

- నలుగురు ముంబై వాసుల అరెస్ట్
- కేసు నమోదు, రిమాండ్‌కు తరలింపు
- గంజాయి విలువ రూ.8లక్షలు

రైల్వేగేట్: వరంగల్ రైల్వేస్టేషన్‌లో జీఆర్‌పీ పోలీసులు 82 కిలోల ఎండు గంజాయిని పట్టుకున్నారు. వరంగల్ జీఆర్‌పీ సీఐ జూపల్లి వెంకటరత్నం తెలిపిన వివరాల ప్రకారం.. రైల్వే డీజీపీ టి.కృష్ణప్రసాద్, ఎస్పీ రాజేంద్రప్రసాద్, డీఎస్పీ శ్రీనివాస్‌రావు ఆదేశాల మేరకు భువనేశ్వర్ నుంచి ముంబాయి వెళ్లే కోణార్క్ ఎక్స్‌ప్రెస్ రైలులో తనిఖీల్లో భాగంగా విజయవాడ నుంచి తనిఖీలు చేస్తుండగా రైలులోని జనరల్ భోగీలో ముంబాయి ప్రాంతానికి చెందిన రాణిరాజు నాయుడు(60), రవి మరియప్పన్ దేవర్(32), ఆర్తి రవి దేవర్(28), ప్రతిభారాజు నాయుడు అనే నలుగురు కుటుంబసభ్యులు ఎనిమిది బ్యాగుల్లో అక్రమంగా 82 కిలోల ఎండుగంజాయి తరలిస్తున్నారు. రైలు వరంగల్‌కు రాగానే పట్టుకున్న గంజాయితో పాటు నలుగురు నిందితులను రైల్లోనుంచి దింపినట్లు సీఐ వెంకటరత్నం తెలిపారు. పట్టుకున్న గంజాయి విలువ రూ.8లక్షలుంటుందని, నిందితులపై 146/2017 యూ/ఎస్ 8(సీ) 20(బి) ఆఫ్ ఎన్‌డీపీఎస్ ఆక్ట్ కింది కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించామన్నారు. నిందితులు నలుగురు చాలా ఏండ్ల కింద ఆంధ్రా నుంచి వెళ్లి ముంబాయిలో స్థిరపడినట్లు తెలిపారు. జీఆర్‌పీ ఎస్సై ఎస్.శ్రీనివాస్, సిబ్బంది రాజేందర్, సదానందం, చంద్రశేఖర్, రియాజుద్దీన్‌లతో పాటు కాజీపేట సిబ్బంది విజయ్‌కుమార్, శ్రీనివాస్ ఎంతో చాకచక్యంగా గంజాయిని పట్టుకున్నట్లు వివరించారు. సమావేశంలో కాజీపేట జీఆర్‌పీ సీఐ వెంకటేష్, ఎస్సైలు ఎస్. శ్రీనివాస్, పి.శ్రీనివాస్, దయాకర్, సిబ్బంది డి.రాజేందర్, జితేందర్‌రెడ్డి తదితరులున్నారు.


నిందితుల వివరాలు వెల్లడిస్తున్న జీఆర్‌పీ సీఐ వెంకటరత్నం

సబ్ డివిజన్ పరిధిలో 669కిలోల గంజాయి స్వాధీనం

రైల్వే సబ్ డివిజన్ పరిధిలో నెలన్నర వ్యవధిలో మొత్తం 669కిలోల గంజాయిని పట్టుకుని 22 కేసులు నమోదు చేశామని, ఈ దాడులలో 39 మందిని అరెస్ట్ చేసినట్లు సీఐ వెంకటరత్నం తెలిపారు. అలాగే వరంగల్ జీఆర్‌పీ పరిధిలో 9కేసులు నమోదు చేసి 18 మందిని అరెస్ట్ చేయగా, 368కిలోల గంజాయి పట్టుకున్నట్లు వివరించారు.

నిట్ ఫుడ్‌కోర్టులో అగ్నిప్రమాదం

- గ్యాస్ లీకేజీతో భారీ మంటలు
- తప్పిన పెనుప్రమాదం

కాజీపేట అర్బన్: వరంగల్ నిట్‌లో సోమవారం ఉదయం ఇనిస్టిట్యూట్ ఫుడ్ కోర్టు–ఏలో గ్యాస్ సిలిండర్ పైప్ లీకేజితో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. వివరాల ప్రకారం.. బీటెక్ మొదటి సంవత్సరం వెయ్యి మంది విద్యార్థులకు ప్రతిరోజు టిఫిన్, భోజనం అందించేందుకు గానూ ప్రైవేట్ కాంట్రాక్టర్‌కు టెండర్ ద్వారా అప్పగించారు. ఐఎఫ్‌సీ–ఏలోని కిచెన్ గదికి అనుసంధానంగా గ్యాస్ సిలిండర్లను భద్రపరచి ప్రత్యేక పైప్ ద్వారా కిచెన్‌లోనికి గ్యాస్‌ను అందిస్తారు. కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో గ్యాస్ పైప్‌లను పరీక్షించకపోవడం, తనిఖీ చేయకపోవడంతో గ్యాస్ లీకేజీ జరిగి ఉదయం టిఫిన్ చేస్తుండగా ఒక్కసారిగా భారీ మంటలు ఎగిసిపడ్డాయి. దీంతో అప్రమత్తమైన ఫుడ్‌కోర్టు సిబ్బంది కాజీపేట పోలీసులకు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. దీంతో వారు మంటలను అదుపులోకి తీసుకురావడంతో పెను ప్రమాదం తప్పింది. ఇప్పటికైనా కాంట్రాక్టర్లు ఫుడ్ కోర్టులోని వస్తువులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి ప్రమాదాలను నివారించాలని విద్యార్థులు, సిబ్బంది కోరారు.


ఎగిసిపడుతున్న మంటలు

దోపిడీకి పాల్పడిన వ్యక్తి అరెస్ట్

దొంగిలించిన బంగారు గొలుసు, సెల్‌ఫోన్ స్వాధీనం

కేసముద్రం: రెండు ఇళ్లలో చొరబడిన ఓ వ్యక్తి, ఇంట్లో ఉన్న వారిపై దాడికి పాల్పడి, బంగారు గొలుసు, సెల్‌ఫోన్‌ను దొంగిలించాడు. కాగా, ఆ వ్యక్తిని పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. డీఎస్పీ రాజమహేంద్రనాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని పెనుగొండ గ్రామానికి చెందిన లాకా నరేందర్ అనే వ్యక్తి సుతారి మేస్త్రీగా పనిచేస్తున్నాడు. వచ్చిన డబ్బులతో స్నేహితులతో కలిసి జల్సాలకు అలవాటుపడగా డబ్బులు సరిపోకపోవడంతో దొంగతనం చేయడానికి సిద్ధపడ్డాడు. దీంతో ఆగస్టు 6న రాత్రి ఇదే గ్రామానికి చెందిన గంధసిరి విజయ, సతీష్‌లు నిద్రిస్తుండగా వారి ఇంటివెనుక తలుపు తెరిచి నరేందర్ లోపలికి ప్రవేశించాడు. విజయ మెడలో ఉన్న బంగారు గొలుసు లాక్కొని, అక్కడున్న సెల్‌ఫోన్‌ను దొంగిలించే ప్రయత్నంలో మేల్కొన్న కుటుంబసభ్యులు కేకలు పెట్టడంతో వారిని బెదిరించి పరారయ్యాడు. ఈ క్రమంలో బంగారు గొలుసు అక్కడే పడిపోయింది. కొంతసమయం తర్వాత కన్మంతరి సరోజన మరుగుదొడ్డి నుంచి ఇంట్లోకి వెళ్తుండగా ఆమె మెడలో ఉన్న బంగారు గొలుసును లాక్కునే ప్రయత్నం చేశాడు. దీంతో ఆమె ప్రతిఘటించగా ఆమెను కొట్టి గాయపరిచాడు. ఇంతలో ఆమె భర్త, ఇంటిపక్కనున్న వారు రావడంతో నరేందర్ పరారయ్యాడు. ఈ మేరకు గంధసిరి విజయ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు, పెనుగొండ నుంచి మహబూబాబాద్‌కి వెళ్తున్న లకా నరేందర్‌ను అరెస్టు చేసి, అతడి వద్ద ఉన్న సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకుని, నిందితుడిపై సస్పెక్ట్ షీట్ ఓపెన్ చేసినట్లు డీఎస్పీ తెలిపారు.


నిందితుడి అరెస్టు చూపుతున్న డీఎస్పీ రాజమహేంద్రనాయక్

80 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత

గూడూరు(మహబూబాబాద్): మండలంలోని బొద్దుగొండ శివారులో ఆదివారం రాత్రి డీసీఎం లారీలో అక్రమంగా తరలిస్తున్న 80 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని సోమవారం పట్టుకున్నారు. హెడ్ కానిస్టేబుల్ రమేష్ తెలిపిన వివరాల ప్రకా రం.. మండలంలోని మట్టెవాడకు చెందిన ఓ వ్యక్తితో పాటు, మరో ఇద్దరు కొంతకాలంగా రేషన్‌బియ్యాన్ని అక్రమంగా రవాణ చేస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు తాము గస్తీ నిర్వహిస్తుండగా బొద్దుగొండ శివారుకు చేరుకోగానే, టీఎస్20, యుఏ1120 నంబర్ గల డీసీఎం వ్యాను రాగా తనిఖీ చేశామని, అందులో పీడీఎస్ బియ్యం ఉన్నట్లు గుర్తించామన్నారు. వెంటనే ఆ విషయాన్ని సీఐకి సమాచారం అందించి, డీసీఎంను పోలీసుస్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ విషయమై విచారణ జరుపుతున్నామని హెడ్‌కానిస్టేబుల్ రమేష్ తెలిపారు.

13.5 క్వింటాళ్ల రేషన్‌బియ్యం..

నెక్కొండ(నర్సంపేట): నెక్కొండ రైల్వేస్టేషన్ నుంచి మహారాష్ట్రకు తరలించేందుకు సిద్ధంగా ఉన్న 13.5 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని సోమవారం ఉదయం పట్టుకున్నారు. నెక్కొండ ఎస్సై మిథున్ తెలిపిన వివరాల ప్రకారం.. చెన్నారావుపేట మండలంలోని అమీన్‌పేట శివారు రేసుల బోడు తండా, కందిగడ్డ, ఉప్పు తండాలకు చెందిన బానోత్ హంక్యా, భూక్య ఈర్య, బాదావత్ బాలు, వాంకుడోతు కాంతమ్మ, ధర్మ, రమేష్, ఈర్య, జల్లీ గ్రామానికి చెందిన భూక్య హర్యాలతో పాటు నెక్కొండలోని రాజీవ్‌నగర్ కాలనీకి చెందిన గుంటూరు విజయలు నెక్కొండ రైల్వేస్టేషన్ నుంచి పొరుగు రాష్ట్రాలకు సింగరేణి ప్యాసింజర్‌లో అక్రమంగా రేషన్‌బియ్యాన్ని తరలిస్తుండగా పట్టుకున్నామన్నారు. వీరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఈ దాడుల్లో నెక్కొండ ఏఎస్సై అన్నారావు, సిబ్బంది శ్రీనివాస్, మధుసూధన్, సుధీర్, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉరి వేసుకుని వృద్ధుడి ఆత్మహత్య

కురవి(డోర్నకల్): భార్య, బిడ్డ చేరదీయడం లేదని మనస్థాపానికి గురై ఓ వృద్ధుడు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన కురవి మండలంలోని నేరడ శివారులోని జంగిలిగొండ క్రాస్ రోడ్ వద్ద సోమవారం జరిగింది. కురవి ఎస్సై తీగల అశోక్ తెలిపిన వివరాల ప్రకారం.. నర్సింహులపేట మండలం జయపురానికి చెందిన చిందం వెంకటయ్య(70) గత కొన్ని సంవత్సరాలుగా సూరత్‌లో ఉంటున్నాడు. అతని చిన్న కుమార్తె కొండబత్తుల శ్రీలత నేరడలో ఉంటుంది. వెంకటయ్య చిన్నకుమార్తె వద్ద ఉంటున్నాడు. భార్య, బిడ్డ చేరదీయడం లేదని మనస్థాపానికి గురై జంగిలిగొండ క్రాస్‌రోడ్ వద్ద ఉన్న ఆలేటి ఎల్లయ్య ఇంటిలోని రేకుల షెడ్డుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, శవ పంచనామా చేసి పోస్టుమార్టం నిమిత్తం మానుకోట ఏరియా ఆస్పత్రికి తరలించినట్లు ఎస్సై అశోక్ తెలిపారు.

మార్కెట్ దారికి మరమ్మతు చేపట్టాలి

- కార్మిక సంఘాల ఆందోళన



మార్కెట్ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న కార్మికులు

వరంగల్ సిటీ: వరంగల్ వ్యవసాయ మార్కెట్ కార్యాలయం ఎదుట సోమవారం కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. మార్కెట్ రోడ్డుకు మరమ్మతు చేపట్టాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన ఈ ఆందోళనతో మూడు గంటలపాటు మార్కెట్‌లో క్రయవిక్రయాలు నిలిచిపోయాయి. రోడ్డు శిథిలావస్థకు చేరడంతో సరుకుల రవాణా, ఎగుమతి, దిగుమతుల్లో ఇబ్బందులు తలెత్తుతున్నాయని కార్మికులు ఆందోళన వ్యక్తం చేశారు. రెండు సంవత్సరాలుగా అధికారులు, పాలకవర్గానికి విన్నవించినా ఎవరు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మరో నెల రోజుల్లో సీజన్ ప్రారంభమవుతుందని మార్కెట్ రోడ్డు ఇలా ఉంటే ఇబ్బందులు పడాల్సివస్తుందని ఎడ్ల బండ్ల సంఘం, ట్రాన్స్‌పోర్ట్ సంఘం, హమాలీ కార్మిక సంఘం, గుమస్తాల సంఘం ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక సంఘాల నాయకులతో చైర్మన్ ధర్మరాజు, కార్యదర్శి ఉప్పుల శ్రీనివాస్ మాట్లాడారు. పది రోజుల్లో సమస్య పరిష్కారానికి హామీ ఇచ్చారు. మంత్రి హరిష్‌రావుతో మాట్లాడి తగిన నిర్ణయం తీసుకుంటామని వెల్లడించడంతో కార్మికులు ఆందోళన విరమించారు. స్వామి, రాజు, మల్లేషం, రాజలింగం, రాజు, సాంబ య్య, నర్సయ్య, సీతయ్య, రాజేందర్, అయిలయ్య, ముత్తయ్య, రాజు, శివకుమార్, కలకొట్ల తరుణ్, చిన్న, సుధాకర్, జాన్సన్, ఏలాద్రి, బాబు, రాములు పాల్గొన్నారు.

కార్మికవర్గాల ఆందోళనతో నిలిచిన కాంటాలు

- ఇబ్బంది పడ్డ రైతులు, మూడు గంటల ఆలస్యంగా క్రయవిక్రయాలు



విక్రయాలు నిలిచిపోవడంతో నిరీక్షిస్తున్న రైతులు

వరంగల్ సిటీ: వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్లో పనిచేసే అన్ని కార్మిక వర్గాలు మూకుమ్మడిగా మార్కెట్ పరిసర ప్రాంతంలోని ప్రధాన రోడ్లను మరమ్మతు చేయాలని నిర్వహించిన ఆందోళనతో మార్కెట్‌కు పంట సరుకులు తీసుకొచ్చిన రైతులు ఇబ్బందులు పడ్డారు. క్రయవిక్రయాలు ప్రారంభమయ్యే సమయానికి వర్షం రావడంతో పాటు ఇటు కార్మికులు కాంటాలు నిలిపివేసి, ఆందోళన బాట పట్టడంతో సోమవారం మార్కెట్లో కొనుగోళ్లు, అమ్మకాలు జరుగుతాయో లేదని రైతులు ఆందోళనకు గురయ్యారు. కాకపోతే సీజన్ కాకపోవడంతో అన్ని రకాల పంట సరుకులు మామూలుగానే అమ్మకానికి వచ్చాయి. ఒక పత్తి మాత్రం 7 వేల బస్తాలు రాగా, ఆందోళన ముగిసిన అనంతరం గరిష్టంగా ధర రూ.5125, మక్కలు 37 బస్తాలు రాగా రూ.1470, పల్లికాయ శూక రూ.4500, పచ్చిది రూ.2 వేలు, మిర్చి మొత్తం కలిపి 1800ల బస్తాలు అమ్మకానికి వచ్చాయి. కార్మికులు ఆందోళన నిర్వహిస్తున్నంత వరకు రైతులు తమ బస్తాల వద్ద నిరీక్షిస్తూ గడిపారు. అప్పటికే పంట సరుకులను కాంటాలను యార్డుల లోపలికి తరలించి, అధికారులు ముందు జాగ్రత్తలు తీసుకున్నారు. 9 గంటలకు ప్రారంభం కావల్సిన కొనుగోళ్లు 12 గంటలకు మొదలై 2 గంటల వరకు కొనుగోళ్లు పూర్తయ్యాయి. ఇప్పటికైనా సీజన్ మొదలయ్యే లోపే పాలకవర్గం రోడ్ల మరమ్మతు గురించి సత్వర నిర్ణయం తీసుకొని సమస్యను పరిష్కరించాలని రైతులు కోరారు.

ఉపాధ్యాయుడిపై దాడి

- తమ కూతురుతో అసభ్యకరంగా వ్యవహరించాడని తల్లిదండ్రుల ఆరోపణ
- ఖండించిన ఉపాధ్యాయుడు
- పోలీసులకు ఫిర్యాదు చేసిన ఇరువర్గాలు
- కొనసాగుతున్న విచారణ



ఉపాధ్యాయుడిని పరామర్శిస్తున్న ఎంఈఓ సురేందర్

గణపురం(భూపాలపల్లి): గణపురం మండలకేంద్రం దళిత కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న ఉపాధ్యాయుడు పూజరి సుదయ్యపై అదే కాలనీకి చెందిన ఓ కుటుంబం సోమవారం దాడి చేశారు. పాఠశాల సమీపంలో నివాసం ఉంటున్న ఆలూరి మొగిళి మనవరాలు శనివారం పాఠశాలకు వెళ్లగా సుదయ్య తన పట్ల అసభ్యకరంగా వ్యవహరించాడని, ఆదివారం సెలవు దినం కావడంతో సోమవారం ఉదయం దీనిపై ఉపాధ్యాయుడిని ప్రశ్నించగా అతడు నిర్లక్ష్యంగా వ్యవహరించాడని మొగిలి, పాప తల్లిదండ్రులు ఆరోపించారు. బాలిక శనివారం ఉదయం పాఠశాలకు రాగా తమ పాఠశాలకు చెందిన విద్యార్థిని కానప్పటికీ తనను క్లాస్ రూమ్‌లో కూర్చోబెట్టామని బాలిక క్లాస్‌రూంలో అల్లరి చేస్తుండడంతో బయటకు పంపిచానని ఉపాధ్యాయుడు సుదయ్య తెలిపారు. చిన్నారిని భయటకు పంపించినందుకే తనపై దాడి చేశారని సుదయ్య వాపోయాడు. గతంలో మొగిలి కుమారుడు రాజు తనతో గొడవపడ్డాడని ఆ కోపంతోనే తనపై దాడి చేశారని ఆరోపించాడు. దీనిపై ఇరు వర్గాలు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఉపాధ్యాయుడు సుదయ్య ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్సపొందుతున్నారు. ఆయనను ఎంఈఓ చిలువేరు సురేందర్ పరామర్శించి వివరాలు తెలుసుకున్నారు. పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు పోతర్ల సతీష్ దాడిని ఖండించారు.

టాటా ఏస్ వాహనం అదుపు తప్పి మహిళ మృతి

ములుగు రూరల్: ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి అదుపు తప్పిన టాటాఎస్ వాహనం నుంచి పడిపోయిన ఓ మహిళ మృతి చెందింది. మంగపేట మండలం నిమ్మగూడెంకు చెందిన పుల్లమ్మ (55) నర్సంపేటకు టాటాఎస్ వాహనంలో వెళ్తున్న క్రమంలో జాకారం వద్ద ఎదురుగా వస్తున్న వహానాన్ని తప్పించబోగా అదుపు తప్పి పొలాల్లోకి దూసుకెళ్లింది. వాహనంలో డోర్ పక్కన కూర్చున్న పుల్లమ్మ(55) రోడ్డుపై జారీ పడడంతో తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ములుగు ఏరియా ఆస్పత్రికి తరలించారు.



కుంటను తలపిస్తున్న రోడ్డు



చిట్యాల: చిట్యాల నుంచి మొగుళ్లపల్లి వరకు వెళ్లే రహదారి చినుకుపడితే నీటితో నిండిపోయి కుంట లాగా మారుతోంది. కాలినడకన సైతం నడవ లేని దుస్థితి నెలకొందని గ్రామస్తులు ఆరోపిస్తు న్నారు. అధికారుల, పాలకులు స్పందించి తారురోడ్డు నిర్మించాలని కోరుతున్నారు.

వాట్సప్ చేయండి

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి, సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా నంబర్: 9533728871

పల్లెల్లో పడకేసిన పారిశుధ్యం

- 14 పంచాయతీలకు ఐదుగురే కార్యదర్శులు
- కొరవడిన అధికారుల పర్యవేక్షణ
- అస్తవ్యస్తంగా డ్రెయినేజీ నిర్వహణ
- పట్టించుకోని పాలకులు, అధికారులు



చిట్యాల గ్రామపంచాయతీ భవనం

చిట్యాల:

మండలంలోని గ్రామపంచాయతీల్లో పంచాయితీ కార్యదర్శుల కొరత శాపంగా మారింది. దీంతో పాలన గాడితప్పింది. పల్లెల్లో పారిశుధ్యం పడ కేసింది. మండలంలో 14 గ్రామపంచాయతీలు, 29 శివారు పల్లెలు ఉండగా అందులో 37 వేలకు పైగా జనాభా నివసిస్తున్నారు. ఈ గ్రామాలకు ఐదుగురు మాత్రమే కార్యదర్శులు ఉన్నారు. ఒక్కొక్కరికీ మూడు గ్రామ పంచాయతీల చొప్పున ఇన్‌చార్జి బాధ్యతలు ఇవ్వడం వల్ల పర్యవేక్షణ లోపించింది.

అస్తవ్యస్తంగా డ్రెయినేజీ వ్యవస్థ..

గ్రామాలలో డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. దీంతో వర్షాకాలంలో అనేక వ్యాధులు వ్యాప్తి చెందుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. సైడుకాలువలో మురుగునీరు చేరి దుర్గంధం వెదజల్లు తున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడని ప్రజలు వాపోతున్నారు. మట్టితో, చెత్తచెదారంతో కూరుకుపో యిన కాల్వలను శుభ్రం చేయించి దోమలు వ్యాప్తి చెందకుండా నివారణ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



చల్లగరిగెలో పేరుకుపోయిన మురుగునీరు



గోపాలపురంలో నిలిచిపోయిన మురుగునీరు

కార్యదర్శులను నియమించాలి



కార్యదర్శుల కొరత వల్ల గ్రామాలలో సమస్యలు పేరు కుపోతున్నాయి. కలెక్టర్, స్పీకరు చొరవ తీసుకొని అన్ని గ్రామాలలో అధికారులు సరిపడా పంచాయితీ కార్యద ర్శులను నియమించాలి. ఇన్‌చార్జి కార్యదర్శులతో ఇబ్బందులు పడుతున్నాం.

–బొట్ల ఆనందం, జడల్‌పేట

దోమల మందు స్ప్రే చేయాలి



గోపాలపురం గ్రామంలో సైడు కాలువలు మురుగునీరుతో నిండిపోయాయి. వాటిని శుభ్రం చేయించాలి. కూరుకు పోయిన సైడ్‌కాలువలను కూడ ఉపయోగంలోకి తీసుక రావాలి. దోమలు వ్యాప్తి చెందకుండా నివారణ చర్యలు చేపట్టాలి.

–అజ్మీరా పర్తినాయక్, గోపాలపూర్

కార్యదర్శుల కొరత ఉంది



మండలంలో పంచాయతీ కార్యదర్శుల కొరత ఉంది. ఈ విషయంపై జిల్లా అధికారు లకు నివేదిక ఇచ్చాం. గ్రామా లలో పర్యవేక్షణ చేస్తున్నాం. ప్రజలకు ఎలాంటి ఇబ్బందు లు లేకుండా అందుబాటులోనే ఉంటున్నాం. పారిశుధ్య నివారణ చర్యలు చేపడుతాం.

–దామోదర్, ఈఓపీఆర్‌డీ, చిట్యాల

న్యూస్ బాక్స్

సోషల్ మీడియా నియోజక వర్గ ఇన్‌చార్జిగా గోవర్ధన్

భూపాలపల్లి అర్బన్: టీఆర్‌ఎస్‌వీ భూపాలపల్లి నియోజక వర్గ సోషల్ మీడియా ఇన్‌చార్జిగా సుంకరి గోవర్ధన్ ఎన్నికైనట్లు టీఆర్‌ఎస్‌వీ జిల్లా కో–ఆరి నేటర్ ఎస్‌కే ఖలీద్ సోమవారం ప్రకటనలో తెలిపారు. పలువురు టీఆర్‌ఎస్‌వీ నాయకులు గోవర్ధన్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

చిట్యాలలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలి

చిట్యాల: భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని మండల కేంద్రంలో ఏర్పాటు చేయాలని అంబేద్కర్ యువజన సంఘం, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బొడ్డు ప్రభాకర్, నేరెళ్ల ఓదెలు కోరారు. ఈ మేరకు సోమవారం తహసీల్దార్ శ్రీనివాసరావుకు వారు వినతి పత్రం అంద జేశారు. కార్యక్రమంలో మండల నాయకులు గుర్రపు రాజమౌళి, జన్నె యుగేందర్, గురుకుంట్ల కిరణ్, పర్లపల్లి కుమార్, దాసారపు నరేష్, శీలపాక నాగరాజు, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

గోతిలో పడి దుక్కిటెద్దు మృతి

భూపాలపల్లి రూరల్: పట్టణంలోని బాంబులగడ్డ (సీఆర్‌నగర్) జాతీయ రహదారి ప్రక్కన ఉన్న గోతిలో పడి దుక్కిటెద్దు మృతి చెందిన ఘటన సోమ వారం వెలుగులోకి వచ్చింది. హనుమాన్ నగర్‌కు చెందిన నంగావత్ సమ్మయ్య తెలిపిన వివరాల ప్రకారం నాలుగు రోజుల క్రితం నుంచి ఎద్దు కనిపించకపోవడంతో గాలించామని, చివరకు సోమవారం బాంబుల గడ్డ సమీపంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఫ్లోరైడ్ ప్రాజెక్టుకు సంబంధించిన గోతిలో మృతి చెంది ఉందన్నారు. సుమారు దీని విలువ రూ.40 వేలు ఉంటుందన్నారు. ప్రాజెక్టు అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఎద్దు మరణించిందని వాపో యారు. అధికారులపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు వివరించారు.

వ్యాపారులకు పోలీసుల కౌన్సెలింగ్

చిట్యాల: మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో సోమవారం నాలుగు మండ లాల్లో పశువుల వ్యాపారం చేసే వ్యాపారులకు సీఐ గండ్రతి మోహన్ కౌన్సెలింగ్ నిర్వహించారు. పశువులను కొనుగోలు చేయడం, అమ్మడం మానివేయాలని సూచించారు. మూడేళ్ల దూడలను అమ్మడం పద్ధతి కాద న్నారు. ఎక్కడైనా ఆవులను, బర్రెలను, దూడలను కొనుగోలు చేస్తూ, అమ్మి నట్లు తెలిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవన్నారు.ఎస్సై స్వామి, చిట్యాల, టేకుమ ట్ల, మొగుళ్లపల్లి, రేగొండ మండలాల వ్యాపారులు పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

పీఆర్‌టీయూ జిల్లా అసోసియేట్ అధ్యక్షుడిగా విజయభాస్కర్

గణపురం: పీఆర్‌టీయూ జిల్లా అసోసియేట్ అధ్యక్షుడిగా మండలంలోని అప్పయ్యపల్లె గ్రామానికి చెందిన ఎల్లబోయిన విజయ భాస్కర్ ఎన్నికయ్యారు. తన గెలుపునకు సహకరించిన పీఆర్‌టీయూ నేతలు పింగిళి శ్రీపాల్ రెడ్డి, ఎడ్ల ఉపేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ పూల రవీందర్‌లతో పాటు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల దేవులపల్లి సత్య నారాయణ, రేగూరి సుభాకర్ రెడ్డికి కృతజ్ఞత లు తెలిపారు.

జిల్లా ఉపాధ్యక్షుడిగా గొరిశెట్టి శ్రీధర్



శ్రీధర్

టేకుమట్ల: ఆదివారం జిల్లా కేంద్రంలో జరిగిన పీఆర్‌టీయూ ఎన్నికల్లో టేకుమట్ల మండలం ఎంపేడు ప్రాథమిక పాఠ శాలకు చెందిన గొరిశెట్టి శ్రీధర్ జిల్లా ఉపాధ్యక్షుడి గా ఎన్నికయ్యారు. పీఆర్‌టీయూ రాష్ట్ర ఉపాధ్య క్షుడు పింగిళి నారాయణరెడ్డి, మండల అధ్య క్షుడు గోవింద సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు మేకల సదయ్య, పసునూటి రాము, సతీష్‌రెడ్డి, శ్రీనివాస్, ఉమాదేవి శుభాకాంక్షలు తెలిపారు.

లోకల్ వాయిస్

చిట్యాలలో ఎస్‌బీఐ శాఖ ఏర్పాటు చేయాలి



చిట్యాల: మండల కేంద్రంలో ఎస్‌బీఐ బ్యాంకును ఏర్పాటు చేయాలి. ఆంధ్రా బ్యాంకు ఒక్కటే ఉండడం వల్ల ఖాతాదారులకు సేవలు సకాలంలో అందడం లేదు. కంప్యూటర్లు మొరాయించడం వలన డీడీ లకు ఇబ్బందికలు గుతుంది. కలెక్టర్, స్పీకరు చొరవ తీసు కొని పరకాలలోని చల్లగరిగె ఎస్‌బీఐ బ్యాంకును చిట్యాలలో ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలి.

–బుర్ర వెంకటేష్‌గౌడ్, చిట్యాల

తిరుమల సమాచారం



తిరుమలలో సోమవారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండి, క్యూ వెలుపలకు వచ్చింది.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం : గదుల వివరాలు:

ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు– ఖాళీ లేవు
రూ.100 గదులు– ఖాళీ లేవు
రూ.500 గదులు– ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ– ఖాళీ లేవు
వసంతోత్సవం – ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం– ఖాళీ లేవు

మంగళవారం ప్రత్యేక సేవ :
అష్టదళపాదపద్మారా'దన

వరంగల్ మార్కెట్ ధరలు

వస్తువులు (క్వింటాల్)	గరిష్ఠం (రూ.)	కనిష్ఠం (రూ)
వ్యాపారస్తులు	1411	1311
పల్లికాయ	4150	2000
విజయమసూరి(పాతవి)	2100	2100
ఆర్ఎన్ఆర్	2300	2300
ఎంటీయూ1010	1400	1300
మొక్కజొన్న		
వ్యాపారస్తులు	1470	1455
పల్లికాయ	4500	2000
జనుములు	2512	2512
కందులు కొత్తవి	4321	4050
పెసర్లు	4695	2559
ఆముదాలు	3525	3525
నువ్వులు(తెల్లవి)	6125	6015
పత్తి(క్వింటాల్)		
వ్యాపారస్తులు	5125	4800
పసుపు(క్వింటాల్)		
కాడి	7025	6025
గోల	6625	5625
మిర్చి(క్వింటాల్)		
తేజ	5000	2000
వండర్‌హాట్	2000	1100
తాలు	1000	500

పాడి-పంట





జిల్లా వ్యవసాయ శాఖాధికారి అనురాధ

పురుగుల మందు వాడకం

భూపాలపల్లి రూరల్: ప్రస్తుతం పత్తి, మొక్కజొన్న ,వరి తదితర పంటల్లో పురుగుల ఉధృతి బాగా ఉంది. ఈ తరుణంలో రైతులు పురుగుల మందులు పిచికారీ చేసేటప్పుడు జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉంది. లేదంటే విష ప్రభావానికి లోనయ్యే ప్రమాదముంటుంది. పురుగుల మందులు తయరయ్యే కర్మాగారాలు, నిల్వ ఉండే గిడ్డంగుల్లో పనిచేసే కార్మికులతో పోలిస్తే, పంట చేలకు పిచికారీ చేసే రైతులపైనే ప్రభావం ఎక్కువగా పడుతుంది. సరైన రక్షణ చర్యలు తీసుకోకపోతే తక్షణం దీర్ఘ కాలంలో ఆరోగ్యానికి హాని కలుగుతుంది. ఒక్కోసారి ప్రాణాలకే ప్రమాదం ఏర్పడుతుంది. విష ప్రభావానికి లోనైన వ్యక్తికి అందించాల్సిన ప్రథమ చికిత్స, ముందు, జాగ్రత్తల గురించి జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ సూచనలు చేశారు.

- మందు డబ్బాలపై ఉన్న లేబుళ్లను చదవాలి, దాని ప్రకారం జాగ్రత్తలు తీసుకోవాలి. డబ్బాల మూతలు నెమ్మదిగా తెరవాలి. నాణ్యమైన చిల్లులు లేని పిచికారీ పరికరాలను ఉపయోగించాలి. పిచికారీ సమయంలో శరీర సంరక్షణ చర్యలు తీసుకోవాలి. ఎదురు గాలికి పిచికారీ చేయరాదు. నీళ్ల, సబ్బు, రుమాలు, నోటిగుడ్డ, చేతి గ్లౌజ్‌లు వంటివి అందుబాటులో ఉంచుకోవాలి.

చర్మం ద్వారా ..

పంట చేలపై మందులు పిచికారీ చేసేటప్పుడు శరీరంపై పడితే చర్మం ద్వారా విషపదార్థం లోపలికి చొచ్చుకొని పోతుంది. పుండ్లు, గాయాలు ఉంటే మరింత సులభంగా ప్రవేశిస్తుంది. పురుగుల మందులు పిచికారీ సమయంలో వెలువడే రసాయనాలు గాలిలో కలుస్తాయి. ఇవి ముక్కు ద్వారా నేరుగా శరీరంలోకి వెళ్లి హాని కలిగించే అవకాశాలున్నాయి. పురుగుల మందులు ముట్టుకున్నప్పుడుగానీ, వాడిన తర్వాత గాని చేతులు శుభ్రం చేసుకోవాలి. సబ్బుతో బాగా కడిగిన తర్వాతే ఆహార పానీయాలు తీసుకోవాలి.

జాగ్రత్తలు..

పురుగుల మందు చర్మం మీద పడినప్పుడు వెంటనే శుభ్రమైన నీరు, సబ్బుతో పలుమార్లు కడుగాలి. కంటిలో పడినప్పుడు కూడ జాగ్రత్తగా నీటితో శుభ్రం చేసుకోవాలి. చికిత్స కోసం వెంటనే వైద్యున్ని సంప్రదించాలి. పురుగుల మందులు ముక్కు ద్వారా లోనికి వెళ్లినప్పుడు గాలి దారళంగా వచ్చే ప్రదేశంలో ఉంచాలి. శ్వాస తీసుకోవడంలో కష్టమైన, పూర్తిగా ఆగిపోయిన వెంటనే కృత్రిమ శ్వాస ఇవ్వాలి. వీలైనంత త్వరగా వైద్యుడిని సంప్రదించాలి. నోటి ద్వారా విషం ప్రవేశించినప్పుడు లక్షణాలను బట్టి వెంటనే వాంతి చేయించాలి, గ్లాసు వేడి నీళ్లలో ఒక స్పూను ఉప్పు లేక ఆవాల పొడి కలిపి తాగించాలి. గొంతులో చేతివేళ్లు పెట్టి కక్కించాలి. కడుపులో పదార్థం ఖాళీ అయ్యే వరకు ఇలా చేస్తూనే ఉండాలి. సాధ్యమైనంత తొందరలోనే వైద్యుడిని సంప్రదించి వైద్యం తీసుకోవాలి. పిచికారీలో వాడిన మందు డబ్బాల వివరాలను వైద్యులకు అందించాలి. దీంతో వైద్యులకు అవగహన ఏర్పడి వైద్యం అందించడం సులువుగా ఉంటుంది.

భవిష్యం



మేషం: ముఖ్యమైన కార్యక్రమాలలో ఆటంకాలు. వృథా ఖర్చులు. మిత్రులతో స్వల్ప వివాదాలు. ఆలోచనలు కలసిరావు. వృత్తి, వ్యాపారాలలో ఒడిదుడుకులు.

వృషభం: పనులు విజయవంతంగా సాగుతాయి. ఆప్తుల నుంచి శుభవార్తలు. వాహనయోగం. చర్చల్లో పురోగతి. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు పదోన్నతులు.

మిథునం: అప్రయత్న కార్యసిద్ధి. ప్రముఖుల నుంచి ముఖ్య సందేశం. వస్తులాభాలు. పాతమిత్రుల కలయిక. వ్యాపారాలు, ఉద్యోగాలలో అనుకూల పరిస్థితి.

కర్కాటకం: శ్రమ తప్పదు. పనుల్లో అవాంతరాలు. వ్యయప్రయాసలు. అనారోగ్యం. కుటుంబసభ్యులతో వివాదాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో గందరగోళం.

సింహం: వ్యవహారాలలో అవరోధాలు. ఆకస్మిక ప్రయాణాలు. కుటుంబంలో చికాకులు. ఆరోగ్యభంగం. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో మార్పులు.

కన్య: కొత్త వ్యక్తుల పరిచయం. శుభవార్తలు. ఆర్థిక ప్రగతి. నూతనోత్సాహంతో ముందడుగు వేస్తారు. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు మంచి గుర్తింపు.

తుల: వ్యవహారాలలో అవరోధాలు. ఆకస్మిక ప్రయాణాలు. అనారోగ్యం. ఆలయాలు సందర్శిస్తారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిళ్లు.

వృశ్చికం: కుటుంబంలో శుభకార్యాలు. ఆకస్మిక ధన, వస్తులాభాలు. చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. వ్యాపార విస్తరణ. ఉద్యోగులకు నూతనోత్సాహం.

ధనుస్సు: ఆదాయానికి మించిన ఖర్చులు. బంధువులతో అకారణంగా విరోధాలు. దూరప్రయాణాలు. ఆరోగ్యసమస్యలు. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప చికాకులు.

మకరం: కుటుంబసభ్యులతో సఖ్యత. విందు వినోదాలు. యత్నకార్యసిద్ధి. వస్తులాభాలు. పాతమిత్రుల కలయిక. వృత్తి, వ్యాపారాలలో ముందడుగు.

కుంభం: అనుకూల సమాచారం. ఇంటాబయటా ప్రోత్సాహం. ఆర్థికాభివృద్ధి. భూవివాదాల పరిష్కారం. వృత్తి, వ్యాపారాలు సజావుగా సాగుతాయి.

మీనం: కుటుంబ, ఆరోగ్య సమస్యలు. వృథా ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. మిత్రులతో కలహాలు. వ్యాపారాలు నిరాశాజనకంగా ఉంటాయి. ఉద్యోగులకు పనిభారం.

– సింహంభట్ల సుబ్బారావు

వాతావరణం

రానున్న 24 గంటల్లో గుజరాత్, కొంకణ్, అలాగే ముంబైలలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తూర్పు రాజస్తాన్, పశ్చిమ మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్, కర్ణాటక, కేరళలో మోస్తరు వర్షం పడుతుంది. దక్షిణ తమిళనాడు మినహా మిగిలిన ప్రాంతాల్లో చిరుజల్లులు పడే అవకాశం ఉంది.

గుంటూరు
వరంగల్
వాతావరణం
గరిష్ఠం కనిష్ఠం
గరిష్ఠం కనిష్ఠం
32.8°/24.8°
30.3°/24.5

జాతీయం

నగరం	గరిష్ఠ	కనిష్ఠ
ఢిల్లీ	35.2	26.6
కోల్‌కతా	32.2	26.4
బెంగళూరు	26.2	20.5
ముంబై	28.7	24.2
చెన్నై	31.8	27.6

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ఠ/కనిష్ఠ	పట్టణం/జిల్లా	గరిష్ఠ/కనిష్ఠ
ఒంగోలు	34.0/26.8	నల్లగొండ	30.0/25.4
అనంతపురం	33.0/24.2	ఆదిలాబాద్	30.0/22.1
గుంటూరు	32.8/24.8	ఏలూరు	29.7/25.6
నెల్లూరు	32.6/25.6	తాడేపల్లిగూడెం	29.7/25.6
చిత్తూరు	32.5/26.5	ఖమ్మం	29.2/21.4
తిరుపతి	32.5/26.5	కరీంనగర్	29.1/26.0
కడప	31.2/25.5	నిజామాబాద్	28.9/24.0
వరంగల్	30.7/24.5	కాకినాడ	28.1/26.0
శ్రీకాకుళం	30.6/25.5	హైదరాబాద్	27.1/22.3
విజయనగరం	30.6/25.5	రంగారెడ్డి	27.1/22.3
విజయవాడ	30.3/25.2	విశాఖపట్నం	27.0/24.0
మహబూబ్‌నగర్	30.3/23.7	రాజమండ్రి	26.7/25.6
కర్నూలు	30.2/23.4	మెదక్	26.6/21.3

బుల్లితెర

W

సాక్షి SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.45 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.09.00 కాకినాడ ఓట్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 కాకినాడ ఓట్
ఉ.10.30 కాకినాడ ఓట్
మ.02.30 కాకినాడ ఓట్
సా.04.30 కాకినాడ ఓట్
సా.05.00 కాకినాడ ఓట్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 సోగ్గాడి పెళ్ళాం
ఉ.09.30 గోపి గోడమీద పిల్లి
మ.12.00 జెమిని
మ.03.00 అల్లరి ప్రియుడు
రా.09.00 బంగారు బుల్లోడు



మూవీస్ నౌ
ఉ.08.50 హూ యామ్ ఐ?
ఉ.11.05 మోడరన్ టైమ్స్
మ.12.50 ఆక్టోపస్సీ
సా.04.35 ట్రెమోర్స్ 2
రా.06.35 యాంట్-మ్యాన్



హెచ్‌బీవో
ఉ.06.40 రష్ అవర్ 2
ఉ.11.59 మ్యాన్ ఆఫ్ స్టీల్
మ.02.28 ద ఇటాలియన్ జాబ్
సా.04.26 వెల్కమ్ టు ద జంగిల్
రా.09.00 ద హ్యాంగోవర్-2



స్టార్ గోల్డ్
ఉ.06.50 రామాయణ: ద ఎపిక్
ఉ.09.05 వాంటెడ్
మ.12.20 ధృవ
మ.03.40 గంగాజల్
సా.06.55 సింగం రిటర్న్స్



మా మూవీస్
ఉ.07.00 సిసింద్రీ
ఉ.09.00 హలో బ్రదర్
మ.12.00 ఆవిడా మా ఆవిడే
మ.03.00 రాజన్న
సా.05.00 శిరిడి సాయి



జీ క్లాసిక్
ఉ.06.29 గోపిచంద్ జాసూస్
ఉ.09.24 శిఖర్
మ.12.25 దీవార్
మ.03.05 రంగ్
రా.10.42 భవానీ జంక్షన్

పోలీసుల అదుపులో బైక్ దొంగలు?

కాటారం(మంథని): జిల్లాతోపాటు ఇతర జిల్లాల్లో చాకచక్యంగా ద్విచక్ర వాహనాల దొంగతనానికి పాల్పడుతున్న పలువురు దొంగలను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. మండలానికి చెందిన కొందరు వ్యక్తులు ముఠాగా ఏర్పడి గత కొంతకాలంగా ఇలా దొంగతనాలకు పాల్పడుతున్నట్లు సమాచారం. స్థానికంగా కాకుండా జిల్లా కేంద్రంతోపాటు సమీప జిల్లాల్లోని పలు పట్టణాలకు వెళ్లి దుండగులు బైక్‌లు అపహరించుకొనివచ్చి ఇతరులకు విక్రయిస్తుండేవారని తెలిసింది. రెస్టారెంట్లు, దాబాలు, హోటళ్లు, సినిమాహాళ్లు ఇతరాత్ర బహిరంగ ప్రదేశాల్లో పార్కింగ్ చేసిన బైక్‌లను వీరు స్టార్ట్ చేసి కాజేసుకువచ్చి మారుమూల ప్రాంతాల్లో తక్కువ ధరకు విక్రయించినట్లు సమాచారం. పోలీసులకు అందిన సమాచారం మేరకు బైక్‌ల చోరీతో సంబంధం ఉన్న పలువురు యువకులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు తెలిసింది. కేవలం చోరీకి పాల్పడినవారినే కాకుండా అధారాలు లేకుండా బైక్‌లు కొనుగోలు చేసిన వారిని కూడా పోలీసులు విచారిస్తున్నట్లు సమాచారం.

సూపర్-50 విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ

- ములుగు సబ్‌కలెక్టర్ వీపీ గౌతమ్‌కుమార్
- ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచన

ములుగు/ములుగు రూరల్:

జిల్లాలోని మోడల్ స్కూళ్లలో చదువుతూ టాపర్లుగా నిలిచే సూపర్–50 విద్యార్థులకు ప్రత్యేక శిక్షణను అందించి ఎంసెట్, నీట్‌వంటి పోటీ పరీక్షలకు సిద్ధం చేస్తామని ఇన్‌చార్జి డీఈఓ, ములుగు సబ్‌కలెక్టర్ వీపీ గౌతమ్‌కుమార్ అన్నారు. వారితోపాటు ప్రస్తుత యూనిట్లు, త్రైమాసిక, అర్ధవార్షిక పరీక్షల్లో ప్రతిభ చూపే 10వ తరగతి విద్యార్థులకు తగిన శిక్షణ అందిస్తామన్నారు. సోమవారం మండలంలోని బండారుపల్లి మోడల్ స్కూల్‌లో విద్యార్థుల తల్లిదండ్రులతో నిర్వహించిన సమావేశంలో సబ్‌కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని జవహర్‌నగర్, చల్వాయి, మొగుళ్లపల్లి, గణపురం, చిట్యాల, ఎడ్లపల్లి, గంగారం, దొబ్బపాడులో ఉన్న మోడల్ స్కూళ్లలో కూడా ఈ సమావేశాలు నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు, సమాజ విలువలు తెలిసేలా బోధన చేయాలని సూచించారు. సమావేశంలో బండారుపల్లి మోడల్ పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్. శోభారాణి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



పాఠశాలల ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న గౌతంకుమార్

ఉత్తమ విద్యాబోధనకు కృషి చేయాలి

మండల కేంద్రంలోని పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులతో ఇన్‌చార్జి డీఈఓ గౌతమ్‌కుమార్ సమావేశం ఏర్పాటు చేశారు. కొన్ని పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉండడం, మరికొన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయుల సంఖ్య తక్కువగా ఉండడాన్ని గమనించామన్నారు. మండల కేంద్రంలో ఉన్న నాలుగు పాఠశాలల విద్యార్థులను ఒకే చోటికి రప్పించి విద్యాబోధన చేస్తే ఎలా ఉంటుందని ఉపాధ్యాయుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఉత్తమ ఫలితాలను సాధించడానికి కృషి చేయాలని సూచించారు.

నేడు కాళేశ్వరాలయం అభివృద్ధిపై సీఎంతో సమావేశం

కాళేశ్వరం(మంథని): కాళేశ్వర ఆలయ అభివృద్ధిపై చర్చించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రితో నేడు అధికారులు సమావేశం కానున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ రాష్ట్రంలోని దేవాలయాలను అభివృద్ధి చేయడానికి ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే సీఎం కేసీఆర్ అధ్యక్షతన హైదరాబాద్‌లోని అసెంబ్లీ కమిటీ హాల్‌లో మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు అధికారులతో సమావేశం జరగనుంది. రాష్ట్రంలోని భద్రాచలం, వేములవాడ, ధర్మపురి, కొండగట్టు, బాసర, యదగిరిగుట్ట, కాళేశ్వరం ఆలయాల అభివృద్ధిపై అష్యూరెన్స్ సమావేశం నిర్వహిస్తున్నారు. దీంతో దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు కాళేశ్వరాలయం ఆదాయ ,వ్యయాలు, అభివృద్ధి పనులు, ఇతర ఆలయ విషయాల ఫైల్‌ను తీసుకొని అష్యూరెన్స్ సమవేశానికి వెళ్తున్నట్లు కాళేశ్వరం దేవస్థానం ఈఓ బుర్రి శ్రీనివాస్ వెల్లడించారు. సీఎం కేసీఆర్ రూ.25 కోట్ల నిధులను కాళేశ్వరాలయం అభివృద్ధికి విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ నిధులతో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను సమవేశంలో పంచాయతీరాజ్, ఎండోమెంట్, ఆర్‌డబ్ల్యూఎస్ ఉన్నతాధికారులు సీఎంకు వివరించనున్నట్లు ఈఓ తెలిపారు.

ఎన్‌పీఆర్‌డీ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా సురేందర్

భూపాలపల్లి అర్బన్: ఎన్‌పీఆర్‌డీ ఇండియా తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన సీహెచ్ సురేందర్‌రెడ్డిని నియమించినట్లు జాతీయ కన్వీనర్ రాజేందర్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. వికలాంగుల సామాజిక, ఆర్థిక, రాజకీయ సమానత్వ లక్ష్య సాధనే ధ్యేయంగా ఎన్‌పీఆర్‌డీ ఇండియా పనిచేస్తుందని తెలిపారు.

ప్రజల్లో చైతన్యం తీసుకురావాలి

- సిటిజన్ ఫోరం కమిటీలు ఏర్పాటు చేయాలి
- ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలపై పర్యవేక్షణ ఉండాలి
- జైళ్ల శాఖ డీజీ వినయ్‌కుమార్‌సింగ్



మాట్లాడుతున్న డీజీ వినయ్‌కుమార్‌సింగ్

భూపాలపల్లి అర్బన్: జిల్లాలో సిటిజన్ ఫోరం ఏర్పాటు చేస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు చైతన్యం కల్పించాలని రాష్ట్ర జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్ (డీజీ) వినయ్‌కుమార్ సింగ్ సూచించారు. జిల్లా కేంద్రంలోని దేవి మినీఫంక్షన్‌హాల్‌లో సోమవారం నిర్వహించిన సిటిజన్ ఫోరం జిల్లా సభ్యుల సమీక్ష సమావేశానికి డీజీ వినయ్‌కుమార్‌సింగ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న పథకాలు ప్రజలకు పూర్తిస్థాయిలో అందడం లేదన్నారు. 70 సంవత్సరాలైనా మన దేశం ఇప్పటికీ వెనుకబడి ఉందన్నారు. డబ్బులు ఉన్నవారే ఇంకా ఎదుగుతున్నారని, పేదవారు ఇంకా నిరుపేదలుగానే మిగిలిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అక్షరాస్యత శాతం మన దేశంలో 70 శాతం మాత్రమే ఉందని, నాణ్యమైన విద్య, వైద్యం కుడా అందడం లేదన్నారు. సిటిజన్ ఫోరమ్‌లను జిల్లా స్థాయితోపాటు మండల, గ్రామ కమిటీలను కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. సమావేశంలో ఐజీ కేశవనాయుడు, స్థానిక ప్రజా సంఘాల నాయకులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు శ్యాంప్రసాద్, సేవానాయక్, సంజీవరావు, శ్రీనివాస్, సదానందం, మూర్తి పాల్గొన్నారు.

భూనిర్వాసితులతో జేసీ, సీఈ సమావేశం



భూనిర్వాసితులతో మాట్లాడుతున్న జేసీ అమయ్‌కుమార్

కాళేశ్వరం(మంథని): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కాళేశ్వరం(మేడిగడ్డ) బ్యారేజీలో భూములు కోల్పోతున్న భూనిర్వాసితులతో జాయింట్ కలెక్టర్ అమయ్‌కుమార్, కాళేశ్వరం బ్యారేజీ చీఫ్ ఇంజనీర్ నల్లా వెంకటేశ్వర్లు సమావేశం నిర్వహించారు. సోమవారం వారు అకస్మికంగా అన్నారం బ్యారేజీ క్యాంపు కార్యాలయంలో కన్నెపల్లి(మేడిగడ్డ) పంప్‌హౌస్, అన్నారం, కాటారం మండలం దామెరకుంట, గుండ్రాత్‌పల్లి భూనిర్వాసిత రైతులతో భూసేకరణ సమస్యలపై సమావేశం ఏర్పాటు చేశారు. అన్నారం బ్యారేజీ కింద మొత్తం 406 ఎకరాలు కావాల్సి ఉండగా ఇప్పటి వరకు రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు 160 ఎకరాలు మాత్రమే సేకరించి పనులు మొదలు పెట్టారు. మిగతా భూసేకరణ కోసం జేసీ, సీఈలు నిర్వాసితులతో సమావేశం ఏర్పాటు చేశారు. అన్నారం రైతులకు ఎకరానికి రూ.5.50 లక్షలు ఇవ్వగా అదే ప్రాజెక్టు కింద ఉన్న గుండ్రాత్‌పల్లి నిర్వాసితులకు నష్టపరిహారం రూ.4 లక్షల వరకు ఇస్తామని అధికారులు చెప్పారు. దీంతో గుండ్రాత్‌పల్లి రైతులు తమ భూములు ఇవ్వమని తేల్చి చెప్పారు. అధికారుల నుంచి సరైన సమాధానం లేకపోవడంతో కన్నెపల్లి నిర్వాసితులు కూడా వెనుదిరిగి వెళ్లారు. సమావేశం విషయం బయటికి పొక్కకుండా రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు జాగ్రత్తపడ్డారు. ఆర్డీఓ వీరబ్రహ్మాచారి, ఈఈ మల్లికార్జున్‌ప్రసాద్, డీఈఈ ప్రకాశ్, సీఐ రమేష్ పాల్గొన్నారు.

చేపల ఉత్పత్తితో గిరిజనుల అభివృద్ధి

సొసైటీలు ఏర్పాటు చేయించాలని పంచాయతీ కార్యదర్శులు, సీసీలకు ఐటీడీఏ పీఓ ఆదేశం



పీఓకు చేప పిల్లలను అందజేస్తున్న మత్స్యశాఖ జిల్లా అధికారి

ఏటూరునాగారం: ఏజెన్సీలోని చెరువుల్లో చేపపిల్లల పెంపకం ద్వారా గిరిజన కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి సాధిస్తాయని ఐటీడీఏ పీఓ చక్రధర్‌రావు అన్నారు. సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు, సెర్ప్ సీసీలతో సమన్వయ సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి పీఓ హాజరై మాట్లాడారు. ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజనులకు చేప పిల్లలను ఉచితంగా అందజేసి చెరువుల్లో వాటి పెంచి ఆ ఫలాలను వారు పొందేలా చూడాలన్నారు. సొసైటీలు లేని గ్రామాలను గుర్తించి కొత్త సొసైటీలు ఏర్పాటు చేయించాలన్నారు. మహిళా సంఘాల సభ్యులకు చేప పిల్లల పెంపకంపై అవగాహన కల్పించాలన్నారు. రేపటి నుంచి గిరిజనులకు చేపల పెంపకంపై శిక్షణ ఇవ్వాలని, శిక్షణ కార్యక్రమానికి నోడల్ అధికారిగా ఐకేపీ ఏపీడీ నూరొద్దీన్ వ్యవరహిస్తారన్నారు. పంచాయతీ కార్యదర్శులు సొసైటీల రిజిస్ట్రేషన్లపై దృష్టి సారించాలన్నారు. అనంతరం మత్స్యశాఖ జిల్లా అధికారి వేణుగోపాల్ పీఓ చక్రధర్‌రావుకు చేప పిల్లలను అందజేశారు. అనంతరం వేణుగోపాల్ మాట్లాడుతూ జిల్లాలో 17 లక్షల చేప పిల్లలను పెంచేందుకు లక్ష్యం నిర్దేశించినట్లు పేర్కొన్నారు. మంగపేట, ఏటూరునాగారం, తాడ్వాయి ఎంపీడీఓలు కిషన్, ప్రవీణ్‌కుమార్, వసుమతి, మత్స్యశాఖ అధికారి వీరన్న, ఏటూరునాగారం, తాడ్వాయి, మంగపేట, వాజేడు, వెంకటాపురం మండలాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు, ఐకేపీ సీసీలు పాల్గొన్నారు.

లక్ష గంబూషియా చేపల పంపిణీ

మలేరియా నోడల్ అధికారి పైడిరాజు



పంచాయతీ కార్యదర్శులకు చేప పిల్లలను అందజేస్తున్న నోడల్ ఆఫీసర్ పైడిరాజు

ఏటూరునాగారం: మంగపేట, ఏటూరునాగారం, కన్నాయిగూడెం మండలాల్లోని పంచాయతీ కార్యదర్శులకు సుమారు లక్ష గంబూషియా చేపలను పంపిణీ చేసినట్లు మలేరియా నోడల్ అధికారి పైడిరాజు తెలిపారు. సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో కార్యదర్శులకులకు ఈ చేపలను అందజేశారు. కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ దోమల నివారణ కోసం బురదగుంటలు, మురుగు కాల్వలు, చెరువుల్లో చేపలను పెంచేలా అవగాహన కల్పించామన్నారు. వీటి పెంపకం ద్వారా దోమలను నివారించవచ్చన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మెహరున్నిసా, ఎంపీడీఓ ప్రవీణ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

యోగా అసోసియేషన్ జిల్లా కార్యవర్గం

కోల్‌బెల్ట్(భూపాలపల్లి): జిల్లా యోగా అసోసియేషన్ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఉమ్మడి జిల్లాల కార్యదర్శి కమలాకర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. చీఫ్ పాట్రన్‌గా గుర్రం రవీందర్, పాట్రన్‌గా మంథేన సమ్మయ్య, అధ్యక్షుడిగా బిల్ల రాజిరెడ్డి, ఉపాధ్యక్షుడిగా సూర రాఘవులు, నాగుల దేవేందర్‌రెడ్డి, కరుణాకర్, పుల్ల అనిల్, మహిళా ఉపాధ్యక్షురాలిగా జ్యోతి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గొరోజు సదానందం, కార్యదర్శులుగా ఐలి సమ్మయ్య, పస్తం రాములు, ప్రచార కార్యదర్శులుగా కాగితపు శ్రీనివాస్, కట్కూరి సురేష్, కోశాధికారిగా రవీంద్రాచారి ఎన్నికయ్యారు.

ఉద్యోగుల ర్యాలీని విజయవంతం చేయాలి



వినతిపత్రం అందజేస్తున్న ఉద్యోగులు

భూపాలపల్లి అర్బన్: ప్రభుత్వ ఉద్యోగులకు సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి, పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 30న జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న ర్యాలీ విజయవంతం చేయాలని తెలంగాణ గెజిటెడ్ అధికారులు సంఘం జిల్లా అధ్యక్షు, కార్యదర్శులు తప్పర్తి శ్రీనివాస్‌రావు, జిల్లా ప్రణాళిక అధికారి కొమురయ్య ఒక ప్రకటనలో కోరారు. తెలంగాణ ఉద్యోగ జేఏసీ చైర్మన్ రవీందర్‌రెడ్డి ఆదేశాల మేరకు ర్యాలీ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈనెల 30న ఉదయం 10:30 గంటలకు భూపాలపల్లి పట్టణంలోని అంబేద్కర్ చౌక్ నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ కొనసాగుతుందని వివరించారు.

రిజర్వేషన్లు కల్పించాలి..



క్రీడాకారులకు రిజర్వేషన్లు కల్పించాలి. అన్నిరంగాల్లో ప్రాధాన్యతనివ్వాలి. ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింప చేయాలి. ఉద్యోగాల్లో అవకాశం కల్పించాలి. ప్రో.కబడ్డీలో గ్రామీణ క్రీడాకారులను ఎంపిక చేయాలి. పేద క్రీడాకారులను రాష్ట్ర, జాతీయ స్థాయి టోర్నమెంట్‌కు తీసుక వెళ్లడం చాలా ఇబ్బందిగా ఉంది.

– ఎండీ రబ్బానీ, కబడ్డీ కోచ్, చల్లగరిగె

జాతీయ స్థాయిలో ఆడాను..



సీనియర్ క్రీడాకారులను స్ఫూర్తిగా తీసుకొని రబ్బానీ ప్రోత్సాహంతో ఐదు సార్లు జాతీయ స్థాయి కబడ్డీ టోర్నమెంట్‌లో వరంగల్ జిల్లా తరుపున ఆడాను. ఎన్నో పతకాలు సాధించాం. ఇప్పటికీ జూనియర్, సబ్ జూనియర్ క్రీడాకారులకు శిక్షణ ఇస్తున్నాం. ప్రభుత్వం స్పందించి గ్రామీణ క్రీడాకారులను ఆదుకోవాలి.

– చల్లా శ్రీనివాస్‌రెడ్డి, జాతీయ క్రీడాకారుడు

పీఈటీ కోర్సు పూర్తి చేశా..



కబడ్డీ ఆటంటే ప్రాణం. ఐదో తరగతి నుంచే ప్రాక్టిస్ చేశాను. సీనియర్ క్రీడాకారుల ప్రోత్సాహంతో ఎనిమిది సార్లు రాష్ట్ర స్థాయిలో, నాలుగు సార్లు జాతీయ స్థాయిలో ఆడాను. జిల్లా పేరు నలు దిశలు చాటాం. రబ్బానీ ప్రొత్సహం మరువలేనిది. ప్రస్తుతం పీఈటీ కోర్సు పూర్తి చేశాను. డీఎస్సీ కోసం ఎదురుచూస్తున్నా.

– నేరేళ్ల అరుణ్‌కుమార్, జాతీయ క్రీడాకారుడు

రాణిస్తున్న గ్రామీణ క్రీడాకారుల

- జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గు
- ప్రభుత్వ ప్రోత్సాహం కరువు
- నేడు జాతీయ క్రీడా దినోత్సవం

ఆటల

పల్లెల్లో క్రీడాకారులకు కొదవ లేదు. జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులు ఉన్నారు. అలాంటి పల్లె క్రీడాకారులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. వారికి తగిన శిక్షణ ఇచ్చి ఆర్థికంగా ఆదుకుంటే రాష్ట్రానికి, దేశానికి మరింత కీర్తి ప్రతిష్టలు తెస్తామంటున్నారు. నేడు జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా 'సాక్షి' ప్రత్యేక కథనం..

చిట్యాల(భూపాలపల్లి) : మండలంలోని చల్లగరిగె గ్రామం ఆటలకు అడ్డగా మారింది. కబడ్డీకి ఆ పల్లె పుట్టినిల్లుగా పేరు గడిచింది. గత 40 ఏళ్ల నుంచి కబడ్డీ, బ్యాడ్మింటన్ క్రీడల్లో రాష్ట్ర, జాతీయ స్థాయిలో క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శిస్తున్నారు. చల్లగరిగె క్రీడాకీర్తిని నలుదిశలు చాటుతున్నారు. గ్రామంలో 5 వేలకు పై గా జనాభా ఉంది. 500లకు పైగా క్రీడాకారులు ఉన్నారు.

ఆటలకు ఆదిగురువులు

చల్లగరిగె గ్రామంలో గ
ఏళ్ల క్రితం నుంచి కబడ్డీ, బ్యా
క్రీడలకు అనేక మంది ఆదిగు
ఆగయ్య, కర్రె నర్సింహారెడ్డి,
కర్ణాకంటి దేవేందర్‌రెడ్డి, కర్రె
రవీందర్‌రెడ్డి, వీరారెడ్డి, రబ్బా
ఆటకు బీజం వేశారు. వారి
ఎందరో క్రీడాకారులు రాష్ట్ర,
కబడ్డీ అసోసియేషన్ రాష్ట్ర ఉ
ఖాన్‌ను తమకు దేవుడని కో

కబడ్డీ అంటే రబ్బానీ..

మండలంలో కబడ్డీ అం



చిట్యాల
ప్రాక్టిస్ చేస
క్రీడాకారులు

నుం

చివరికి కుల వృత్తే ఆధారం..



బాల్నె శ్రీనివాస్

హసన్‌పర్తి: ఈయన పేరు బాల్నె శ్రీనివాస్. అర్బన్ జిల్లా హసన్‌పర్తి మండలం సిద్దాపురం గ్రామం. ఇంటర్ వరకు చదువుకున్న ఈయన కబడ్డీ క్రీడాకారుడు. 1992లో హర్యానాలో జరిగిన జాతీయస్థాయి జూనియర్ రూరల్ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ కెప్టెన్‌గా వ్యవహించారు. ఆంధ్రప్రదేశ్‌లోని ఒంగోలు, సిర్పూర్ కాగజ్‌నగర్, వరంగల్, ఐలాపూర్, గోదావరిఖనిలో జరిగిన సబ్ జూనియర్ జిల్లాస్థాయి, అంతర్‌రాష్ట్ర స్థాయి పోటీల్లో అద్భుత ప్రదర్శన ప్రదర్శించాడు. జాతీయ స్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీలకు కెప్టెన్‌గా వ్యవహరించిన శ్రీనివాస్ చివరికి కుల వృత్తే దిక్కైంది. ప్రభుత్వ, ప్రైవేట్ కంపనీల్లో ఉద్యోగం లభించకపోవడంతో తాటి చెట్లు ఎక్కుతూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు.

అప్పుడు చప్పట్లు కొట్టారు.. ఇప్పుడు చూసే వారేలేరు...



జూలూరి రవీందర్

ఈయన పేరు జూనూరి రవీందర్. అర్బన్ జిల్లా హసన్‌పర్తి మండలం సిద్దాపురం గ్రామం. జాతీయ స్థాయిలో మంచి ప్రదర్శన కనబర్చాడు. ప్రస్తుతం కిరాణం షాపు నిర్వహిస్తు జీవనం గడుపుతున్నాడు. 1989లో ఉత్తరప్రదేశ్ రాష్టం లక్నోలో జరిగిన సబ్ జూనియర్ పోటీలకు రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించాడు. విజయవాడ, ముంబాయి, కలకత్తా, వరంగల్‌లో జరిగిన జాతీయ స్థాయి కబడ్డీ పోటీల్లో అద్భుత ప్రదర్శన కనబరిచాడు. జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనప్పటికీ ఉద్యోగం కోసం ప్రయత్నించిన దొరకపోవడంతో ఆటో డ్రైవర్‌గా పనిచేశాడు. 2004లో జరిగిన రోడ్డు ప్రమాదంలో రవీందర్ తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ఘటనలో రవీందర్ కాలు తొలగించారు. ప్రస్తుతం చిన్న కిరాణం షాపు నిర్వహిస్తున్నాడు. ప్రస్తుతం షాపు కూడా సక్రమంగా నడవకపోవడం వల్ల కుటుంబ సభ్యులు దుర్భర జీవితాన్ని గడుపుతున్నారు.

పరుగుల రాణి.. శిరీష



మంత్రి ఈటల చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకుంటున్న శిరీష(ఫైల్)

కమలాపూర్ (హుజూరాబాద్):

చిన్నతనం నుంచి ఆ అమ్మాయికి క్రీడలంటే అమితాసక్తి. 2010లో ఆరో తరగతి చదువుతున్నప్పటి నుంచే పరుగుల పోటీల్లో రాణిస్తోంది. ఆమె ప్రతిభను గుర్తించిన తల్లిదండ్రులు సైతం ఆమెను ప్రోత్సహించారు.దీంతో పాఠశాల స్థాయి నుంచే పరుగుల పోటీల్లో పాల్గొంటూ జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చి పలు పతకాలు, పలువురి ప్రశంసలు అందుకోవడమే కాకుండా రెండు సార్లు జాతీయ స్థాయి పోటీల్లోనూ పాల్గొంది. వరంగల్ అర్బన్ జిల్లా కమలాపూర్ మండలంలోని పంగిడిపల్లికి చెందిన వ్యవసాయ కుటుంబీకులైన అన్నారపు సాయిలు, శోభారాణి దంపతుల చిన్నకూతురు శిరీష. ఐదో తరగతి నుంచి కరీంనగర్ ఎల్‌ఎండీ కాలనీలోని ఎంజేపీ గురుకుల పాఠశాలలో చదివిన శిరీష ప్రస్తుతం వరంగల్ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో డిప్లొ మా ద్వితీయ సంవత్సరం చదువుతోంది. పాఠశాల స్థాయిలో కోచ్‌లు లాజరస్, ఎంజేపీ ప్రిన్సిపాల్ పత్యం శ్రీనివాస్, తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే తాను పరుగు పోటీల్లో రాణించానని, ఒలింపిక్స్‌లో పాల్గొనాలనేది జీవిత లక్ష్యమని, ప్రభుత్వం తనను ప్రోత్సాహిస్తే మరింతగా రాణిస్తానంటోంది శిరీష.

వరంగల్ స్పోర్ట్స్ : స్వాతంత్ర్యం అనంతరం 41 సంవత్సరాల తర్వాత మొదటిసారిగా 1988లో క్రీడలను గుర్తిస్తూ మన రాష్ట్రంలో అప్పటి ప్రభుత్వం గెజిట్ జారీ చేసింది. తద్వారా క్రీడలకు ఉద్యోగ నియామకాలు.. ప్రతిభ గల క్రీడాకారులకు ప్రోత్సహకాల అందజేత ఈ చట్ట రూపంలోకి వస్తాయి. అంతకుముందే క్రీడాకోటాలో ఉద్యోగ రిజర్వేషన్ల కోసం 1977లో ఈ చట్టం కోసం ఉద్యమాలు జరిగాయి. దీంతో ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్‌లో క్రీడాకోటా కోసం జీఓ నంబర్ 115 తీసుకొచ్చి అక్రమమార్గంలో గ్రూప్4 నియామకాలు జరిగాయి. ఈ నియామకాల్లో సీమాంధ్రకు చెందిన కొందరు అక్రమంగా లబ్ధిపొందారని ఛాలెంజ్ చేయడంతో 1988లో చట్టం వచ్చింది. అనేక సంవత్సరాల తర్వాత మే4, 2000 సంవత్సరంలో అప్పటి సీఎం చంద్రబాబు క్రీడాపాలసీకి జీఓ నంబర్ 84 తొలిసారిగా క్రీడాకారుల సంక్షేమార్థం క్రీడాపాలసీని తీసుకొచ్చారు. ప్రస్తుతం ఈ జీఓ ఆధారంగానే క్రీడాపాలసీ కొనసాగుతుంది.

అమలుకు నోచుకోని క్రీడాపాలసీ

2012లో నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి, 2016లో తెలంగాణ ప్రభుత్వం సైతం క్రీడాపాలసీ జీఓకు మెరుగులు దిద్దుతూ కొత్తపాలసీగా నామకరణం చేసింది. జీఓ నంబర్లు మారిన పాలసీ అమలులో మార్పు మాత్రం రావడం లేదు. క్రీడాపాలసీ జీఓ ఆధారంగా క్రీడాకారులకు నగదుతోపాటు ఇతర సౌకర్యాలు కల్పిస్తుంది. ఇవి కూడా ఎక్సైజ్ సుంకం నుంచి 5 శాతం, కార్పొరేషన్, గ్రామపంచాయతీ, మున్సిపాలటీల సెస్ నుంచి 3శాతం, రాష్ట్ర బడ్జెట్‌లో 0.5శాతం నిధులను కేటాయించాలని పాలసీ చెబుతుంది. అయితే క్రీడాపాలసీ ప్రకారం క్రీడాకారుల సంక్షేమం, ఉపాధి అంశమైన రిజర్వేషన్ల కల్పనలో ఈ జీఓల ఆధారంగా క్రీడాకారులకు లబ్ధిచేకూర్చడం ఆచరణ సాధ్యం కాదు. జనరల్ విభాగంలోని అభ్యర్థులకు అన్యాయం జరుగుతుందని అమలుకు నోచుకోవడం లేదు.

వాలీబాల్‌లో ఉన్నత శిఖరాలకు ఎదిగిన వెంకటనారాయణ



మెడల్స్‌తో కన్నా వెంకటనారాయణ

కేసముద్రం(మహబూబాబాద్): గ్రామీణ ప్రాంతంలో పుట్టిన ఓ సామాన్యుడు చిన్నతనం నుంచి వాలీబాల్‌పై ఉన్న ఆసక్తి ఇంతింతై వటుడింతై అన్నమాదిరిగా ఏకంగా వాలీబాల్ క్రీడల్లో భారత జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించి అందరికి ఆదర్శంగా నిలిచాడు కేసముద్రం మండలం ఇనుగుర్తి గ్రామానికి చెందిన కన్నా వెంకటనారాయణ. గ్రామానికి చెందిన కన్నా లక్ష్మి, మార్కయ్య దంపతుల రెండో కుమారుడైన కన్నా వెంకటనారాయణ చదువుకునే రోజుల్లో పాఠశాల మైదానంలో ఆడుతున్న వాలీబాల్ క్రీడను ఆసక్తిగా చూస్తుండేవాడు. క్రమేపి ఆటపై ఉత్సాహాన్ని కనబరచి కొమురయ్య సార్ పోత్సాహంతో మిని నేషనల్‌లో ఆడి ప్రతిభ కనబర్చాడు. అక్కడి నుంచి సీనియర్ నేషనల్, ఫెడరేషన్ టోర్నమెంట్, డిపార్ట్‌మెంట్ టోర్నమెంట్, జూనియర్ ఇండియా, సీనియర్ నేషనల్, సీనియర్ ఇండియాస్థాయిలో ఆడి ప్రతిభను కనబరుస్తూ వచ్చాడు. 22 సంవత్సరాల క్రీడాప్రస్థానంలో వివిధ రకాల మెడల్స్ సాధించి ఇనుగుర్తి గ్రామానికి పేరుప్రతిష్టలను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లారు. ఈ మేరకు స్పోర్ట్ కోటా కింద మొదట సెంట్రల్ ఎక్సైజ్‌లో ఉద్యోగం, తర్వాత స్టేట్ బ్యాంక్ ఆఫ్ఇండియాలో, రైల్వేలో ఉద్యోగం చేసిన వెంకటనారాయణ, ప్రస్తుతం ఆర్టీసీలో స్పోర్ట్స్ ఆఫీసర్‌గా పనిచేస్తూ, తెలంగాణ వాలీబాల్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్‌గా, సెలక్షన్ కమిటీ చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు.

జూడో క్రీడకు ప్రసిద్ధి 'ధర్మారం'

గీసుకొండ(పరకాల): నగరంలోని ధర్మారం జూడో క్రీడకు ప్రసిద్ధి. ఇక్కడ శిక్షణ పొందిన వారు చాలా మంది రాష్ట్ర, జాతీ య స్థాయి పోటీల్లో పాల్గొనడమే కాకుండా అనేక పతకాలను సాధించారు. 1993 నుంచి గ్రామంలో జూ డో పోటీలను నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం జూడో అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉన్న కైలాశ్‌యాదవ్ గ్రా మంలో జూడో అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారు. ప్రత్యేకంగా శేషగిరి, పొడాల రామయ్య అనే వారిని కోచ్‌లుగా నియమించి విద్యార్థుల్లో జూడో ప ట్ల ఆసక్తిని పెంచారు. ఇక్కడ శిక్షణ పొందిన క్రీడాకారులు ఆల్ ఇండియా యూనివర్సిటీ పోటీల్లో పాల్గొని పతకాలను సాధించారు.



12 సార్లు జాతీయ
జూడో పోటీల్లో పా

జరిగిన

కష్టపడి కానిస్టేబుల్ అయ్యాను..



కబడ్డీ ఆట కోసం రోజు రన్నింగ్ చేయడం వలన కానిస్టేబుల్ ఉద్యోగం సంపాదించాను. ఐదు సార్లు రాష్ట్ర స్థాయి, రెండు సార్లు జాతీయ స్థాయిలో ఆడడం జరిగింది. కష్టపడి ఉద్యోగం సంపాదించాలనే లక్ష్యంతో ముందుకు సాగాను. ప్రస్తుతం హైదరాబాద్‌లో పోలీసు శిక్షణ పొందు తున్నాను.

– పాలకుర్తి నవీన్, జాతీయ క్రీడాకారుడు

ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలి..



గ్రామంలోని పీఈటీలు, సీనియర్ల సహకారం, ప్రోత్సాహంతో కబడ్డీ క్రీడలో రాణించాను. 2011లో హైదరాబాద్‌లో, 2012లో చెన్నైలో జాతీయస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొన్నాను. క్రీడాకారులను గుర్తించి ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకుంటే ప్రోత్సాహంగా ఉంటుంది.

– వేళ్ల శ్రీకాంత్, కబడ్డీ క్రీడాకారుడు

కబడ్డీకి కేరాఫ్‌గా ఛాగల్లు..



ఛాగల్లు గ్రామం ప్రస్తుతం కబడ్డీ క్రీడకు పెట్టింది పేరుగా మారింది. 1983లో కబడ్డీ క్రీడను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా 'సమత క్రీడా మండలి' స్థాపించాం. మండలి అధ్యక్షుడు, సభ్యుల ఆధ్వర్యంలో గ్రామంలో యువతకు కబడ్డీలో శిక్షణ ఇచ్చేవాళ్లం. రోజురోజుకు కబడ్డీ ఆదరణకు పెరగడంతో పాటు ఇక్కడి నుంచి ఎందరో క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయికి వెళ్లడం సతోషంగా ఉంది.

– గాండ్ల మల్లిఖార్జున్, పీఈటీ

ు

...ర్తింపు

పల్లెలు



చిట్యాల: కబడ్డీ ఆడుతున్న కోచ్ రబ్బానీ

...త 40 ...్యాడ్మింటన్ ...రువులుగా మారారు. బండి ... బండి నగేష్, కర్రె పురేందర్‌రెడ్డి, ... సనోత్తంరెడ్డి, కర్రె సాంబశివరెడ్డి, ...్బానీ, రాజిరెడ్డి, చంద్రమౌళిలు ...క్రీడాస్ఫూర్తిని పుణికిపుచ్చుకొని ... జాతీయ స్థాయికి ఎదిగారు. ...పాధ్యక్షుడు మహ్మద్ అజీజ్ ...నియాడుతున్నారు.

...టే రబ్బానీ అంటారు. గత ఇరువై ఏళ్ల నుంచి రబ్బానీ ఎందరో విద్యార్థులను క్రీడాకారులుగా తీర్చిదిద్దారు. జోన్, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించేలా ప్రోత్సహించారు. ప్రతి యేటా మూడు సార్లు జిల్లా స్థాయి కబడ్డీ శిక్షణ శిబిరాలు చల్లగరిగెలోనే నిర్వహించి ఐదు జిల్లాల స్థాయి ఆహ్వానిత జట్లకు పోటీలు నిర్వహిస్తూ ప్రోత్సహిస్తున్నారు.

కబడ్డీలో కెవ్వుకేక ఛాగల్లు..

స్టేషన్‌ఘన్‌పూర్: డివిజన్ కేంద్రానికి నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న మండలంలోని ఛాగల్లు గ్రామం కబడ్డీ క్రీడకు కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తుంది. గ్రామంలో కబడ్డీ క్రేజ్ విపరీతంగా ఉండగా గ్రామం నుంచి పలువురు యువకులు జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీల్లో ఆడి గుర్తింపు పొందారు. గ్రామానికి చెందిన పొన్న చేరాలు, గాండ్ల మల్లిఖార్జున్, పట్టాభి రామారావు, గాండ్ల కొమురయ్య, చిత్తరంజన్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, అమీర్‌పాషా, దయ్యాల కుమార్ తదితరులు గ్రామంలో కబడ్డీ అభివృద్ధికి కృషి చేశారు. రోజూవారి పనులు చేసుకుంటూనే ప్రతీరోజూ ఉదయం, సాయంత్రం తప్పనిసరిగా కబడ్డీ ఆడేవారు. 1983లో 'సమత క్రీడా మండలి'ని స్థాపించి దాని ఆధ్వర్యంలో 1984 నుంచి ప్రతీ ఏటా సంక్రాంతి పండుగకు ముందు కబడ్డీ క్రీడలు నిర్వహించేవారు. ఏ పోటీలకు వెళ్లినా ప్రథమస్థానంలో నిలువడంతో గ్రామం కబడ్డీలో కెవ్వుకేకగా పేరు తెచ్చుకుంది. దీంతో పాటు గ్రామానికి చెందిన పలువురు యువకులు జాతీయ స్థాయిలో రాణించారు. గ్రామస్తుడు, కబడ్డీ క్రీడాకారుడు, జనగామ జోన్ అధ్యక్షుడు గాండ్ల మల్లిఖార్జున్ శిక్షణలో పలువురు కబడ్డీ క్రీడాకారులు తయారయ్యారు.



రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో తలపడుతున్న ఛాగల్లు క్రీడాకారులు(ఫైల్)

గ్రామస్థాయి నుంచి తెలంగాణ కోచ్‌గా..

గోవిందరావుపేట: మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో పుట్టి పెరిగి తన గ్రామంలో ఆడుకుంటున్న వాలీబాల్‌పై మక్కువతో నేర్చుకుని అంచెలంచెలుగా ఎదిగి నేడు తెలంగాణ రాష్ట్ర కోచ్‌గా, రాష్ట్ర సెలక్షన్ కమిటీ సభ్యుడిగా ఉన్నాడు చల్వాయికి చెందిన కోసర కృష్ణప్రసాద్.

చల్వాయికి చెందిన నారాయణస్వామి, రమాదేవిల ముగ్గురు కుమారుల్లో చిన్నవాడైన కృష్ణప్రసాద్ చిన్నతనంలోనే పాఠశాలలో వాలీబాల్ పట్ల చూపుతున్న ఆసక్తిని చూసి పీఈటీ రాములు గుర్తించి ప్రోత్సహించాడు. దీంతో పాటు గురువులు, తల్లి, సోదరులు, గ్రామస్తుల ప్రోత్సాహంతో ఉన్నతస్థాయికి చేరుకుని పలువురికి ఆదర్శంగా నిలవడంతో పాటు తన గ్రామంలో వాలీబాల్ అభివృద్ధికి తనవంతు సహకారాన్ని అందిస్తున్నాడు. 1997లో జాతీయ స్థాయి సబ్ జూనియర్ వాలీబాల్ పోటీలకు ఎంపికయి అక్కడి నుంచి జూనియర్ నేషనల్స్, జాతీయ పోటీలు, యూనివర్సిటీ పోటీలు, ప్రపంచ యూనివర్సిటీ పోటీలు, బీచ్‌వాలీబాల్ పోటీల్లో పాల్గొన్నారు. 2014లో లెవల్–1 ఇంటర్నేషనల్ వాలీబాల్ కోచ్‌పూర్తి చేసిన ఆయన గత సంవత్సర కాలంగా తెలంగాణ రాష్ట్ర జట్టు కోచ్‌గా పదవీ బాధ్యతలు నిర్వహిస్తున్నాడు. రక్షణశాఖలో స్పోర్ట్స్ కోటాలో 2005లోనే ఉద్యోగం సంపాదించాడు. నూతనంగా ఏర్పాటైన జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో వాలీబాల్ అభివృద్ధికి నా వంతు సహకారాన్ని అందిస్తానని కృష్ణప్రసాద్ అంటున్నాడు.



కోసర కృష్ణప్రసాద్, తెలంగాణ రాష్ట్ర వాలీబాల్ చీఫ్ కోచ్

జిల్లాలో కానరాని 'ధ్యాన్‌చంద్' వారసులు

వరంగల్‌స్పోర్ట్స్: ఆయన భారత క్రీడాలోకానికి దిక్సూచి. నాలుగు సార్లు ఒలంపిక్స్‌లో పతకాలను సాధించిన విశ్వవిజేత. భారత్ గర్వించదగ్గ క్రీడా దిగ్గజం అతనే హాకీ క్రీడా మాంత్రికుడు ధ్యాన్‌చంద్. జాతీయ క్రీడా దినోత్సవం క్రీడాకారులకు ఒక పండుగ రోజు. భారతరత్న, హాకీ పితామహుడు ధ్యాన్‌చంద్ పుట్టిన రోజును (ఆగస్టు 29) దేశంలో క్రీడాదినోత్సవంగా జరుపుకుంటున్నారు.

డీఎస్‌ఏ నిర్లక్ష్యం: జాతీయ క్రీడా హాకీ పట్ల డీఎస్‌ఏ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందనే విమర్శలు వినిపిస్తున్నాయి. అర్జున పిచ్చయ్య, ద్రోణాచార్య అవార్డు నాగపురి రమేష్ లాంటి అంతర్జాతీయ క్రీడాకారులకు నిలయమైన వరంగల్‌లో జాతీయస్థాయిలో రాణిస్తున్న హాకీ క్రీడాకారులు లేకపోవడం విశేషం. వరంగల్ జిల్లాలో ద్యాన్‌చంద్ వారుసులమని గర్వంగా చెప్పుకునే ఒక్కరిని తయారుచేయడంలో డీఎస్‌ఏ పూర్తిగా విఫలమైంది.

టోర్నమెంట్ల నిర్వాహణ శూన్యం..

డీఎస్‌ఏ ఆధ్వర్యంలో రాష్ట్ర, జాతీయ స్థాయి టోర్నమెంట్‌లు నిర్వహించిన దాఖలాలు కనిపించడం లేవు. తూతూ మంత్రంగా జిల్లా స్థాయి ఎంపికలు నిర్వహించినట్లు పత్రిక ప్రకటనలు ఇచ్చుకున్నాయే తప్పా.. చెప్పుకో దగ్గ కృషి చేయలేదనే తెలుస్తుంది.

హాకీ కోచ్ లేదు: డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీలో షటిల్, టెన్నీస్, క్రికెట్, స్విమ్మింగ్, అథ్లెటిక్స్, హ్యాండ్‌బాల్ కోచ్‌లు ఉన్నారు. కానీ హాకీ కోచ్ లేకపోవడం పట్ల హాకీకి డీఎస్‌ఏ ఇస్తున్న ప్రాధాన్యత అర్థమవుతుంది. కోచ్ లేనప్పుటికీ స్వంతంగా ప్రాక్టీస్ చేసే క్రీడాకారులకు సరైన మైదానం సైతం ఏర్పాటు చేయడంలో డీఎస్‌ఏ నిర్లక్ష్యం బాహాటంగానే కనిపిస్తుంది.

క్రీడా పోటీలను నిర్వహిస్తున్నాం...



జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని నేడు జేఎన్‌ఎస్‌లో జిమ్నాస్టిక్స్, అథ్లెటిక్స్, హ్యాండ్‌బాల్, హాకీ, షటిల్ పోటీలను నిర్వహిస్తున్నాం. వరంగల్ డీఎస్‌ఏలో హాకీ కోచ్ ఉన్నట్టుగా రికార్డుల్లోనే లేవు. నాకు తెలిసి గత దశాబ్దకాలంగా హాకీ కోచ్ లేడు. ఆ స్థాయిలో హాకీ టీంలు కూడా జిల్లాలో లేవనే చెప్పాలి.

– ధనలక్ష్మి, డీవైఎస్ఓ



...ల: ...స్తున్న ... (ఫైల్)

కనీసం మ్యాట్లు, ఇతర క్రీడా సామగ్రి లే కుండానే శిక్షణ పొందు తూ విద్యార్థులు రాటుదేలు తున్నారు. గ్రామానికి చెందిన దార్న కన్నయ్య 1994లో జాతీయ స్థాయి జూడో పోటీల్లో పాల్గొన్నారు. దు పాకి సంతోష్‌కుమార్ గతంలో పాఠశాల స్థా యి ...చే జాతీయ, యూనివర్సిటీ స్థాయి పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచారు. రాష్ట్ర జూడో అసోసియేషన్ ద్వారా రాష్ట్రస్థాయి టీంలకు మేనేజర్‌గా వ్యవహించారు. అలాగే ధర్మారంకు చెందిన గాదె విష్ణు ఇప్పటి వరకు 12 జాతీయ స్థాయి జూడో పోటీల్లో పాల్గొని ప్రతిభను చాటారు. గోదాసి వెన్నెల అనే విద్యార్థిని 2017 లో ఆగ్రాలో ...వ జా తీయ జూడో పోటీల్లో పాల్గొంది.



...య స్థాయి ...ల్గొన్న విష్ణు

కరాటేలో వేల మందికి శిక్షణ...

నర్సంపేట: కష్టపడి కానిస్టేబుల్ ఉద్యోగాన్ని సంపాదించుకున్నాడు..విధుల్లో చేరి పది సంవత్సరాల పాటు విధి నిర్వహణ చేపట్టాడు..కరాటేపై ఉన్న మమకారం ఉద్యోగాన్ని వదిలేలా చేసింది. 2000 సంవత్సరంలో ఉద్యోగం వదిలి కరాటే బాటపట్టాడు. నాటి నుంచి వేలమందికి శిక్షణ ఇస్తూ అనేక పతకాలు సాధించే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నాడు పట్టణానికి చెందిన కరాటే మాస్టర్ రచ్చ శ్రీనుబాబు. పట్టణానికి చెందిన శ్రీనుబాబు1981లో కరాటే నేర్చుకున్నాడు. 1984లో బుడోకాన్ ఇంటర్నేషనల్ నుంచి తొలిసారి బ్లాక్ బెల్ట్ సాధించాడు. కరాటేలో యువతీ, యువకులను తీర్చిదిద్ది బంగారు, వెండి, కాంస్య పథకాలను సంపాదించే విధంగా తయారు చేసి తన కంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నాడు. ఆసియా లెవల్ పోటీల్లో రెఫరీగా విధులు నిర్వహించి మంచి గుర్తింపు సాధిస్తున్నాడు. ప్రస్తుతం మిట్సుకాయా కాయ్ షిటోరియో కరాటే సంస్థకు తెలంగాణ రాష్ట్ర చీఫ్ ఇన్‌స్ట్రక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నాడు.

విద్యార్థులకు శిక్షణ ఇస్తున్న శ్రీనుబాబు





సాధన చేస్తున్న శ్రీనుబాబు

సంక్షిప్తం

ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

- ఐటీడీఏ పీఓ చక్రధర్‌రావు

ఏటూరునాగారం(ములుగు): ఫారెస్టు బీట్ ఆఫీసర్స్ ఉద్యోగ అర్హత కోసం 45 రోజుల పాటు గిరిజన యువతీ, యువకులకు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు ఐటీడీఏ పీఓ చక్రధర్‌రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 100 మంది నిరుద్యోగ యువతీ, యువకులకు ఉచిత వసతి, శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇంటర్మీడియట్ మెరిట్ ఆధారంగా వయస్సు 18 నుంచి 31 ఏళ్ల లోపు ఉండాలని, పురుషుల ఎత్తు 163 సెంటీమీటర్లు, చాతీ 84 సెంటీమీటర్లు, గాలి పీల్చినప్పుడు 5 సెంటీమీటర్ల తక్కువ కాకుండా ఉండాలన్నారు. నడక పరీక్షకు పురుషులు 25 కిలోమీటర్ల దూరాన్ని 4 గంటల సమయం లోపు, స్త్రీలు 16 కిలోమీటర్లు దూరాన్ని 4 గంటల సమయం లోపు చేరుకోవాలన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు తమ దరఖాస్తులను సెప్టెంబర్ 2 వరకు ఐటీడీఏ కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాల కోసం 7901091269 నంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు.

అత్యవసర విభాగాలను పరిశీలించిన ఎంసీఐ ఇన్‌స్పెక్టర్


క్యాజువాలిటీని పరిశీలిస్తున్న సమీరా ఫరేఖ్

ఎంజీఎం: ఎంజీఎం ఆస్పత్రిలో ఎమర్జెన్సీ విభాగానికి నాలుగు సీజీ సీట్లు కేటాయించాలని ప్రతిపాదనలు పంపిన నేపథ్యంలో సోమవారం ఆస్పత్రిలోని అత్యవసర విభాగాలను అహ్మదాబాద్‌కు చెందిన సమీరా ఫరేఖ్ అనే ఇన్‌స్పెక్టర్ పూర్తి స్థాయిలో పరిశీలించారు. మొదట క్యాజువాలిటీని పరిశీలించిన ఇన్‌స్పెక్టర్ ఆస్పత్రిలోని ఆర్ఐసీయూ, రేడియాలజీ, బ్లడ్‌బ్యాంక్, ఏఎంసీ, ఐఎంసీలతో అత్యవసర విభాగాలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా అత్యవసర విభాగాల పరిస్థితి ప్రిన్సిపాల్ వి.చంద్రశేఖర్, ఆర్ఎంఓ శివకుమార్ ఆమెకు పూర్తిగా వివరించారు.

10 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

కేసముద్రం(మహబూబాబాద్): అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యాన్ని పట్టుకుని సీజ్ చేసిన సంఘటన కేసముద్రం మండలంలోని అర్పనపల్లిలో జరిగింది. ఎస్సై శ్రీనివాస్‌రెడ్డి తెలిపిన ప్రకారం..గ్రామానికి చెందిన గంధసరి సంతోష్, బోగ అనిల్ ఇంట్లో అక్రమంగా బియ్యం నిలవ్వలు ఉన్నాయన్న సమాచారం మేరకు, ఆదివారం రాత్రి పోలీసులు తనిఖీ చేశారు. ఈ మేరకు సంతోష్ ఇంట్లో 4 క్వింటాలు, అనిల్ ఇంట్లో 6 క్వింటాలు లభ్యమయ్యాయన్నారు. ఈ మేరకు బియ్యాన్ని సీజ్‌చేసి, ఇద్దరిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

కేయూలో న్యాక్ బృందం పర్యటన

- వివిధ విభాగాలను పరిశీలించిన పీర్ కమిటీ సభ్యులు
- ఎన్‌సీ గౌతమ్ నేతృత్వంలో మూడు బృందాలుగా ఏర్పడి తనిఖీలు
- పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించిన వీసీ
- ఐదేళ్ల ప్రగతిపై వివరణ
- నేడు, రేపు కొనసాగనున్న పరిశీలనలు


న్యాక్ బృందానికి స్వాగతం పలుకుతున్న కేయూ వీసీ ప్రొఫెసర్ సాయన్న


ఎన్‌సీసీ క్యాడెట్ల గౌరవ వందనం స్వీకరిస్తున్న న్యాక్ బృందం

కేయూ క్యాంపస్:

కాకతీయ యూనివర్సిటీలో నేషనల్ అసెస్‌మెంట్ అక్రిడిటేషన్ కౌన్సిల్ (న్యాక్) పీర్ కమిటీ బృందం సోమవారం సందర్శించింది. మధ్యప్రదేశ్ మహాత్మాగాంధీ చిత్రకూట్ గ్రామోదయ విశ్వవిద్యాలయం వీసీ ప్రొఫెసర్ ఎన్‌సీ గౌతమ్ నేతృత్వంలో ఏడుగురు సభ్యుల బృందం ఉదయం 10 గంటలకు కేయూకు చేరుకుంది. క్యాంపస్‌లోని పరిపాలనా భవనం ఎదుట ఎన్‌సీసీ విద్యార్థులు గౌరవ వందనం నిర్వహించారు. అనంతరం కమిటీ హాల్‌లో గత ఐదేళ్లుగా సాధించిన యూనివర్సిటీ ప్రగతిని, విద్యాపరమైన తదితర అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వీసీ ప్రొఫెసర్ ఆర్.సాయన్న న్యాక్ బృందానికి వివరించారు. అనంతరం న్యాక్ పీర్ టీం మూడు బృందాలుగా విడిపోయి వివిధ విభాగాలను సందర్శించారు. ఆయా విభాగాల అధిపతులు తమ తమ విభాగాల్లో విద్యాపరమైన , పరిశోధనలు, ప్రాజెక్టులు, పీహెచ్‌డీలు ఎన్ని అవార్డు అయ్యాయో తదితర అంశాలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. న్యాక్ బృందాల సభ్యులు ఆయా విభాగాల్లో ఎంత మంది విద్యార్థులున్నారు. అధ్యాపకులు ఎంత మంది పనిచేస్తున్నారు. క్యాంపస్ ప్లేస్‌మెంట్లు ఏమైనా వచ్చాయా. పీహెచ్‌డి పూర్తిచేసిన అభ్యర్థులు ప్రస్తుతం ఏమి చేస్తున్నారో ఏమైనా వివరాలు ఉన్నాయా ఇలా అనేక ప్రశ్నలు సంధించారు. వివిధ విభాగాల్లో స్పెషల్ అసిస్టెంట్స్ ప్రోగ్రాం(సాప్) కింద చేపట్టిన కార్యక్రమాలు ఏమేమి చేశారో న్యాక్ బృందాలు అడిగి తెలుసుకున్నాయి. విద్యార్థులు ప్రాక్టికల్స్‌ను నిర్వహిస్తుండగా వారివద్దకు వెళ్లి ఏమేమి ప్రాక్టికల్స్ చేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. గ్రంథాలయానికి వెళ్లి అక్కడ విద్యార్థులకు ఎలాంటి పుస్తకాలు అందుబాటులో ఉన్నాయా అని పరిశీలించారు. మహిళా అధ్యయన కేంద్రం, ఫారిన్ రిలేషన్స్ ఆఫీస్, ఎన్ఎస్ఎస్, స్టాటిస్టిక్స్ విభాగాలను , యోగా సెంటర్‌ను, పరీక్షల విభాగంను సందర్శించి పరిశీలించారు. సాయంత్రం 6గంటలకు విద్యార్థులు, అధ్యాపకులతో, ఉద్యోగులతోన గావేర్వేరుగా న్యాక్ బృందం భేటి అయింది. అలాగే కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ కళాశాల సెమినార్ హాల్‌లో పూర్వ విద్యార్థుల, తల్లిదండ్రులతో, పురప్రముఖులతో న్యాక్ బృందం సభ్యులు సమావేశమయ్యారు. కేయూ పూర్వ విద్యార్థులుగా మహబూబాబాద్ ఎంపీ ప్రొఫెసర్ ఆజ్మీరా సీతారాంనాయక్, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ కె సీతారామారావులు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత అంపశయ్య నవీన్ పాల్గొని మాట్లాడారు. న్యాక్ టీం సందర్శనంలో పలు విభాగాల్లో రెగ్యులర్ అధ్యాపకుల కొరత ఉన్నట్లు టీం దృష్టికి వెళ్లింది. న్యాక్ టీం పీర్ కమిటీలో సభ్యులుగా మధ్యప్రదేశ్‌లోని దేవి అహిల్య విశ్వవిద్యాలయ ఇండోర్, హెడ్ స్కైల్ ఆఫ్ సోషల్ సైన్స్ డాక్టర్ కాన్హాయా అహుజా, రాజాస్థాన్ యూనివర్సిటీ ప్రొఫెసర్ హెడ్‌ది డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎడ్యూకేషన్, డిపార్టుమెంట్ ఆఫ్ సైకాలజీ, డైరెక్టర్ పీజీస్కూల్ హ్యూమనిటీస్ డాక్టర్ ఏవీ సింగ్ మాద్నావత్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని డాక్టర్ రామ్‌మనోహర్ లోహియా, అవధ్ యూనివర్సిటీ కామర్స్ అండ్ బిజినెస్‌మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగం డీన్ ప్రొఫెసర్ హెచ్‌పి పాండే, చండీఘర్ యూనివర్సిటీలోని బయోటెక్నాలజీ, ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ విభాగం ప్రొఫెసర్ సంజీవ్‌పూరి, న్యూఢిల్లీలోని ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఫార్మస్ కాలేజీ విభాగం విభాగ అధిపతి ప్రొఫెసర్ వై కె గుప్తా ఉన్నారు. ఈటీం మెంబర్ కో ఆర్డినేటర్‌గా పశ్చిమ బెంగాల్ దుర్గాపూర్ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ టెక్నాలజీ కంప్యూటర్ సైన్స్‌అండ్ ఇంజనీరింగ్ విభాగం మాజీ డీన్ మాజీ విభాగం అధిపతి ప్రొఫెసర్ గౌతమ్ సన్యాల్ ఉన్నారు. రాత్రి క్యాంపస్‌లోని ఆడిటోరియంలో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఇదిలా ఉండగా కెమిస్ట్రీ, ఇంజనీరింగ్ కళాశాలలు, ఇంగ్లీష్, కేయూ అడ్మిషన్ల డైరెక్టరేట్, యూనివర్సిటీల్లో హాస్టళ్లను, యూనివర్సిటీ హెల్త్‌సెంటర్‌ను , స్పోర్ట్స్ బోర్డు తదితర విభాగాలను ఈనెల 29న న్యాక్ బృందం పరిశీలించనున్నది.


పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరాలు తెలుసుకుంటున్న న్యాక్ పీర్ టీం బృందం


మాట్లాడుతున్న ఎంపీ ప్రొఫెసర్ అజ్మీరా సీతారాంనాయక్

పార్లమెంట్‌లో మహిళా బిల్లును ప్రవేశపెట్టాలి

- మహిళా కాంగ్రెస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షురాలు పోశాల పద్మ
- ఏఎస్ఎం మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో సంతకాల సేకరణ


ఏఎస్ఎం కళాశాలలో సంతకాల సేకరణ చేపట్టిన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు పోశాల పద్మ

ఖిలా వరంగల్: పురుషులతో సమానంగా మహిళలకు ఆస్తి హక్కును కల్పిస్తూనే పార్లమెంటులో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ బిల్లును వెంటనే ప్రవేశపెట్టి అమలు చేయాలని ఉమ్మడి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పోశాల పద్మ గౌడ్ డిమాండ్ చేశారు. ఏఐసీసీ ఆధ్యక్షురాలు సోనియా గాంధీ, ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీ సూచనలు, రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు పార్లమెంట్‌లో మహిళా బిల్లును ప్రవేశపెట్టాలని కోరుతూ సోమవారం వరంగల్ ఫోర్ట్‌రోడ్డులోని ఏఎస్ఎం మహిళా డిగ్రీ,పీజీ కళాశాలలో కాంగ్రెస్ ఉమ్మడి జిల్లా మహిళా విభాగం ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ముఖ్యఅతిథిగా ఆమె హాజరై మహిళా బిల్లుపై విద్యార్థినులచే సంతకాల సేకరణను ప్రారంభించి మాట్లాడారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న విధానాల వల్ల మహిళలు అర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో ఎదగలేక పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సంతకాల సేకరణ చేపట్టి నివేదికను ఆధిష్టానానికి పంపించనున్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని వీడి చట్టసభల్లో మహిళా బిల్లును ప్రవేశపెట్టి వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయడు పోశాల స్వామి, గోపి, మహిళ కమిటీ నాయకురాలు కనకలక్ష్మి, అగమ్మ, శోభ, ఆరుణ, సలేంద్ర, సరోజన, అరుణ, స్వరూప, విద్యార్థినులు పాల్గొన్నారు.


పాలవ్యాన్ల టెండర్లు ఖరారు


టెండర్‌బాక్సును ఓపెన్ చేస్తున్న విజయ డెయిరీ డీడీ చంద్రశేఖర్

హన్మకొండచౌరస్తా: హన్మకొండ ములుగు క్రాస్‌రోడ్ సమీపంలోని విజయ డెయిరీలో సోమవారం పాలవ్యాన్ల టెండర్లను ఖరారు చేశారు. డెయిరీ నుంచి పాల ఉత్పత్తులను ఆయా ప్రాంతాలకు చేరవేయడంతో పాటు పాడి రైతుల నుంచి సేకరించిన పాలను డెయిరీకి తీసుకొచ్చేందుకు వాహన యాజమాన్యాల నుంచి టెండర్లకు దరఖాస్తులు ఆహ్వానించారు. దీంతో డెయిరీ పరిధిలోని భూపాలపల్లి, వరంగల్ రూరల్, వరంగల్ అర్బన్, మహబూబ్‌బాద్ జిల్లాల పరిధిలో 81 రూట్లకు గాను 99 మంది టెండర్లు వేసినట్లు డెయిరీ డిప్యూటీ డైరెక్టర్ పి చంద్రశేఖర్ తెలిపారు. టెండర్ల ప్రక్రియపై ఆయా వాహన యాజమాన్యాలకు అనుమానాలు రావద్దనే ఉద్దేశ్యంతో వారి మధ్యనే టెండర్ బాక్సును తెరిచామని తెలిపారు. తక్కువ కోడ్ చేసిన వాహనాలకు టెండర్లు ఫైనలైజ్ చేసినట్లు డీడీ తెలిపారు. రాత్రి వరకు కొనసాగిన టెండర్ల ప్రక్రియలో డెయిరీ మేనేజర్ శ్రవణ్, జూనియర్ మేనేజర్ అశోక్, సిబ్బంది భవాని, సునీత పాల్గొన్నారు.



ఇదీ చేనేత లెక్క



రాష్ట్రంలో మగ్గాలు : 16,879

వరంగల్ నుంచి గజవెల్లి షణ్ముఖరాజు : రాష్ట్రంలో చేనేత మగ్గాల లెక్క తేలింది. చేనేత కార్మికులకు చేయుత ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. అందులో భాగంగా ఇటీవల రెవెన్యూ శాఖ, చేనేత జౌళి శాఖ మండలాల వారీగా సర్వే నిర్వహించింది. రాష్ట్ర వ్యాప్తంగా 16,879 మగ్గాలున్నట్లు గుర్తించింది.

ఏడు జిల్లాల్లో మగ్గాలే లేవు

రాష్ట్రంలో 24 జిల్లాల్లోనే చేనేత మగ్గాలు ఉన్నాయి. ఏడు జిల్లాల్లో మగ్గాలు లేవు. మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, కామారెడ్డి, నిర్మల్, వికారాబాద్, మేడ్చల్, ఆదిలాబాద్ జిల్లాల్లో మగ్గాలు లేవని గుర్తించారు.

అక్రమాలకు చెక్..

గతంలో చేనేత కార్మికులుగా పనిచేయని వారు సైతం ప్రభుత్వం అందించే పథకాల్లో భాగస్వాములై లబ్ధి పొందారు. ఇక అలాంటి వారికి చెక్ పెట్టి అసలైన చేనేత కార్మికుడికే లబ్ధి చేకూర్చాలనే ఉద్దేశంతో మగ్గాలకు బార్ కోడింగ్, జియో ట్యాగ్ చేశారు. ఇక చేనేతతో ఇల్లు గడవక వలస వెళ్లిన వారు ప్రభుత్వ సర్వే పరిధిలోకి రాలేదు. ఇన్నాళ్లూ ఇదే వృత్తిలో ఉండి కష్టనష్టాలు పడ్డామని తమకూ న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.

మగ్గాలకు జియోట్యాగింగ్, బార్‌కోడ్



వర్కింగ్ మగ్గాలకు ప్రభుత్వం జియో ట్యాగింగ్ ఇస్తోంది. ఒక్కో మగ్గానికి బార్ కోడ్‌ను ఏర్పాటు చేసి నకిలీలకు చెక్ పెడుతున్నారు. ఇప్పటికే మగ్గాలకు జియోట్యాగింగ్ ప్రక్రియ పూర్తి చేశారు. కార్వే సంస్థ ద్వారా మగ్గం నేస్తున్న కార్మికుడి ఫొటోతో సహా జియో ట్యాగ్ చేశారు. జిల్లా పేరు, మండలం, గ్రామం.. తదితర వివరాలను నమోదు చేశారు.

వీరి పరిస్థితేంటి?

చేనేత వస్త్రం తయారు కావాలంటే ఒక్క నేస్తేనే సరిపోదు. నూలు దారాన్ని తొలుత డైయింగ్ చేయాల్సి ఉంటుంది. ఆ తర్వాత కండెలకు నూలును చుట్టాల్సి ఉంటుంది. ఇలా రెండు రకాలుగా చేసిన తర్వాతే మగ్గం దగ్గరికి నూలు దారం చేరుతుంది. ఇక డిజైన్ వర్క్ చేసే కార్మికులనూ ప్రభుత్వం విస్మరించింది. చేనేత వృత్తిలోనే గత కొన్నేళ్లుగా కొనసాగుతున్న తమ పరిస్థితేంటని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



నత్తనడకన చైల్డ్ ఇన్ఫో- ఆధార్ అనుసంధానం

మూడో గడువూ సరిపోదు!

కొలను దివాకర్‌రెడ్డి / ఈరగాని భిక్షం :

రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల ఆధార్ నంబర్లను చైల్డ్ ఇన్ఫోతో అనుసంధానం చేసే ప్రక్రియ నత్తనడకన సాగుతోంది. ఇప్పటివరకు రాష్ట్రంలో ఒక్క జిల్లాలో కూడా 100 శాతం ఆధార్ అనుసంధానం కాలేదు. ఇప్పటికే రెండుమార్లు గడువిచ్చి పొడిగించిన ప్రభుత్వం తాజాగా ఈ నెల 31వ తేదీలోపు ఎట్టిపరిస్థితుల్లోనూ ఆధార్ నమోదు ప్రక్రియను సంపూర్ణంగా పూర్తి చేయాలంటూ డీఈఓలకు ఆదేశాలు జారీ చేసింది. ఈ తేదీ వరకు కూడా ఆధార్ నమోదు పూర్తిచేయని పాఠశాలలకు, సంబంధిత ప్రదానోపాధ్యాయులకు నోటీసులు జారీ చేయాలని, అవసరమైతే శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది.

యూడైస్ లెక్కల ప్రకారం రాష్ట్రంలోని 41, 337 పాఠశాలల్లో చదువుతున్న 58,66,786 మంది విద్యార్థుల్లో.. ఇప్పటివరకు 45,41,674 మంది విద్యార్థుల ఆధార్ నంబర్లను మాత్రమే చైల్డ్ ఇన్ఫోతో అనుసంధానం చేశారు.



మొత్తంగా 77.4 శాతం విద్యార్థుల ఆధార్ నంబర్లను మాత్రమే ఇప్పటి వరకు చైల్డ్ ఇన్ఫోకు అనుసంధానం చేశారు. ఈనెల 31వ తేదీలోగా మిగిలిన 22.6 శాతం అనుసంధానం చేయాల్సి ఉంది.

విద్యార్థుల ఆధార్ అనుసంధానంలో చివరి స్థానాల్లో ఉన్న జిల్లాలు..

	జిల్లా	విద్యార్థులు	సీడింగ్	శాతం
01.	మేడ్చల్	5,21,702	3,61,748	69.3
02.	భూపాలపల్లి	90,082	62,752	69.7
03.	నాగర్‌కర్నూల్	1,29,629	92,499	71.4
04.	రంగారెడ్డి	5,44,263	3,97,567	73.0
05.	మహబూబాబాద్	1,08,524	79,739	73.5
06.	జోగులాంబ	1,03,074	76,505	74.2
07.	వరంగల్ అర్బన్	1,72,375	1,29,422	75.1
08.	భద్రాద్రి	1,57,159	1,19,302	75.9
09.	హైదరాబాద్	8,22,508	6,27,626	76.3
10.	వికారాబాద్	1,54,577	1,18,280	76.5

77.4%
తెలంగాణలోని అన్ని జిల్లాల్లో చైల్డ్ ఇన్ఫోతో విద్యార్థుల వివరాల అనుసంధానం అయిన శాతం..

86.4%
నిర్మల్ జిల్లా తొలిస్థానం

69.3%
మేడ్చల్ జిల్లా చివరి స్థానం

ఈ ఏడాది ప్రారంభంలో విద్యాశాఖ ఆధార్ సీడింగ్‌ను పూర్తి చేయాలని ఆగస్టు 10వ తేదీ వరకు గడువిచ్చింది. ప్రక్రియ ముందుకు సాగకపోవడంతో 20వ తేదీ వరకు పొడిగించారు. అయినా 100 శాతం ఆధార్ అనుసంధానం కాకపోవడంతో చివరి అవకాశంగా ఈ నెల 31వ తేదీ వరకు ఎట్టి పరిస్థితుల్లో అనుసంధానం చేయాలని ఆదేశాలిచ్చారు.

రాష్ట్రంలోని 31 జిల్లాల్లో ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్యాలు కలిపి యూడైస్ (యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టం ఫర్ ఎడ్యుకేషన్) కోడ్ కలిగిన పాఠశాలలు 41,337 ఉన్నాయి.

ఈ సీడింగ్‌తో విద్యార్థుల కచ్చితమైన సంఖ్య తెలియనుంది.

అవినీతి అంతానికే..

విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలలో అక్రమాలను నిరోధించేందుకు, పూర్తి పారదర్శకత పాటించేందుకే ప్రభుత్వం విద్యార్థుల సమగ్ర సమాచారం నమోదుకు చర్యలు చేపట్టింది. నమోదులో జాప్యంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి.



వెండి తెర



భూపాలపల్లి:
ఊర్వశి థియేటర్ – జయ జనకీ నాయక
ఆనంద్ థియేటర్ – నేనే రాజు నేనే మంత్రి

గణపురం:
శ్రీనివాస – జయ జానకీ నాయక

చెల్పూరు:
అన్నపూర్ణ – జయ జానకీ నాయక

బురద రోడ్డుపై నాట్లు

రేగొండ: మండలంలోని జగ్గయ్యపేట గ్రామ శివారు రామగుండాలపల్లి ప్రధాన రహదారి ఇటీవల కురుస్తున్న వర్షాలకు బురదమయంగా మారింది. అధికారులు పట్టించుకోకపోవడంతో ఆ రహదారిపై గ్రామస్తులు నాటువేసి సోమవారం నిరసన తెలిపారు. ఇప్పటికైనా అధికారులు, నాయకులు పట్టించుకొని రామగుండాలపల్లి రహదారి పరిస్థితిని మెరుగుపరచాలని గ్రామస్తులు కోరుతున్నారు.



పందిరి సాగుతోనే అధిక దిగుబడి

రేగొండ: పందిరి సాగుతో కూరగాయల పంటలను సాగు చేయడం వలన అధిక దిగుబడితోపాటు లాభాలను పొందవచ్చని ఇన్‌చార్జి ఎంపీడీఓ తనుగుల రమేష్ రైతులకు సూచించారు. సోమవారం మండలంలోని జగ్గయ్యపేట, రేపాక గ్రామాల్లో ఉపాధి హామీ పథకంలో కూరగాయల సాగు చేస్తున్న వ్యవసాయ క్షేత్రాలను ఆయన పరిశీలించారు . కూరగాయల సాగు చేసుకునే రైతులను ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. స్థానికంగా పండించిన కూరగాయల్లో ఎలాంటి కెమికల్ ఉండదన్నారు. ఉపాధి హామీ ఏపీఓ అలీం, టెక్నికల్ అసిస్టెంట్లు రాము, సుధాకర్, సతీష్, ఫీల్డ్ అసిస్టెంట్లు రమేష్, చిరంజీవి, పాల్గొన్నారు.

'పంచాయతీ కార్యదర్శితో ప్రాణహానీ ఉంది'

టేకుమట్ల: పంచాయతీ కార్యదర్శి చిలుముల ప్రభాకర్‌తో తనకు ప్రాణభయం ఉందని రామకిష్టాపూర్(వి) గ్రామ యువకుడు ఆకునూరి సదయ్య సోమవారం చిట్యాల ఎంపీడీవో త్రివిక్రమరావుకు, స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. బాధితుడి కథనం ప్రకారం మండలంలోని రామకిష్టాపూర్(వి) గ్రామ పంచాయతీ నిధుల దుర్వినియోగంపై జిల్లా కేంద్రంలో గ్రీవెన్స్‌సెల్‌లో పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్‌లపై దరఖాస్తును సమర్పించగా, ఈ విషయంపై భూపాలపల్లి ఈవోపీఆర్డీ వెంకటేశ్వర్లు మే 29న విచారణ చేపట్టి రికార్డులు లేనట్లుగా ధృవీకరించారు. ఈ నెల 26న రాత్రి 9:00 గంటలకు చిట్యాల మండల కేంద్రంలో మద్యం మత్తులో పంచాయతీ కార్యదర్శి చిలుముల ప్రభాకర్ నానా బూతులు తిడుతూ దాడికి యత్నించాడని, చంపుతానని బెదిరించినట్లు తెలిపారు. ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శి చిలుముల ప్రభాకర్‌ను వివరణ కోరగా ఆకునూరి సదయ్యనే తనను తిట్టాడని పేర్కొన్నారు.

స్పోర్ట్స్ కో ఆర్డినేటర్‌గా రమేష్

కోల్‌బెల్ట్: సింగరేణి సంస్థ భూపాలపల్లి ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ స్పోర్ట్స్ కో–ఆర్డినేటర్‌గా కేటీకే 6వ గనికి చెందిన బానోతు రమేష్‌ను నియమించినట్లు అధికార ప్రతినిధి డాక్టర్ రాజేంద్రకుమార్ సోమవారం సాయంత్రం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఏరియాలో 2017–18 క్రీడా సంవత్సరానికి గానూ సింగరేణి సంస్థ క్రీడలకు సంబంధించిన కెప్టెన్లను నియమించామన్నారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

భూపాలపల్లి రూరల్: సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ జిల్లా జాక్టో ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం కలెక్టర్ ఆకునూరి మురళికి వినతి పత్రం సమర్పించారు. నాయకులు మధుసూదన్, రాచర్ల శ్రీనివాస్, వాంకుడోతు జ్యోతి, వీరస్వామి, రమేష్, గౌస్, రాజమల్లయ్య, ఐలయ్య, రవీందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అమరులకు ఘన నివాళి

కోల్‌బెల్ట్: నాటి తెలుగు దేశం పాలనలో బషీర్‌బాగ్ ఘటనలో అమరులైన విద్యుత్ శాఖ ఉద్యోగులకు సీపీఐ ఘనంగా నివాళులు అర్పించింది. పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో సోమవారం విద్యుత్ అమరవీరులను స్మరిస్తూ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నివాళులు అర్పించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి రాజ్‌కుమార్, కార్యవర్గ సభ్యులు మోటపలుకుల రమేష్, నాయకులు కుడుదుల వెంకటేష్, రాము, సతీష్, మ్యాదరి నవీన్, పద్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

టేకుమట్ల: పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని వెంకట్రావుపల్లి (బి) గ్రామ సర్పంచ్ ఏకు మల్లేష్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సిబ్బంది వాసాల మొండయ్య, ఏకు రాజ్‌లాల్, పాల్గొన్నారు.



బ్లీచింగ్ పౌడర్ చల్లుతున్న సిబ్బంది

సంస్థ అభివృద్ధికి కృషి చేయాలి

సింగరేణి భూపాలపల్లి ఏరియా జీఎం కొండయ్య



మాట్లాడుతున్న జీఎం కొండయ్య

కోల్‌బెల్ట్: సింగరేణి సంస్థ అభివృద్ధికి నూతనంగా విధుల్లో చేరిన ఉద్యోగులు కృషి చేయాలని భూపాలపల్లి ఏరియా జీఎం పి కొండయ్య సూచించారు. భూపాలపల్లి పట్టణంలోని గనుల వృత్తి శిక్షణ కేంద్రంలో సోమవారం నూతనంగా విధుల్లో చేరిన జేఎంఈటీలకు శిక్షణ తరగతుల కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి జీఎం కొండయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎస్‌ఓటూ జీఎం పద్మనాభరెడ్డి, పర్సనల్ మేనేజర్ డాక్టర్ రాజేంద్రకుమార్, వీటీసీ మేనేజర్ గోపాల్‌సింగ్, బందెల చందర్‌రావు, గాదె పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

వేతన ఒప్పందం అమలు కోసం పోరాటాలు

కోల్‌బెల్ట్: గని కార్మికుల 10వ వేతన ఒప్పందాన్ని అమలు చేయని పక్షంలో ఆందోళన, పోరాట కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) భూపాలపల్లి బ్రాంచి అధ్యక్ష, కార్యదర్శులు మోత్కూరి రాజయ్య, కంపేటి రాజయ్య వెల్లడించారు. పట్టణంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కోల్‌ఇండియా యాజమాన్యం 10వ వేతన ఒప్పందాన్ని అమలు చేసే విషయంలో అనేక షరతులు, డిమాండ్లను పెట్టిందన్నారు. ఈ నెల 29, 30 తేదీల్లో జాతీయ సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా పోరాటాలకు పిలుపు ఇవ్వటం జరుగుతుందని వారు హెచ్చరించారు. సమావేశంలో నాయకులు వంగాల రామస్వామి, ఉండేటి రామస్వామి, రమేష్, రాములు, మజారుద్దీన్ పాల్గొన్నారు.

మహిళలకు చీరల పంపిణీ

భూపాలపల్లి రూరల్: గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని పట్టణంలోని సుభాష్‌కాలనీలోని ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో సోమవారం బాదావత్ రాంబాబు, పద్మ దంపతులు 31 మంది మహిళలకు చీరెలు అందజేశారు. బండి రాజనర్సు, గౌరు ఆదిరెడ్డి, మద్దెల సదానందం, కెంచ రాము, లక్ష్మణ్, గోవింద్, రాజేశం, సదానందం,కుమార్ పాల్గొన్నారు.

ఇందిరాభవన్‌లో ..
స్థానిక ఇందిరా భవన్‌లో ఎన్‌ఎస్‌యూఐ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 4వ రోజు పూజలు ఘనంగా జరిగాయి. కాంగ్రెస్ నాయకులు, చల్లూరి సమ్మయ్య, జనార్దన్, పూలమ్మ, తిరుపతమ్మ, రమేష్‌లు పాల్గొని పూజలు నిర్వహించారు. కమిటీ సభ్యులుకర్ణాకర్, శ్రీకాంత్, మహేష్, సురేష్, తిరుపతిలు పాల్గొన్నారు.

టీఎస్ఈఈయూ–327దే విజయం

సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రామకృష్ణ



సమావేశంలో మాట్లాడుతున్న నేతలు

గణపురం: విద్యుత్ రంగ సంస్థలో జరుగుతున్న గుర్తింపు సంఘం ఎన్నికల్లో మిత్ర పక్షాల మద్దతుతో టీఎస్ఈఈయూ–327 సంఘం విజయం సాధించడం ఖాయమని ఆ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రామకృష్ణ అన్నారు. సోమవారం కేటీపీపీలో ఐక్య కూటమి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గా అశోక్, టీఎస్‌పీకేఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాంబాబు, కేటీపీపీ రీజినల్ ప్రెసిడెంట్ పిన్నింటి మాధవరావు, నేతలు సదానందం, తిరుమల్ రెడ్డి, బుచ్చి రెడ్డి, కుమారస్వామి, ఉమాదేవి పాల్గొన్నారు.

ఇన్‌స్ట్రక్టర్ పోస్టులు భర్తీ చేయాలి

కోల్‌బెల్ట్: భూపాలపల్లి ఏరియాలోని గనుల వృత్తి శిక్షణ కేంద్రంలో ఇన్‌స్ట్రక్టర్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి మోటపలుకుల రమేష్ డిమాండ్ చేశారు. పట్టణంలోని కామ్రేడ్ కొండయ్య భవనంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థలో పని చేస్తున్న ఉద్యోగులకు పని విధానంతో పాటు రక్షణ చర్యలపై తరగతులు నిర్వహించటం కోసం ప్రతి ఏరియాలో ఎంవీటీసీలను నిర్వహించటం జరుగుతుందన్నారు. కాగా భూపాలపల్లి ఏరియాలో ఐఈడీ ప్రకారం ఇన్‌స్ట్రక్టర్లు లేనందున ఉద్యోగులకు సరైన శిక్షణ అందటం లేదన్నారు. ఇప్పటికైనా నియామకం కోసం చర్యలు తీసుకోవాలని రమేష్ కోరారు. సమావేశంలో నాయకులు అప్పం రాములు, సికిందర్ సింగ్, సుబ్బారావు, శ్రీనివాస్, భూమయ్య, రాజ్‌మహ్మద్, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

డాక్టర్ చల్లా మధుసూదన్, జిల్లా ఉప వైద్యాధికారి

అంశం: మీజిల్స్, రుబెల్లా టీకాలు



చిట్యాల:

ప్రశ్న: మీ పరిధిలో ఎన్ని మండలాలు, ఎన్ని పీహెచ్‌సీలు ఉన్నాయి?

జవాబు: జిల్లాలోని 11 మండలాలు, 12 ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మా పరిధిలో ఉన్నాయి.

ప్రశ్న: ఎంఆర్ టీకాల టార్గెట్ ఏమైనా ఉందా?

జవాబు: 11 మండలాలలో 91 వేల మంది పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్ వేయాలనే టార్గెట్ ఉంది. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఇప్పటి వరకు 70 వేల మందికి పైగా టీకాలు వేశాం.

ప్రశ్న: సిబ్బంది ఎంత మంది ఉన్నారు?

జవాబు: ఎంఆర్ టీకాలు వేసేందుకు 162 మంది సిబ్బంది, వారికి సహాయకులుగా 400 మంది ఏఎన్‌ఎం, అంగన్‌వాడీ, ఆశాకార్యకర్తలు పని చేస్తున్నారు.

ప్రశ్న: ఎప్పటి వరకు టీకాలు వేయించుకోవచ్చు?

జవాబు: ఈ నెల 31లోపు ఇచ్చిన టార్గెట్‌ను పూర్తి చేయాలనే ప్రణాళికతో పని చేస్తున్నాం. ఇంకా టీకాలు వేసుకోని పిల్లలు ఉంటే మరో పది రోజుల వరకు కూడా వేయడం జరుగుతుంది.

ప్రశ్న: స్వచ్ఛంద సంస్థల సహకారం ఉందా?

జవాబు: లయన్స్‌క్లబ్, స్వచ్ఛంద సంస్థలు, మీడియా సహకారం చాలా ఉంది. గ్రామాలలో ప్రచారం చేస్తూ ఎంఆర్ టీకాల కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్నారు.

స్టెతస్కోప్‌లో శబ్దం పెద్దగా వినిపించడానికి కారణం?



డా. శెట్టెం ఆంజనేయులు
సబ్జెక్టు నిపుణులు

జనరల్ స్టడీస్
ఫిజిక్స్
ప్రత్యేకం



మాదిరి ప్రశ్నలు

1. ఆల్‌ఫ్రెడ్ నోబెల్ కింది వాటిలో ఏ ఆవిష్కరణలో భాగస్వామి?
   1) కాస్మిక్ కిరణాలు 2) డైనమైట్
   3) డైనమో 4) పెన్సిలిన్
2. భూ స్థిరమైన ఉపగ్రహ పరిభ్రమణ కాలం ఎంత?
   1) 365 రోజులు 2) 30 రోజులు
   3) ఒక రోజు 4) 12 గంటలు
3. 'గ్రీన్ హౌస్ ప్రభావం' ఏర్పడటానికి కారణం?
   1) కింది వాతావరణం చల్లబడటం
   2) ఉపరితల వాతావరణం వేడెక్కడం
   3) ఉపరితల వాతావరణం చల్లబడటం
   4) కింది వాతావరణం వేడెక్కడం
4. జడత్వం ఏ భౌతికరాశి ధర్మం?
   1) బలం 2) గాఢత
   3) ద్రవ్యరాశి 4) ఘనపరిమాణం
5. కణాల వ్యవస్థపై బాహ్య బలాలు పనిచేయకపోతే, ఆ వ్యవస్థ ద్రవ్యరాశి కేంద్రం..?
   1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
   3) శూన్యంగా ఉంటుంది
   4) స్థిరంగా ఉంటుంది
6. కంప్యూటర్లలోని సమాకలన(integrated circuit) వలయాల్లో ఉపయోగించే మూలకం ఏది?
   1) ఇనుము 2) మెగ్నీషియం
   3) అల్యూమినియం 4) సిలికాన్
7. 'దృశా తంతువులు' (Optical fiberes) కింది వాటిలో ఏ సూత్రంతో పనిచేస్తాయి?
   1) వక్రీభవనం
   2) సంపూర్ణాంతర పరావర్తనం
   3) వికిరణం 4) వివర్తనం
8. 'కాస్మాలజీ' దేనికి సంబంధించిన అధ్యయనం?
   1) చర్మ సౌందర్య సాధన ద్రవ్యాలు
   2) విశ్వం 3) నేరం
   4) రాత ప్రతులు
9. ఘర్షణ..?
   1) గతి త్వరణాన్ని పెంచుతుంది
   2) కదిలే సమూహాన్ని పూర్తిగా ఆపుతుంది
   3) గతి వేగాన్ని తగ్గిస్తుంది
   4) గతిపై ఎలాంటి ప్రభావం చూపదు
10. ఒక ఖగోళ శాస్త్రవేత్త చంద్రుడిపై నుంచి ఆకాశాన్ని చూస్తే అది ఏ రంగులో కనిపిస్తుంది?
   1) ఎరుపు 2) నలుపు
   3) నీలం 4) తెలుపు
11. 'డయోడ్'(Diode) ఉపయోగం ఏమిటి?
   1) ధన ఆవేశాన్ని రుణావేశంగా మారుస్తుంది
   2) విద్యుద్విశ్లేణకు (Electrolysis)
   3) ఏకాంతర విద్యుత్‌ను (AC)ను ఏకముఖ విద్యుత్‌గా (DC) మారుస్తుంది
   4) విద్యుత్ ఉత్పత్తి చేయడానికి
12. 'న్యూక్లియర్ బాంబ్'లో ట్రిగ్గర్‌గా ఉపయోగించేది ఏది?
   1) క్రిట్రాన్ 2) MOSFET
   3) ఘనస్థితి రిలే 4) సొలినాయిడ్
13. వజ్రం దేని రూపాంతరం?
   1) సిలికాన్ 2) కార్బన్
   3) హైడ్రోజన్ 4) సోడియం
14. శిలలు, ఖనిజాల్లో ఎక్కువ భాగం ఉండే మూలకం ఏది?
   1) ఇనుము 2) కార్బన్
   3) సిలికాన్ 4) సోడియం
15. కండరాల నొప్పులు, పక్షవాతం వ్యాధుల చికిత్సలో ఉపయోగించే వికిరణం?
   1) అతినీలలోహిత కిరణాలు
   2) మైక్రో తరంగాలు
   3) పరారుణ వికిరణం
   4) రేడియో పౌనఃపున్య వికిరణాలు
16. డయాలిసిస్, రక్త మార్పిడికి ఉపయోగించే నాళికలను ఏ పదార్థంతో చేస్తారు?
   1) పాలి ఇథిలిన్ 2) పాలి సిలికాన్
   3) పాలి వినైల్ క్లోరైడ్
   4) పాలి బ్యుటెన్
17. 'గన్ కాటన్'గా పిలిచే శక్తిమంతమైన విస్ఫోటనకారి ఏది?
   1) పొటాషియం క్లోరైడ్
   2) సెల్యూలోజ్ నైట్రేట్
   3) పొటాషియం నైట్రేట్
   4) సెల్యూలోజ్ అసిటేట్
18. బావి నుంచి నీటి బకెట్‌ను తీస్తున్నప్పుడు, బకెట్ గురించి ఏం అనుకుంటాం?
   1) నీటి పై భాగంలో బకెట్ తేలికగా ఉన్నట్లు
   2) నీటి పై భాగంలో బకెట్ బరువుగా ఉన్నట్లు
   3) నీటి నుంచి బయటకు వస్తున్నప్పుడు సాంద్రత తగ్గినట్లు
   4) నీటి నుంచి బయటకు వస్తున్నప్పుడు ద్రవ్యరాశి పెరిగినట్లు
19. 'గాలిలో ఎగురుతున్న పక్షి' న్యూటన్ ఎన్నో సూత్రానికి ఉదాహరణ?
   1) 1 2) 2 3) 3 4) 2, 3
20. ఆటోమొబైల్స్‌లో హైడ్రాలిక్ బ్రేక్‌లు వేసే విధానం దేని ప్రత్యక్ష అనువర్తనం?
   1) బెర్నౌలీ సిద్ధాతం
   2) టోరిసెల్లియన్ సిద్ధాంతం
   3) పాస్కల్ సూత్రం
   4) ఆర్కిమెడిస్ సూత్రం
21. సోనోగ్రఫీలో ఉపయోగించే తరంగాలు?
   1) మైక్రో తరంగాలు
   2) పరారుణ తరంగాలు
   3) శబ్ద తరంగాలు
   4) అతిధ్వని తరంగాలు
22. డాక్టర్ స్టెతస్కోప్‌లో శబ్దం పెద్దగా వినిపించడానికి కారణం?
   1) అనునాద శబ్దం
   2) సంపోషక వ్యతికరణం
   3) తరంగాల అధ్యారోపణ సిద్ధాంతం
   4) శబ్ద పరావర్తనం
23. ఎరుపు గాజు పలక నుంచి ఒక పుస్తకం అట్టను చూసినప్పుడు అది ఎరుపుగా కనిపిస్తే, వాస్తవానికి దాని రంగు?
   1) ఎరుపు 2) తెలుపు
   3) ఆకుపచ్చ 4) ఎరుపు లేదా తెలుపు
24. రేడియో ద్వారా మనం వింటున్న తరంగాలు ఏవి?
   1) అనుదైర్ఘ్య తరంగాలు
   2) తిర్యక్ తరంగాలు 3) స్థిర తరంగాలు
   4) అనుదైర్ఘ్య, పురోగామి తరంగాలు

సమాధానాలు

1) 2	2) 3	3) 4	4) 3	5) 4
6) 4	7) 2	8) 2	9) 3	10) 2
11) 3	12) 1	13) 2	14) 3	15) 3
16) 2	17) 2	18) 2	19) 3	20) 3
21) 4	22) 4	23) 4	24) 4	

Use Euclid's division algorithm to find..



కట్టా కవిత,
స్కూల్ అసిస్టెంట్,
కోదండాపూర్, మహబూబ్‌నగర్.

పదో తరగతి
మ్యాథమెటిక్స్ (ఇం.మీ.)
ప్రత్యేకం

Real Numbers

Euclid's Division Lemma

Let 'a' and 'b' any two positive integers. Then there exist two unique whole numbers q, r such that

a = bq + r, o ≤ r ≤ b

Here 'a' is called the dividend, b is called the divisor, q is called the quotient, r is called the remainder.

Alternatively

Dividend = Divisor × Quotient + Remainder

1. Use Euclid's division algorithm to find the HCF of 135, 225.

Sol: Given numbers are 135, 225.

Start with the larger integer, that is 225.

Apply the division lemma to 225, 135, 225 = 135 × 1 + 90

Since the remainder 90 ≠ 0, we apply the division lemma to 135 and 90, to get 135 = 90 × 1 + 45

We consider the new divisor 90, the new remainder 45, apply the division lemma to get 90 = 45 × 2 + 0

The remainder has now become zero, so our procedure stops.

Since the divisor at this stage is 45.

∴ The HCF of 225, 135 is 45.

2. Use Euclid's division lemma to show that the square of any positive integer is of the form 3m or 3m+1 for some integer m.

Sol: Let 'a' be any positive integer. We apply the division lemma with a, b= 3

Since o ≤ r < 3, the possible remainders are 0, 1, 2. i.e. 'a' can be 3p or 3p+1 or 3p+2, where 'p' is the quotient. Now$(3p)^2 = 9p^2 = 3(3p^2)$

Which can be written in the form 3m

Again $(3p+1)^2 = 9p^2 + 6p+1 = 3(3p^2+2p)+1$

Which can be written in the form 3m+1.

Lastly $(3p+2)^2 = 9p^2 + 12p + 4$

$= (9p^2 + 12p + 3) + 1$

$= 3(3p^2 + 4p + 1) + 1$

Which can be written in the form 3m+1.

∴ The square of any positive integer is either of the form 3m or 3m+1 for some integer m.

Model Problems

- Use Euclid's division algorithm to find the HCF of 1651, 2032.
- Show that any positive odd integer is of the form 4q+1 or 4q+3, where q is some integer.
- Use Euclid's division lemma to show that the cube of any positive integer is of the form 9m, 9m+1 or 9m+8.
- Using Euclid's division algorithm find whether the pair of numbers 847, 2160 are coprime or not.

The Fundamental Theorem of Arithmetic

Every composite number can be expressed (Factored) as a product of primes, this factorization is unique, apart from the order in which the prime factors occur.

In general, given a composite number x, we factorize it as $x = p_1p_2...p_n$, where $p_1, p_2, ... p_n$ are primes and written in ascending order. i.e. $p_1 \le p_2 \le ... \le p_n$

Ex: 156 = 2 × 2 × 3 × 13

$= 2^2 \times 3^1 \times 13^1$

3825 = 3 × 3 × 5 × 5 × 17

$= 3^2 \times 5^2 \times 17$

1. Express each of the following number as a product of its prime factors.
   i) 5005 ii) 7429 *(Communication)*

Sol: i) 5005 = 5 × 7 × 11 × 13

ii) 7429 = 17 × 19 × 23

2. Check whether 6^n can end with the digit '0' for any natural numbers n. *(Reasoning proof)*

Sol: n is any natural number.

If n = 1, then $6^n = 6^1 = 6$


If n = 2, then $6^n = 6^2 = 36$

If n = 3, then $6^n = 6^3 = 216$ ....

From the above, we can say that 6^n can be end with 6 only.

∴ For any natural number n, 6n cannot end with the digit '0'.

3. Find the value of x, y, z in the given factor tree



(Visualization & Representation)

Sol: From the factor tree.

z = 5 × 7 = 35

y = 2 × z = 2 × 35 = 70

x = 2 × y = 2 × 70 = 140.

మంగళవారం | ఆగస్టు | 29 | 2017 సాక్షి

How many persons live between..



Y. Arunveera Kumar
Subject Expert
IACE, Nellore

MODEL QUESTIONS

Directions (Q.No.1-5): Study the following information carefully and answer the questions given below:

Seven persons namely P, Q, R, S, T, U and V are planning to go for vacation in different months i.e. July, May, August, September, June, February and December, but not necessarily in the same order also each of them want to see different-different temples of India i.e. Akshardham, Somnath temple, Shiridi temple, Trimbakeshwar temple, Konark Sun temple, Kapaleeshwarar temple and Simhachalam temple, but not necessarily in the same order. All persons are arranged in an order from top to bottom.

There are two persons sit between the person who wants to see Konark Sun temple and the one who is immediate above the one, who is planning to go on December. The person, who is planning to go on December, is not immediate above the person, who is planning to go on May. Four persons sit between R and S. Neither V nor T is planning to go on December and May. The person who wants to see Somnath temple is planning to go on June. The person, who wants to see Kapaleeshwarar temple is is above the person, who wants to see Trimbakeshwar temple (but not immediate above). Q sits below R and one person sits between Q and U. Only One person sits between the person, who wants to see Akshardham and the person, who wants to see Konark Sun temple, who is planning to go on July. There are three person sit between the one who is planning to go on June and V. The person, who wants to see Shiridi temple is planning to go on May and sits immediate above the person, who wants to see Konark Sun temple. U wants to see Kapaleeshwarar temple and he is not planning to go on August and September. V is planning to go on September and he does not want to see Akshardham. Two persons sit between U and T. T does not want to see that location, which is immediate below the person, who is planning to go on July.

1. How many persons are between the person, who is planning to go on July and the person, who wants to see Trimbakeshwar temple?
a) Five b) Four c) Two
d) None e) Three

2. Who among the following persons is immediate above the person, who wants to see Akshardham?
a) T b) R c) S
d) Q e) None of these



BANK
POs, Clerks
Special
Reasoning

3. Which of the following location P wants to see?
a) Akshardham
b) Kapaleeshwarar temple
c) Konark Sun temple
d) Trimbakeshwar temple
e) None of these

4. Four of the following five are alike in a certain way and hence they form a group. Which one of the following does not belong to that group?
a) Trimbakeshwar temple
b) June c) U d) T
e) Shiridi temple

5. The person, who wants to see Simhachalam temple, is planning to go on which of the following month?
a) August b) February
c) July d) September
e) None of these

Directions (Q.No. 6 - 7): In each group of questions below are three/four/ five set of statements followed by two conclusions. You have to choose the correct set of statements that does logically satisfies given conclusions separately. Assume the given statements to be true even if they seem to be at variance from commonly known facts.

6. ***Statements:***
1: No L is B. No B is a C. Some C are P.
2: All L are B. All B are C. No C is P.
3: All L are B. No B is a C. Some C are P.
4: All L are B. No B is a C. No C is P.
5: All L are B. All B are C. Some C are P.
Conclusions:
I: No L is a C II: Some P is C.
a) Only Statements 1 and statement 2
b) Only Statement 2
c) Only Statement 3
d) Only Statement 4
e) Only Statement 5

7. ***Statements:***
1: All Debug are copy. All copies are Bugs. No copy is Virus. No Virus is computer.
2: Some Debugs are copy. All copies are Bugs. Some copies are Virus. All Viruses are computer.
3: All Debugs are copy. All copies are Bugs. No copy is computer. All Viruses are Bugs
4: All Debugs are copy. All copies are Bugs. No Virus is copy. Some Viruses are Computers
5: Some Debugs are copy. All copies are Bugs. No copy is Computer. Some Viruses are Computers.
Conclusions:
I: Some Viruses are Debug is a possibility.
II: Some Bugs are not Computers
a) Only Statements 1 and statement 2
b) Only Statements 2 and statement 3
c) Only Statements 3 and statement 5
d) Only Statements 4 and statement 5
e) Only Statement 5

Directions (Q.No. 8-10): In the questions below are given some conclusions followed by five set of statements. You have to choose the correct set of statements that logically satisfies given conclusions definitely. Assume the given statements to be true even if they seem to be at variance from commonly known facts.

8. ***Conclusions:***
I: Some T is R. II: Some U is P.
Statements:
a) Some Q is P. All Q is R. No S is Q. All S is T. Some S is U.
b) Some R is P. All R is Q. No S is R. Some S is T. All T is U.
c) All S is Q. Some P is S. No S is R. Some R is T. All T is U.
d) All U is Q. All P is U. No U is R. Some R is S. All S is T.
e) None of these.

9. ***Conclusions:***
All F are G. Some C is Q
Statements:
a) All F is R. Some G is Q. All R is G. All Q is C. No Q is S.
b) All F is R. Some G is C. No R is G. Some Q is G. All Q is S.
c) All F is E. Some G is Q. All E is G. All S is Q. No C is G.
d) Some S is F. All G is E. No F is C. All E is F. Some Q is C.
e) None of these.

10. ***Conclusions:***
I: Some B is E. II: No E is F.
Statements:
a) All B is D. Some A is C. All C is D. No D is E. All B is F.
b) Some A is F. All F is C. No C is D. Some B is C. All E is B.
c) All F is C. Some A is E. All E is B. No D is B. Some D is F.
d) Some A is D. All D is F. No F is E. Some E is C. All C is B.
e) None of these.

Directions (Q.No.11-15): Study the following information carefully and answer the below questions.

Eight persons A, B, C, D, E, F, G and H live in an 8 storeyed building. They have different professions engineer, lawyer, teacher, doctor, chef, banker, businessman and manager not necessarily in the same order. The floors are numbered 1-8 from bottom to top.

The banker lives just above B who lives at a gap of 4 floors from the manager. Not more than 2 persons live above the manager.

G lives 2 floors below the manager's floor. G and the doctor live at a gap of 3 floors. F lives at a gap of 2 floors from the doctor. E is the engineer and lives just below C. A lives 3 floors above D. The businessman lives just above the lawyer who lives at a gap of one floor from the teacher. B is not the teacher and D is not the lawyer.

11. On which of the following floors does the engineer live?
a) Floor 7 b) Floor 6 c) Floor 3
d) Floor 2 e) Floor 1

12. Who among the following is the chef?
a) D b) B c) A
d) C e) H

13. How many persons live between H and the Lawyer?
a) One b) Two c) Three
d) Four e) More than four

14. Who among the following lives just above the doctor?
a) Teacher b) Manager
c) Chef d) Engineer
e) Nobody, he lives on the top floor

15. What is the profession of the person who lives on floor 6?
a) Engineer b) Manager
c) Businessman
d) Lawyer e) Chef

Key with Solutions


(1-5)

Person	Month	Temple
R	May	Shiridi temple
T	July	Konark Sun Temple
Q	June	Somnath temple
P	August	Akshardham
U	February	Kapaleeshwarar Temple
S	December	Simhachalam Temple
V	September	Trimbakeshwar temple


1) b 2) d 3) a 4) d 5) e

(6-10)


6) c;
From statement 3,




7) c;
From statement 3,




From statement 5,




8) d;



9) a;



10) d;



(11-15)

8	H	Manager
7	A	Teacher
6	G	Businessman
5	F	Lawyer
4	D	Banker
3	B	Chef
2	C	Doctor
1	E	Engineer

11) e 12) b 13) b 14) c 15) c


కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి






దారి కనుక్కోండి

మధ్యలో ఉన్న తాళంచెవితో ఒక డోర్ ఓపెన్ చేసుకుని బయటికి వచ్చే మార్గం కనుక్కోండి. తాళంచెవితో ఒక డోర్ మాత్రమే ఓపెన్ అవుతుంది.



నాన్నా చెప్పవా?

కైపర్ మండలాన్ని ఎప్పుడు కనుగొన్నారు?



సౌరమండలంలో సూర్యుడి నుంచి 1200 కోట్ల కిలోమీటర్ల నుంచి 1500 కోట్ల కిలోమీటర్ల దాకా (300 కోట్ల కి.మీ.ల దూరం) విస్తరించి ఉన్న ప్రాంతాన్ని కైపర్ వృండలం (కైపర్ బెల్ట్) అని అంటారు. సౌరమండలపు అంతిమ సరిహద్దు ప్రాంతంగా భావించబడుతున్న ఈ మండలంలో లెక్కలేనన్ని ఖగోళ పదార్థాలు ఉండటమే గాక, అవి కూడా గ్రహాలలాగే సూర్యుని చుట్టూ పరిభ్రమిస్తున్నాయి. 1930లో ప్లూటోని కనుగొన్నాక, దానికి అవతల కూడా అనేక ఖగోళ శకలాలతోను, నక్షత్ర ధూళితోనూ నిండిన ప్రదేశం ఒకటి ఉండి ఉండవచ్చునని శాస్త్రజ్ఞులు భావించసాగారు. అయితే దీనికి సరైన ఆధారమేమీ లభించకపోవడంతో కొన్ని దశాబ్దాలదాకా ఇది కేవలం ఊహలకే పరిమితమైపోయింది. 1992లో తొలిసారిగా క్లైపర్ బెల్ట్‌లో 150మైళ్ల వ్యాసంతో ఉండే ఖగోళ రాశి కనిపించింది. ఆ తరువాత అతి తక్కువ కాలంలోనే దాదాపు అదే సైజులో ఉండే మరెన్నో ఖగోళ రాశులను కనుగొన్నారు. దాంతో కైపర్‌బెల్ట్ అనేది వాస్తవమే అని తేలింది. 2002లో ఈ మండలంలో కనిపించిన 'క్వవార్' ఖగోళ రాశి దాదాపు ప్లూటోలో సగం వ్యాసంతో (1300కి.మీ.లు) ఉంటూ, దాని నుంచి 100 కోట్లకి.మీ.ల దూరంలో ఉండటం విశేషం. ఆస్టరాయిడ్ మండలంలోలాగానే కైపర్ మండలంలోనూ కోట్లాది ఖగోళ శకలాలు ఉన్నప్పటికీ, అవి చిన్నగాను, భూమి నుంచి చాలా దూరంగాను ఉన్నందువల్ల, ఇప్పటిదాకా కేవలం 500కుపైగా శకలాల గురించి మాత్రమే శాస్త్రజ్ఞులు సమాచారాన్ని సేకరించగలిగారు. అన్నట్లు ప్లూటో కూడా ఈ మండలంలోని ఖగోళ పదార్థమే.

తెలుసా!

భూమి నుంచి చంద్రునికి దారి ఉంటే..
కారులో 100కి.మీ వేగంతో వెళితే
6 నెలల్లోగా చేరుకోవచ్చు.



గుర్తించండి


కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి

moth
palm
nail
raft
bridge
tongue
booties
feather

y	u	r	k	v	h	t	x	n
u	b	f	l	a	g	i	t	e
e	r	y	m	s	t	m	i	b
u	e	n	o	e	m	r	p	b
g	h	n	t	i	i	a	a	r
n	t	b	h	t	n	f	l	i
o	a	k	l	o	a	t	m	d
t	e	e	e	o	i	x	z	g
d	f	i	v	b	l	x	j	e

నీడను గుర్తించండి

పక్కన ఇచ్చిన 5 నీడల్లో రంగులలో ఉన్న డైనోసార్ నీడ ఏదో గుర్తించండి




కనుక్కోండి

పక్కన ఉన్న బొమ్మల్లో రెండు బొమ్మలు ఒకేలా ఉన్నాయి. అవేమిటో కనుక్కోండి.



కింద ఇచ్చిన ఎలుగుబంటి బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



రంగులు వేయండి



సెప్టెంబర్ 1 నుంచి 'సాక్షి' ఎడ్జ్ స్పోకెన్ ఇంగ్లిష్ శిక్షణ

SAKSHI edge

హన్మకొండ చౌరస్తా: ప్రపంచవ్యాప్తంగా రెండు బిలియన్ల మంది మాట్లాడే భాష ఇంగ్లిష్. అంతర్జాతీయంగా 53 దేశాల్లో అధికారిక భాష ఇంగ్లిష్. నేటి టెక్నాలజీ యుగంలో.. మన దైనందిన జీవితానికి అత్యవసరమైన ఇంటర్నెట్ భాష కూడా ఇంగ్లిష్! అంతేకాదు సైన్స్, మ్యాథ్స్, కంప్యూటర్స్, ఏవియేషన్, టూరిజం, మెడిసిన్.. ఇలా ఏ సబ్జెక్టు నేర్చుకోవాలన్నా...ఏ రంగంలో అవకాశాలు అందుకోవాలన్నా... కెరీర్‌లో ఉన్నత స్థాయికి ఎదగాలన్నా... ఇంగ్లిష్‌లో గలగలా మాట్లాడగల గడం తప్పనిసరి. ఇంతటి ప్రాధాన్యం కలిగిన అంతర్జాతీయ భాష ఇం గ్లిష్‌లో మీరు ఎలాంటి బెరుకు లేకుండా ఆత్మవిశ్వాసంతో మాట్లాడేలా శిక్షణ ఇచ్చేందుకు 'సాక్షి' ఎడ్జ్ ముందుకు వచ్చింది. స్పోకెన్ ఇంగ్లిష్ శిక్షణలో విశేష అనుభవమున్న 'సాక్షి' ఎడ్జ్ నిపుణుల వినూత్న బోధన ద్వారా తక్కువ సమయంలోనే మీరు భాషపై పట్టుసాధించొచ్చు. 'సాక్షి' ఎడ్జ్ స్పోకెన్ ఇంగ్లిష్ కోర్సులో భాగంగా... స్పీకింగ్, లిజనింగ్ స్కిల్స్, ఉచ్చారణ, మాట్లాడడంలో దొర్లే తప్పులను సరిదిద్దడంతోపాటు గ్రామ ర్‌పైనా అవగాహన కలిగిస్తారు. ప్రత్యేకంగా రూపొందించిన కోర్సు మెటీ రియల్‌ను సైతం అందిస్తారు. కోర్సు విజయవంతంగా పూర్తిచేసిన వారి కి సర్టిఫికెట్లు కూడా అందజేస్తారు.

కోర్సు కొత్త బ్యాచ్ ప్రారంభ తేదీ : 01-09-2017
వేళలు : సాయంత్రం 5-00 గం॥ల నుంచి 7-00 గం॥ల వరకు
కోర్సు ఫీజు : రూ. 3,900
వివరాలకు ఫోన్ నంబర్ : 96035 33300, 95055 14424 ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకూ)లో లేదా sakshiedge@gmail.comకు మెయిల్ చేయొచ్చు.

Classes at : SHINE HIGH SCHOOL,
Near Life Line Hospital,, Old Bus Depot Road,
Ramnagar, Hanamkonda.

Registration at : SAKSHI CITY OFFICE,
Advocates Colony-1,
Near S.R. Womens Degree College, Hanamkonda.

'సాక్షి' మైత్రి మహిళా ఆధ్వర్యంలో టైలరింగ్ కోర్సులో శిక్షణ

సాక్షి మైత్రి మహిళ

హన్మకొండ చౌరస్తా: 'సాక్షి' మైత్రి మహిళా ఆధ్వర్యంలో ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 27వ తేదీ వరకు టైలరింగ్ కోర్సులో శిక్షణ ఇవ్వనున్నారు. శిక్షణ ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఉంటుంది. ఆసక్తి గల మహిళలు ఈనెల 30వ తేదీ వరకు ఉదయం 10 నుంచి సాయంత్రం 6 గంటల వరకు పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. హన్మకొండ పోలీస్‌స్టేషన్ పక్కనే ఉన్న శ్రీశైలి బ్యూటీపార్లర్‌లో రూ.2,000 చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. వివరాలకు 95055 14424 ఫోన్ నంబర్‌లో సంప్రదించవచ్చు. శిక్షణ అనంతరం సర్టిఫికెట్లు అందజేస్తారు. నెల రోజులపాటు శిక్షణ కొనసాగుతుంది. మెథడ్ ఆఫ్ కటింగ్, మెథడ్ ఆఫ్ స్టిచ్చింగ్, బేబీ ఫ్రాక్స్, డ్రెస్ పెటికోట్స్, సారీ పెటికోట్స్, స్మాల్ అంబెల్ల టాప్, ఫిష్ అంబెల్ల టాప్, సెమీ గౌన్ టాప్, సెమీ-ఫుల్ పటియాల, బెల్లి ఫ్రాక్ లాప్, రౌండ్ నెక్ బ్లౌజ్, స్క్వేనెడ్ బ్లౌజ్, హై నెక్ బ్లౌజ్, బ్యాక్ ఓపెన్ బ్లౌజ్, కాలర్ నెక్ బ్లౌజ్, ప్యాచ్ వర్క్ బ్లౌజ్, బోట్ నెక్ బ్లౌజ్, ప్రిన్సెస్ కట్ బ్లౌజ్‌లలో శిక్షణ ఉంటుంది.

బాధితుల సమస్యలపై దృష్టి సారించండి

ఎస్పీ ఆర్.భాస్కరన్


ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎస్పీ భాస్కరన్

భూపాలపల్లి: వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల సమస్యలపై పోలీస్ అధికారులు దృష్టిసారించి తగు న్యాయం చేయాలని ఎస్పీ ఆర్.భాస్కరన్ సూచించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజాదివస్ కార్యక్రమానికి జిల్లా పరిధిలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 26 మంది బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించిన ఎస్పీ వారి సమస్యలను ఓపికగా విని కొన్ని సమస్యలకు పరిష్కరించి మిగతా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పోలీసు అధికారులు బాధితులకు సకాలంలో న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. బాధితులు ఇచ్చిన ప్రతి ఫిర్యాదుపై జవాబుదారిగా ఉండి ప్రజల మన్ననలు పొందాలన్నారు. ప్రజాదివస్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదు పరిష్కారమయ్యేలా పోలీసులు అధికారులు పనిచేయాలన్నారు.

వినతులను సకాలంలో పరిష్కరించాలి

- డీఆర్వో మోహన్‌లాల్


వినతులను స్వీకరిస్తున్న డీఆర్వో

భూపాలపల్లి: ప్రజావాణిలో వచ్చిన వినతులు, ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి మోహన్‌లాల్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో వివిధ సమస్యలపై ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. గతంలో ప్రభుత్వం పంపిణీ చేసిన పంట భూములకు విద్యుత్ కనెక్షన్ లేదని, దీంతో పంటభూములకు నీరందడం లేదని, కరెంట్ సౌకర్యం కల్పించాలని గణపురం మండలం మైలారం గ్రామానికి చెందిన ఎస్సీ రైతులు వినతిపత్రం అందిచారు. గుడుంబా తయారీ మానేసిన తమకు ఏదైనా జీవనోపాధి కల్పించాలని మైలారం గ్రామానికి చెందిన భూక్య వెంకట్రాం, మంగపేట మండలం కమలాపూర్‌కు చెందిన పోతరాజు శ్రీనివాస్ దరఖాస్తులు సమర్పించారు. మహాముత్తారం మండలంలోని పెగడపల్లి గ్రామానికి చెందిన వావిళ్ల రమేష్, అతడి భార్య మృతిచెందడంతో వారి ఇద్దరు పిల్లలు అనాథలుగా ఉన్నారని, వారికి ప్రభుత్వం ఆర్థిక సాయం అందించడంతోపాటు ఉచిత విద్య అందించాలని స్వేరో నాయకులు డీఆర్‌ఓకు వినతిపత్రం అందించారు. గొర్రెలు, మేకలు మేపుకోవడానికి గతంలో కొనుగోలు చేసిన 52 ఎకరాల భూమిని కొందరు వ్యక్తులు అక్రమంగా ఆక్రమించుకొని దున్నుకోవడానికి ప్రయత్నిస్తున్నారని, తమ భూములను తమకు ఇప్పించాలని ములుగు మండలం రామచంద్రపురానికి చెందిన యాదవ కులస్తులు వినతిపత్రం అందించారు.

అపోలో హోం కేర్‌లో ఉద్యోగాలకు రేపు ఇంటర్వ్యూలు

కోల్‌బెల్ట్: హైదరాబాద్‌లోని అపోలో హోం కేర్‌లో హోం కేర్ నర్సు, నర్సింగ్ అసిస్టెంట్ ఉద్యోగాల కోసం ఆసక్తి కలిగిన నిరుద్యోగులు ఈ నెల 30న ఇంటర్వ్యూలకు హాజరుకావాలని జిల్లా ఉపాధి శాఖ అధికారి కే.దేవేందర్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్‌లోని అపోలో హోం కేర్‌లో హోం కేర్ నర్సుకు జీఎన్‌ఎం ఉత్తీర్ణత, వేతనం రూ.17,000, నర్సింగ్ అసిస్టెంట్‌కు ఏఎన్‌ఎం ఉత్తీర్ణత, వేతనం రూ.14,000 చెల్లించనున్నట్లు తెలిపారు. అర్హత కలిగిన నిరుద్యోగులు ఈ నెల 30న ఉదయం 11 గంటలకు భూపాలపల్లి పట్టణంలోని జిల్లా ఉపాధి కార్యాలయంలో నిర్వహించే ఇంటర్వ్యూలకు సర్టిఫికెట్లతో హాజరుకావాలని కోరారు. వివరాలకు 9515114408 నంబర్‌కు ఫోన్ చేయాలని కోరారు.

కేజీబీవీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చావ రవి



ధర్నాలో మాట్లాడుతున్న రవి

భూపాలపల్లి అర్బన్: కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాల్లో పని చేస్తున్న ఉపాధ్యాయ, ఉద్యోగులకు పదో పీఆర్సీ ప్రకారం వేతనాలు అమలు చేసి, వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేజీబీవీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ యూటీఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరెట్ ఎదుట ధర్నా చేపట్టారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన చావ రవి మాట్లాడుతూ.. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. కేవల నామమాత్రపు వేతనాలను చెల్లించడం దుర్మార్గమన్నారు. ఆరు నెలల ప్రసూతి సెలవులను, ఉచిత వైద్యం కోసం హెల్త్‌కార్డులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ధర్నాలో జిల్లాలోని 20 మండలాల కేజీబీవీల ఉద్యోగులు, యూటీఎఫ్ నాయకులు రాజారాం, తిరుపతి, లక్ష్మణ్, శ్యాంసుందర్, అర్జున్, సదయ్య, మధు, సునీత, లక్ష్మి, స్వరూప, శిరీష, పద్మ పాల్గొన్నారు.

గుర్తింపుపై గురి

రంగంలోకి రాజకీయ పార్టీలు

కోల్‌బెల్ట్(భూపాలపల్లి జిల్లా): ఆరు జిల్లాల్లో విస్తరించి ఉన్న సింగరేణి ఎన్నికలపై రాజకీయ పార్టీలు గురిపెట్టాయి. అక్టోబర్ 5న ఎన్నికల జరిపేందుకు కార్మిక మంత్రిత్వ శాఖ షెడ్యూల్ విడుదల చేసిన విషయం తెలిసిందే. టీఆర్ఎస్, కాంగ్రెస్, వామ పక్షాలు, టీడీపీ పార్టీల నాయకులు ఇప్పటికే సమీక్ష సమావేశాలు నిర్వహించారు. రాష్ట్రంలో టీఆర్ఎస్ అధికారంలో ఉండగా, సింగరేణి పరిశ్రమలో సైతం టీఆర్ఎస్ అనుబంధ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గుర్తింపు సంఘంగా కొనసాగుతోంది. 2012లో సింగరేణిలో జరిగిన గుర్తింపు సంఘం ఎన్నికల సందర్భంగా తెలంగాణ ఉద్యమం తుది దశకు చేరుకోవటం, తెలంగాణ సెంటిమెంట్ కలసి రావటంతో కార్మిక వర్గం ప్రాంతీయ సంఘమైన టీబీజీకేఎస్‌కు పట్టం కట్టారు. తదనంతరం 2014లో జరిగిన సార్వత్రిక ఎన్నికల సమయంలో జరిగిన ఎన్నికల్లో తెలంగాణ వాదం తోడు కావటం, ఆరు జిల్లాల్లో విస్తరించి ఉన్న సింగరేణి గనులలో పని చేస్తున్న 60 వేలకు పైగా కార్మిక కుటుంబాలు టీఆర్ఎస్ వైపే మొగ్గు చూపాయి. సింగరేణి వ్యాప్తంగా 11 ఏరియాలు ఉన్నాయి. వాటి పరిధిలో నాలుగు పార్లమెంట్, 11 అసెంబ్లీ స్థానాలున్నాయి. అందులో పినపాక నుంచి పాయం వెంకటేశ్వర్లు వైఎస్సార్ సీపీ నుంచి గెలిచి టీఆర్ఎస్‌లో చేరారు. దీంతో సింగరేణి గనుల ప్రాంతాల్లో టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు 10 మంది ఉన్నారు. సత్తుపల్లి నుంచి మాత్రం టీడీపీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈ క్రమంలో ఆయా పార్టీలు ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. టీఆర్ఎస్ గత ఆదివారం హైదరాబాద్‌లో సమావేశమై ఎంపీలకు ఏరియాల వారీగా బాధ్యతలు అప్పగించింది. 18న హైదరాబాద్‌లో టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ కుమార్‌రెడ్డి, మాజీ మంత్రి బలరాం నాయక్ తదితరులు సింగరేణిలో భవిష్యత్ కార్యాచరణపై సమీక్ష నిర్వహించారు.



ఎన్నికల రీజియన్ కో ఆర్డినేటర్ల ఎంపిక

సింగరేణి(కొత్తగూడెం): అక్టోబర్ 5 సింగరేణిలో జరగనున్న గుర్తింపు సంఘం ఎన్నికల నిర్వహణకు సింగరేణి యాజమాన్యం రీజియన్ కో ఆర్డినేటర్లను ఎంపిక చేసింది. కొత్తగూడెం రీజియన్ కో ఆర్డినేటర్‌గా కేవీ రమణమూర్తిని, రామగుండం రీజియన్ కో ఆర్డినేటర్‌గా విజయ్‌పాల్‌రెడ్డి, బెల్లంపల్లి రీజియన్ కో ఆర్డినేటర్‌గా రాఘవులును ఎంపిక చేసినట్లు డైరెక్టర్(పా, ఫైనాన్స్) జె పవిత్రన్ కుమార్ తెలిపారు. సోమవారం ఆయన వీడియో కాన్ఫరెన్స్‌లో సంస్థ వ్యాప్తంగా 11 ఏరియాల జీఎంలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎన్నికల నిర్వహణపై సలహాలు, సూచనలు చేశారు. కార్యక్రమంలో కొత్తగూడెం జీఎం కేవీ రమణమూర్తి, ఎస్‌వోటూ జీఎం శాలెంరాజు, ఏజీఎం పర్సనల్ సాల్మన్, పర్సనల్ ఆఫీసర్ సలీం, ఐటీ మేనేజర్ శేషశ్రీ తదితరులు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అధికారులు

రిజిస్టర్డ్ కార్మిక సంఘాలివే..

గోదావరిఖని(పెద్దపల్లి జిల్లా): సింగరేణిలో అక్టోబర్ 5న గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలో రిజిస్ట్రేషన్ అయిన కార్మిక సంఘాల నుంచి 2016 నవంబర్‌లో లీగల్ డాక్యుమెంట్లు, వార్షిక నివేదికలను రీజినల్ లేబర్ కమిషనర్ స్వీకరించారు. దాని ప్రకారం 17 కార్మిక సంఘాలను రిజిస్టర్డ్ కార్మిక సంఘాలుగా ప్రస్తుత సింగరేణి ఎన్నికల రిటర్నింగ్ అధికారి, డిప్యూటీ సీఎల్‌సీ శ్యాంసుందర్ గుర్తించారు. ఆ సంఘాలకే పోటీ చేసే అవకాశం ఉండడంతో సంఘాల నాయకులతోనే ఎన్నికలకు సంబంధించిన ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నారు.

ఐఎన్‌టీయూసీకి మూడు అనుబంధ సంఘాలు

ఐఎన్‌టీయూసీకి అనుబంధంగా సింగరేణిలో మూడు సంఘాలు పనిచేస్తున్నాయి. సింగరేణి కాలరీస్ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ (రి.నం : ఇ-755), సింగరేణి కోల్‌మైన్స్ లేబర్ యూనియన్ (రి.నం. : 2064), రాష్ట్రీయ కాలరీ మజ్దూర్ సంఘ్ (రి. నం.: 491)లకు రిజిస్ట్రేషన్ నంబర్లు వేర్వేరుగా ఉండడంతో మూడు సంఘాలకు ఎన్నికల్లో పోటీ చేసే అర్హత ఉంది.

సంఘాల వివరాలు ఇలా ఉన్నాయి.

- సింగరేణి కాలరీస్ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఐఎన్‌టీయూసీ-రిజిస్ట్రేషన్ నంబర్ : ఇ-755)
- సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ-రిజిస్ట్రేషన్ నంబర్: 7)
- సింగరేణి కోల్‌మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్‌టీయూసీ-రిజిస్ట్రేషన్ నంబర్ : 2064)
- తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (రిజిస్ట్రేషన్ నంబర్: ఇ-1714)
- గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం (ఐఎఫ్‌టీయూ-రిజిస్ట్రేషన్ నంబర్ : బి-921)
- సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ (టీఎన్‌టీయూసీ-రిజిస్ట్రేషన్ నంబర్ : ఇ-468)
- సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ-రిజిస్ట్రేషన్ నంబర్ : ఇ-171)
- సింగరేణి మైనర్స్ అండ్ ఇంజినీరింగ్ వర్కర్స్ యూనియన్ (హెచ్ఎంఎస్-రిజిస్ట్రేషన్ నంబర్ : ఇ-165)
- తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం (రిజిస్ట్రేషన్ నంబర్ : ఇ-1820)
- సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ (బీఎంఎస్-రిజిస్ట్రేషన్ నంబర్ : ఇ-121)
- ప్రజా తెలంగాణ సింగరేణి కార్మిక సంఘం (రిజిస్ట్రేషన్ నంబర్ : ఇ-1852)
- సింగరేణి గని కార్మిక సంఘం (రిజిస్ట్రేషన్ నంబర్ : ఎ-885)
- సింగరేణి కాలరీస్ ఫిల్లర్స్ అసోసియేషన్ (రిజిస్ట్రేషన్ నంబర్ : ఇ-1463)
- రాష్ట్రీయ కాలరీ మజ్దూర్ సంఘ్ (ఐఎన్‌టీయూసీ, రిజిస్ట్రేషన్ నంబర్ : 491)
- సింగరేణి ఐక్య గని కార్మిక సంఘం (ఏఐసీటీయూ, రిజిస్ట్రేషన్ నంబర్ : ఇ-1154)
- శ్రామికశక్తి గోదావరిలోయ బొగ్గుగని కార్మిక సంఘం (ఏఐఎఫ్‌టీయూ-రిజిస్ట్రేషన్ నంబర్ : ఇ-1109)
- తెలంగాణ యూనియన్ ఫర్ బహుజన ఎంప్లాయిస్ ఆఫ్ సింగరేణి (రిజిస్ట్రేషన్ నంబర్ : ఇ-2913)

ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటం

ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి సీతారామయ్య

శ్రీరాంపూర్(మంచిర్యాల జిల్లా): సింగరేణిలో బొగ్గు గనుల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఏఐటీయూసీ పోరాడుతుందని ఆ యూనియన్ ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య పేర్కొన్నారు. సోమవారం శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్సార్పీ-3 గని గేట్ మీటింగ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. గనులు ప్రైవేటీకరణ కాకుండా ఉండాలంటే గుర్తింపుసంఘం ఎన్నికల్లో ఏఐటీయూసీని గెలిపించాలని కార్మికులను కోరారు. తాడిచర్ల-1, 2 గనులను ప్రైవేటీకరించేందుకు ప్రభుత్వం, యాజమాన్యం, టీబీజీకేఎస్ యూనియన్‌లు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. టీబీజీకేఎస్, హెచ్ఎంఎస్ సంఘాలు గెలిస్తే తాడిచర్ల ఓసీలతో పాటు, అనిశెట్టిపల్లి, పునుకుడు చెలక, పెనగడప ఓసీలను ప్రైవేటీకరించడానికి ప్రభుత్వానికి సహకరిస్తాయని విమర్శించారు. శ్రీరాంపూర్‌లోని ఆర్కే-7 గనిపై జరిగిన గేట్ మీటింగ్‌లో ఏఐటీయూసీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య మాట్లాడుతూ వాస్తవ లాభాలను ప్రకటించి కార్మికుల 30శాతం వాటా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎస్సార్పీ, ఐకే బ్రాంచి కార్యదర్శి బాజీసైదా, నాయకులు వీరమల్లు, కలవేణ శ్యాం, వేణుమాధవ్, మురళీచౌదరి, సారెందర్, మల్లికార్జున్, చక్రపాణి, శ్రీను, సమ్మయ్య, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతను బాధ్యతగా స్వీకరించాలి

భూపాలపల్లి ఏరియా జీఎం కొండయ్య



మొక్క నాటుతున్న అధికారులు

కోల్‌బెల్ట్(భూపాలపల్లి జిల్లా): పరిసరాల పరిశుభ్రతను ప్రతిఒక్క సింగరేణీయుడు బాధ్యతగా స్వీకరించాలని భూపాలపల్లి ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ పి.కొండయ్య సూచించారు. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో భూపాలపల్లి ఏరియాలోని కేటీకే లాంగ్‌వాల్ ప్రాజెక్టు, ఏరియా ఆస్పత్రి, ఏరియా స్టోర్స్‌లో సోమవారం స్వచ్ఛ పక్వాడ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా అధికారులు, ఉద్యోగులు, కార్మికులు ప్రతిజ్ఞ చేశారు. అనంతరం లాంగ్‌వాల్ ప్రాజెక్టు, ఏరియా ఆస్పత్రి, స్టోర్లలో పరిసరాలను పరిశుభ్రం చేశారు. పిచ్చిమొక్కలను తొలగించారు. మొక్కలను నాటారు. ఈ సందర్భంగా జీఎం కొండయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పిలుపు మేరకు సింగరేణి సంస్థ ఈ నెల 16 నుంచి 31 వరకు స్వచ్ఛ పక్వాడ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఎస్ఓటు జీఎం పద్మనాభరెడ్డి, ఏజీఎం సివిల్ శివరావు, పర్సనల్ మేనేజర్ డాక్టర్ రాజేంద్రకుమార్, డాక్టర్ సుజాత, డాక్టర్ కాళేశ్వర్‌రావు, రాంకుమార్, లాంగ్‌వాల్ ప్రాజెక్టు గని మేనేజర్ రవీంద్రనాథ్ ఠాగూర్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్లు సల్ల శ్యాంసుందర్, రెడ్డిమల్ల తిరుపతి, సిరిసనగండ్ల సాధన్, మదార్‌సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

ఒప్పందం జరగకపోతే సమ్మెకు సిద్ధం

సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మందా నర్సింహారావు

సింగరేణి(కొత్తగూడెం): బొగ్గు గని కార్మికులకు ఈ నెల 31వ తేదీన 10వ వేతన ఒప్పందం జరగకపోతే సమ్మెకు సిద్ధంగా ఉండాలని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మందా నర్సింహారావు పిలుపునిచ్చారు. సోమవారం కొత్తగూడెం ఏరియాలోని జీకే ఓసీ, వీకే-7షాఫ్ట్, ఆర్‌సీహెచ్‌పీల వద్ద ఏర్పాటుచేసిన గేట్‌మీటింగ్‌లలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ వైఖరితో కార్మిక సంఘాలు చర్చలను బహిష్కరించాల్సిన పరిస్థితి ఏర్పడుతోందన్నారు. ఒక దశలో 20 శాతం వేతన పెరుగుదలకు, 4 శాతం స్పెషల్ అలవెన్స్ ఇచ్చేందుకు యాజమాన్యం సిద్ధపడిందని, కానీ కేంద్రప్రభుత్వ వైఖరివల్ల మళ్లీ ప్రతిష్టంభన నెలకొందన్నారు. వేతన చర్చల్లో యాజమాన్యం హానికరమైన, నష్టదాయకమైన షరతులు పెట్టిందని ఆరోపించారు. బ్రాంచి కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్, కె రమేష్‌బాబు, కర్ల వీరస్వామి, పి నాగేశ్వరరావు, కంప రాజయ్య పాల్గొన్నారు.

కార్మికులను మోసం చేసిన టీబీజీకేఎస్

హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్

యైటింక్లయిన్‌కాలనీ(పెద్దపల్లి జిల్లా): సింగరేణిలో గుర్తింపు యూనియన్‌గా గెలుపొందిన టీబీజీకేఎస్ కార్మికులను మోసం చేసిందని హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్‌అహ్మద్ విమర్శించారు. సోమవారం ఆర్జీ-2 ఏరియా జీడీకే-7ఎల్ఈపీ గనిలో ఏర్పాటు చేసిన గేట్‌మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. కార్మికుల వారసత్వ ఉద్యోగాలపై మొదటి సంతకం ఉంటుందన్న నాయకులు ఇప్పటికీ సాధించలేకపోయారన్నారు. కార్మికుల సభ్యత్వం డబ్బుల కోసం తగాదాలు పెట్టుకుని జైలుకెళ్లిన ఘనత వారికే దక్కుతుందని ఎద్దేవా చేశారు. గుర్తింపు సంఘం అంతర్గత కుమ్ములాటల వల్ల స్ట్రక్చరల్ సమావేశాలు జరగకగా అనేక సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. రాబోయే ఎన్నికల్లో కార్మికుల పక్షాన నిలబడ్డ హెచ్ఎంఎస్‌ను గెలిపించాలని కోరారు. నాయకులు నాచగోని దశరథంగౌడ్, ప్రతాప్‌రావు, వీరస్వామి, పినకాసి మొగిలి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రియాజ్

హలో సాక్షి..
కాటారం : 9494784542,
కాళేశ్వరం : 9885896986,
మల్హర్ : 9885388383,
మహాముత్తారం : 9666929757,
పలిమెల : 9441731235,
మహదేవపూర్: 8008252171
9440660202

సాక్షి జయశంకర్
మన కాటారం
మంగళవారం | ఆగస్టు | 29 | 2017



బురదనీరు ఇలా.. నడిచేదెలా..?



మహాముత్తారం: మండలంలో డబుల్ రోడ్డు నిర్మాణంతో పాటు మిషన్ భగీరథ పనులు శ్రీపాద కాలనీ మీదుగా నిర్వహిస్తున్నారు. దీంతో మోరీలు మట్టితో నిండిపోయాయి. ఇటీవల కురిసిన వర్షానికి మోరీలు నిండి వర్షపునీరు ఎటూ వెళ్లక రోడ్లపై నిలిచి దుర్గంధం వెదజల్లుతోంది. పంచాయతీ సిబ్బంది స్పందించి మట్టిని తొలగించి వర్షపునీరు వెల్లిపోయే విధంగా తగుచర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.

వాట్సప్ చేయండి.. మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా నంబర్ : 9963302807

ఏజెన్సీలో జోరువాన

- మహదేవపూర్– పలిమెల మండలాలకు నిలిచిన రాకపోకలు
- ఇబ్బందులు పడుతున్న అటవీ ప్రాంత ప్రజలు



పంకెనవాగు దాటడానికి అవస్తలు పడుతున్న ప్రజలు

మహదేవపూర్:

గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా మహదేవపూర్–పలిమెల మండలాలకు రాకపోకలు నిలిచిపోయాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎగువ ప్రాంతాలైన గణపురం, తాడ్వాయి, ఏటూరునాగారం, గోవిందరావుపేట మండలాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి తీరంలోని వాగులన్నీ ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. దీంతో మహదేవపూర్–పలిమెల మండలాల్లోని 17 గ్రామాలకు రవాణా సౌకర్యం నిలిచిపోయింది. సోమవారం పెద్దంపేటవాగు, పంకెనవాగులు పొంగి ప్రవహించాయి. దీంతో మహదేవపూర్ మండలంలోని పెద్దంపేట, పలిమెల మండలంలోని లెంకలగడ్డ, పంకెన, మోదేడు, కామన్‌పల్లి, అప్పాజీపేట, బోడాయిగూడెం, పలిమెల, సర్వాయిపేట, ధమ్మూరు, బూర్గుగూడెం, ఈలంపల్లి, వెంచంపల్లి, కొరిసెలబోరు, గెర్రెగూడెం, తిమ్మెటిగూడెం, ముకునూరు గ్రామాలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. పెద్దంపేటవాగు, లెంకలగడ్డవాగు, పంకెనవాగు, తీగలవాగు, రాళ్లవాగు, సర్వాయిపేటవాగులపై వంతెనల నిర్మాణానికి ప్రభుత్వం 2013లోనే నిధులు మంజూరు చేసినా ఇంజనీరింగ్ అధికారుల నిర్లక్ష్యం, కాంట్రాక్టర్ల అలక్ష్యం కారణంగా పనులు నత్తనడకన సాగుతున్నాయి. గత డిసెంబర్‌లో పలిమెల మండలంలో పర్యటించిన కలెక్టర్ ఆకునూరి మురళీ మార్చిలోగా వంతెనల నిర్మాణాలు పూర్తి చేస్తామన్నారు. పెద్దంపేటవాగు వద్ద నుంచే రోడ్లు భవనాలశాఖ చీఫ్ ఇంజనీర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. కలెక్టర్ మాటలను ఇంజనీరింగ్ అధికారులు పట్టించుకోకపోవడంతో ఆగస్టు పూర్తి కావొస్తున్నా వంతెన నిర్మాణాలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ఉన్నాయి. జిల్లాలో ఎక్కడ వాన కురిసినా పలిమెల మండల ప్రజలకు అవస్థలు తప్పడం లేదు. విద్యార్థులు, రైతులు, ముఖ్యంగా బాలింతలు, గర్భిణులు రోడ్డు సౌకర్యం లేక అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు స్పందించి వంతెన నిర్మాణాలను పూర్తి చేసి అడవిబిడ్డలకు రవాణా సౌకర్యం కలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

న్యూస్ బాక్స్

కాళేశ్వరంలో వరుణయాగం



జలాభిషేక పూజలు చేస్తున్న అర్చకులు

కాళేశ్వరం: రాష్ట్రంలో వర్షాలు కురవాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, పశు సంపద అభివృద్ధి చెందాలని లోక కల్యాణార్థం పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీకాళేశ్వర ముక్తీశ్వరస్వామి ఆలయంలో వరుణయాగం ప్రత్యేక పూజలను ఘనంగా నిర్వహించారు. మంగళవాయిద్యాలు, వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య సోమవారం ఉదయం త్రివేణి సంగమ గోదావరి నదికి వెళ్లి గోదావరిమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేకమైన కలశాలతో స్వామివారి గర్భగుడిలో జలాభిషేక ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాగశాలలో హోమ పూజాకార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ మెంగాని మాధవి, ఎంపీపీ వసంత, జెడ్పీటీసీ హసీనాభాను, ఈఓ బుర్రి శ్రీనివాస్, ఆలయ మాజీ ధర్మకర్త అశోక్ తదితరులు పాల్గొన్నారు.

30న మండలస్థాయి క్రీడాపోటీలు

మహాముత్తారం: ప్రభుత్వ పాఠశాలల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో ఈ నెల 30న మండలకేంద్రంలో మండల స్థాయి అండర్–14 కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఇన్‌చార్జీ ఎంఈఓ విజయమోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఆయా పాఠశాలల ప్రదానోపాధ్యాయులతో క్రీడలకు హాజరు కావాలని ఆయన సూచించారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

అవినీతిపై చర్చకు సిద్ధం

టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీపతి బాపు



మాట్లాడుతున్న శ్రీపతి బాపు

మహదేవపూర్: భూసేకరణ విషయంలో అవినీతి అంశంపై చర్చకు టీఆర్ఎస్ పార్టీ సిద్ధంగా ఉందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీపతి బాపు సవాల్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని కన్నెపల్లి పంప్‌హౌజ్ నిర్మాణానికి అవసరమైన భూమిని ముందుగా ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ నాయకులేనని, భూసేకరణలో అవినీతి అక్రమాలపై ప్రజా వేదికకు సిద్ధమని ఆయన సోమవారం మహదేవపూర్ ప్రెస్‌క్లబ్‌లో విలేకర్ల సమావేశంలో తెలిపారు. భూసేకరణలో అవినీతి గురించి కాంగ్రెస్ నాయకులు విమర్శలు చేయడం విడ్డూరమన్నారు. కన్నెపల్లి పంప్‌హౌజ్ నిర్మాణానికి అవసరమైన భూమిని కాంగ్రెస్ పార్టీ నాయకుడు కామిడి శ్రీనివాస్‌రెడ్డి మొట్టమొదటి సారిగా ఇచ్చారన్నారు. భూసేకరణలో అధికారులతో సంప్రదింపులు జరిపి నష్టపరిహారం తీసుకుని తిరిగి టీఆర్ఎస్ నాయకులు భూసేకరణలో అవినీతికి పాల్పడ్డారనడం హాస్యాస్పదమన్నారు. దమ్ముంటే భూసేకరణలో టీఆర్ఎస్ నాయకులు అవినీతికి పాల్పడితే నిరూపించాలని సవాల్ చేశారు. కాంగ్రెస్ నాయకుల అవినీతి అక్రమాలపై అమరవీరుల స్థూపం వద్ద ప్రజావేదికకు సిద్ధమని శ్రీపతి బాపు సవాల్ చేశారు. జాగృతి మహేష్, నాయకులు ప్రణీత్‌రావు, సాంబయ్య, రాంబాబు ఉన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



చెక్కును అందజేస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు గోనె శ్రీనివాసరావు

మల్హర్: సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు సోమవారం మల్లారం గ్రామ పంచాయతీలో జెడ్పీటీసీ గోనె శ్రీనివాసరావు చెక్కులు అందించారు. తాడిచర్ల గ్రామానికి చెందిన సుధాకర్‌కు రూ.11,500, కౌసల్యకు రూ.5,000, కొయ్యూర్ గ్రామానికి చెందిన తెప్పేల లక్ష్మికి రూ.60,000, ఐలక్కకు రూ.17,500 కొండంపేట గ్రామానికి చెందిన బాపుకు రూ.17,000 చెక్కులను లబ్ధిదారులకు అందించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తాజోద్దిన్ పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

పారిశుధ్య పనులు చేపట్టాలి



మహాముత్తారం: గత వారం రోజుల నుంచి కురుస్తున్న వర్షానికి రోడ్లన్నీ బురదమయం కాగా వర్షపు నీరు డ్రెయినేజీలో నిలిచి కంపుకొడుతోంది. పంచాయతీ సిబ్బంది స్పందించి డ్రైనేజీలోని మురుగునీటిని తొలగించి బ్లీచింగ్ పౌడర్ చల్లి పారిశుధ్యం చేపట్టాలి.

–రాజు, సింగంపల్లి

న్యూస్ బాక్స్

ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీలు వాయిదా

కాటారం: కాటారం జోన్ పరిధిలో ఈ నెల 30, 31 తేదీలలో నిర్వహించతల పెట్టిన జోనల్ స్థాయి పాఠశాలల క్రీడా పోటీలను వాయిదా వేసినట్లు ఎస్‌జీఎఫ్ ఛైర్మన్ మండల విద్యాధికారి విజయ్‌మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. అనివార్య కారణాల వల్ల క్రీడాపోటీలను వాయిదా వేస్తున్నట్లు నిర్వహణ తేదీలను త్వరలో ప్రకటించనున్నట్లు పేర్కొన్నారు.

పూజలందుకున్న గణనాథుడు

మహాముత్తారం: వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మండలంలోని వివిధ గ్రామాల్లో నెలకొల్పిన గణనాథులు నాలుగో రోజు విశేష పూజలందుకున్నారు. మండలంలోని కొర్లకుంట గ్రామంలోని వినాయకుడి వద్ద యువకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో నవీన్, నాని(శ్రీనివాస్), నడువలి, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ ఎదుట పాతనేరస్తుల బైండోవర్

కమాన్‌పూర్: కమాన్‌పూర్ పోలీస్‌స్టేషన్ పరి ధిలోని ఆయాగ్రామాలకు చెందిన పలు వురు పాతనేరస్తులను సోమవారం తహసీల్దార్ రాజమణి ఎదుట బైండోవర్ చేసినట్లు కమాన్‌పూర్ పోలీసులు తెలిపారు. గోదావరిఖనిలో జరిగిన హత్య సంఘటన నేపథ్యంలో గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘట నలు జరుగకుండా ముందస్తుగా పాత నేరస్తులను అరెస్టుచేసినట్లు పోలీసులు తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో ఎంఆర్ టీకాలు

ముత్తారం: మండలం పరిధిలోని 8 గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో సోమవారం వైద్య సిబ్బంది చిన్నారులకు రుబెల్లా టీకాలు వేశారు. మండలంలోని ముత్తారం, కాసర్లగడ్డ, ఓడేడ్, వెంకటేశ్వర్లపల్లి, అడవిశ్రీరాంపూర్, అమరాబాద్, పారుపెల్లి, శాలగుండ్లపల్లి గ్రామాల్లో చిన్నారులకు రుబెల్లా టీకాలు వేశారు.

నేడు 12 గ్రామాల్లో..

మండలంలోని కేశనపల్లి, తెనుగుపల్లి, దరియాపూర్, పోతారం, హరిపురం, మైదంబండ, సర్వారం, మచ్చుపేట, లక్కారం, ఖాజీపల్లి, ఆదివారంపేట, లద్నాపూర్, రాజాపూర్ గ్రామాల్లో చిన్నారులకు టీకాలు వేస్తారని వైద్యాధికారి డాక్టర్ ప్రణవ్ తెలిపారు.

కేశనపల్లి వీఆర్‌వోగా శ్రీనివాస్

ముత్తారం: మండలంలోని కేశనపల్లి క్లస్టర్ వీఆర్‌వోగా పానుగంటి శ్రీనివాస్‌ను నియమిస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేసినట్లు తహసీల్దార్ పుష్పలత తెలిపారు. సోమవారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ధర్మారం వీఆర్‌వోగా పని చేస్తున్న శ్రీనివాస్‌ను ఇక్కడికి బదిలీ చేయగా విధుల్లో చేరాడని తెలిపారు.

రెడ్డిపల్లి కష్టాలు పట్టవా..


అస్తవ్యస్తంగా మారిన రెడ్డిపల్లి రహదారి

కాటారం: మారుమూల గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తున్నప్పటికీ అధికారుల నిర్లక్ష్యం మూలంగా పలు గ్రామాలకు రవాణా కష్టాలు తప్పడం లేదు. మహాముత్తారం మండలంలోని రెడ్డిపల్లి గ్రామానికి సరైన రహదారి సౌకర్యం లేకపోవడంతో గ్రామస్తులు మండల కేంద్రానికి రావడానికి నానా తంటాలు పడుతున్నారు. వర్షాకాలం వచ్చిందంటే కాలినడకన ,ఎడ్లబండ్ల ద్వారా రాకపోకలు సాగించాల్సిన దుస్థితి నెలకొంటుంది. అత్యవసర పరిస్థితుల్లో తమ పరిస్థితి దయనీయంగా ఉంటోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు చొరవ చూపి రవాణా సౌకర్యాన్ని కల్పించాలని కోరుతున్నారు.

ప్రాజెక్టులకు కాంగ్రెస్ వ్యతిరేకం కాదు

కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు దండు రమేష్

మల్హర్: ప్రాజెక్టుల నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకం కాదని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు దండు రమేష్ అన్నారు. సోమవారం మండలంలోని కొయ్యూర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రమేష్ మాట్లాడుతూ కాళేశ్వరం మేడిగడ్డ ప్రాజెక్టుకు డీపీఆర్‌ను ప్రభుత్వం ఇప్పటి వరకు ప్రకటించలేదన్నారు. భూసేకరణ ప్రక్రియను రెవెన్యూ అధికారులు చేయాల్సి ఉండగా ప్రైవేట్ కంపెనీలు చేయడమేంటని ఆయన విమర్శించారు. భూసేకరణ చేస్తున్న గ్రామంలో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించకుండా 60 కిమీ దూరంలో నిర్వహించడం వెనుక ఆంతర్యమేంటని ఆయన ప్రశ్నించారు. ప్రాజెక్టులకు కాంగ్రెస్ పార్టీ అడ్డుపడటం లేదని, ప్రాజెక్టుల కింద సర్వం కోల్పోతున్న నిర్వాసితులకు 2013 భూసేకరణ ప్రకారం పరిహారం చెల్లించాలని, చట్టం ప్రకారం అన్ని హక్కులు కల్పించాలని నిర్వాసితుల పక్షాన పోరాడుతున్నామని రమేష్ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ ఇసనపు రవి, పార్టీ అధ్యక్షుడు బడితల రాజయ్య, ఉప సర్పంచ్ ఇందారపు చంద్రయ్య, మాజీ జెడ్పీటీసీ కొండ రాజమ్మ, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలి

టీ పీసీసీ సభ్యుడు కిష్టయ్య

మహాముత్తారం: అన్నారం, మేడిగడ్డ, సుందిళ్ల భూనిర్వాసితులకు ప్రభుత్వం 2013 చట్టం ప్రకారం నష్ట పరిహారం అందించాలని టీ పీసీసీ సభ్యుడు బెల్లంకొండ కిష్టయ్య డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన కాంగ్రెస్ నాయకులతో కలిసి విలేకర్లతో మాట్లాడారు. మహాముత్తారం ఎంపీపీ మెండ వెంకటస్వామి, కొర్లకుంట మాజీసర్పంచ్ రాంనారాయణగౌడ్, పార్టీ ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు పురుషోత్తం శ్రీనివాస్, నాయకులు పక్కల నడువలి, మాదరి మహేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీల నియామకం

కమాన్‌పూర్: మండలంలోని రొంపికుంట, పేరపల్లి గ్రామాల్లో విశ్వ బ్రాహ్మణ సంఘం కమిటీలను నియమించినట్లు ఆ సంఘం మండల అధ్యక్షుడు సజ్జనపు చొక్కయ్య, ప్రధాన కార్యదర్శి తాటికొండ రవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పేరపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడిగా సీపెల్లి పాపయ్య, ప్రధాన కార్యదర్శిగా చెన్నోజు శంకరయ్య, ఉపాధ్యక్షుడిగా అజ్జోజు స్వామి, రొంపికుంట అధ్యక్షుడిగా తాటికొండ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా నూతి పోశాలు, కోశాధికారిగా తాటికొండ మల్లయ్య, కార్యవర్గ సభ్యులను నియమించినట్లు చొక్కయ్య తెలిపారు.

పందిరి సాగుతోనే అధిక దిగుబడి

రేగొండ: పందిరి సాగుతో కూరగాయల పంటలను సాగు చేయడం వలన అధిక దిగుబడితోపాటు లాభాలను పొందవచ్చని ఇన్‌చార్జి ఎంపీడీఓ తనుగుల రమేష్ రైతులకు సూచించారు. సోమవారం మండలంలోని జగ్గయ్యపేట, రేపాక గ్రామాల్లో ఉపాధి హమీ పథకంలో కూరగాయల సాగు చేస్తున్న వ్యవసాయ క్షేత్రాలను ఆయన పరిశీలించారు . కూరగాయల సాగు చేసుకునే రైతులను ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. స్థానికంగా పండించిన కూరగాయల్లో ఎలాంటి కెమికల్ ఉండదన్నారు.

గోదావరి నదిలో అపస్మారక స్థితిలో వృద్ధుడు


అపస్మారక స్థితిలో ఉన్న వృద్ధుడు

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళేశ్వరంలోని గోదావరి తీరంలో గుర్తు తెలియని ఓ వృద్ధుడు(70) అపస్మారక స్థితిలో పడి ఉండగా స్థానిక గంగాపుత్రులకు కనిపించాడు. గంగాపుత్రులు సర్పంచ్ మాధవికి సమాచారం ఇవ్వడంతో ఆమె 108కి సమాచారం ఇచ్చారు. వెంటనే 108వాహనం కాళేశ్వరం చేరుకొని వృద్ధుడిని మహదేవపూర్ ఆస్పత్రికి తరలించారు. వృద్ధుడి వివరాలు తెలియాల్సి ఉంది. వృద్ధుడు మహదేవపూర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలిసింది.

వినాయక మంటపాల వద్ద అన్నదానం


అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

కాటారం: వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మండల కేంద్రంలో గాండ్ల సంఘం, కాపు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మంటపాల వద్ద సోమవారం మహాన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గాండ్ల సంఘం వినాయక మంటపం వద్ద ఎమ్మెల్యే పుట్ట మధు సతీమణి, మంథని సర్పంచ్ పుట్ట శైలజ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్నదానం చేశారు. కాపు సంఘం వినాయకుడి వద్ద బెల్లంకొండ రామన్న దంపతులు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో గాండ్ల సంఘం ఉత్సవ కమిటీ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, కోశాధికారి తెప్పెల శ్రీనివాస్‌రెడ్డి, గాండ్ల సంఘం నాయకులు, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

గణనాథుడికి కుంకుమ పూజలు


కుంకుమ పూజలు నిర్వహిస్తున్న మహిళలు

మల్హర్: మండలంలోని తాడిచర్ల తహసీల్దార్ కార్యాలయం ప్రక్కన యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణనాథుడికి సోమవారం మహిళలు కుంకుమ పూజలు నిర్వహించారు.

ఇంటర్వ్యూ



పేరు: టి.విజయ్‌మోహన్, ఎంఈఓ, కాటారం.
అంశం: పాఠశాలల్లో క్రీడామైదానాలు

కాటారం:

ప్రశ్న: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు క్రీడల్లో నైపుణ్యత కల్పిస్తున్నారా?

జవాబు: పాఠశాలల్లో ఉన్న సౌకర్యాలకు అనుగుణంగా విద్యార్థులకు క్రీడలపై శిక్షణ అందిస్తున్నాం.

ప్రశ్న: మండలంలోని ఎన్ని పాఠశాలల్లో క్రీడా మైదానాలు ఉన్నాయి?

జవాబు: మండలంలో 53 పాఠశాలలు ఉండగా 2 పాఠశాలల్లో మాత్రమే క్రీడామైదానాలు ఉన్నాయి.

ప్రశ్న: వ్యాయామ ఉపాధ్యాయులు ఎంత మంది ఉన్నారు?

జవాబు: మండలంలోని రెండు పాఠశాలల్లో మాత్రమే వ్యాయామ ఉపాధ్యాయుల పోస్టులు ఉండగా అందులో ఒకటి ఖాళీగా ఉంది.

ప్రశ్న: మిగితా పాఠశాలల పరిస్థితి ఏంటి?

జవాబు: గతంలో కాంట్రాక్ట్ పద్ధతిలో పీఈటీలను భర్తీ చేస్తామన్నారు. కానీ ఈ ఏడాది మాత్రం ఎలాంటి ప్రక్రియ చేపట్టలేదు.

ప్రశ్న: పాఠశాలల్లో క్రీడా సామగ్రి ఉందా?

జవాబు: కొన్ని పాఠశాలల్లో కొంత మేర ఉంది. కొనుగోలు కోసం అధికారులకు ప్రతిపాదనలు పంపించాం.

హలో సాక్షి..
ములుగు : 9705074445
వెంకటాపూర్(ఎం): 9705346437
మంగపేట : 9676267545
తాడ్వాయి : 9441332695
ఏటూరునాగారం : 9440227252
గోవిందరావుపేట : 9705346436
కన్నాయిగూడెం : 9494803064
వాజేడు : 9603344011
వెంకటాపురం(కె) : 9160781410

సాక్షి
జయశంకర్
మంగళవారం | ఆగస్టు | 29 | 2017
మన ములుగు



వ్యర్థాలను తరలించాలి



ములుగు రూరల్: ములుగు మండలకేంద్రంలోని బొడ్రాయి వద్ద పార బోరుస్తున్న వ్యర్థాల నుంచి దుర్గంధం వెలువడుతోంది. మార్కెట్ వ్యాపారులు, చికెన్ సెంటర్ల నిర్వాహకులు కోళ్ల వ్యర్థాలు వేస్తుండడంతో కుక్కలు, పందులు స్వైర విహారం చేస్తున్నాయి. దీంతో ఆ ప్రాంతమంతా అధ్వానంగా తయారయ్యింది. పంచాయతీ అధికారులు తగిన చర్య తీసుకోవాలి

– నూనె వేణుగోపాల్, ములుగు

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా నంబర్ : 9959916565

ఆదర్శ.. ప్రియదర్శిని

వెయిట్ లిఫ్టింగ్‌లో పతకాలు సాధిస్తున్న ఆదివాసీ బిడ్డ

ఏటూరునాగారం:

మారుమూల గ్రామంలో జన్మించి ఆటల్లో జాతీయస్థాయి అవార్డులు సాధిస్తూ గిరిజన ప్రపంచానికే వన్నెతెస్తున్న ఆదివాసీ బిడ్డ ప్రియదర్శిని. ఏటూరునాగారం చెల్పాకకు చెందిన తూరం శారద, శ్రీనివాస్‌ల కుమార్తె ప్రియదర్శిని ఖండంతరాలను దాటి వెయిట్ లిఫ్టింగ్‌లో జాతీయ స్థాయిలో బంగారు పతకాలు సాధిస్తోంది. శ్రీనివాస్‌కు ముగ్గురు కుమార్తెలు కాగా పెద్ద కుమార్తె ప్రియదర్శిని చిన్న నాటి నుంచే ఆటలపై ఆసక్తి కనబరిచేది. ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రియదర్శినిని ఆమెను ఘనంగా సన్మానించింది. గతేడాది అక్టోబర్‌లో హన్మకొండ జేఎన్‌ఎస్ స్టేడియంలో జరిగిన సీనియర్ నేషనల్ మీట్‌లో 48 కేజీల విభాగంలో ప్రియదర్శిని జాతీయస్థాయిలో గోల్డ్‌మెడల్ సాధించింది. 2016 మార్చిలో బెంగళూరులో జరిగిన అంతర్రాష్ట్ర స్థాయి ఛాంపియన్ పోటీల్లో ఆమె పతకం సాధించింది. 2016 డిసెంబర్ పునేలో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో గోల్డ్‌మెడల్ సాధించి చాంపియన్‌గా నిలిచింది.



జేఎన్‌ఎస్ స్టేడియంలోని వెయిట్ లిఫ్టింగ్ పోటీలో పాల్గొన్న ప్రియదర్శిని

గిరిజన గూడెంలో పుట్టిపెరిగిన ప్రియదర్శిని ఆదివాసీ బిడ్డగా సత్తా చాటుతోంది.

ప్రస్తుతం..
రంగారెడ్డి జిల్లా హకీంపేట స్పోర్ట్స్ అకాడమీలో ప్రియదర్శిని ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం చదువుతోంది. మేడారం ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో 3వ తరగతి చదువు తుండగా పాఠశాల హెచ్‌ఎం లక్ష్మీనారాయణ ప్రోత్సాహంతో ఆమె స్పోర్ట్స్ పాఠశాలకు ఎంపికైంది. అప్పటి నుంచి తన ప్రతిభను చాటుతోంది.

ఒలింపిక్సే లక్ష్యం



ఎన్ని ఒడుదుడుకులు ఎదురైనా ఒలింపిక్స్‌లో పాల్గొని పతకం సాధించడమే నా లక్ష్యం. చాలా ఆసక్తితో నేర్చుకున్న వెయిలిఫ్టింగ్‌లో మంచి ఆదరణ లభించింది. గేమ్‌పై పట్టు ఉంది. ప్రభుత్వం సహకరిస్తే మరిన్ని పతకాలు సాధిస్తా. ఇంకా సాధించాల్సి చాలా ఉంది. లక్ష్యం కోసం చివరి వరకు పోరాడతా.

– తూరం ప్రియదర్శి, వెయిట్‌లిఫ్టర్

గొత్తికోయలకు వసతులు కల్పించాలి

ఏటూరునాగారం: మండలంలోని గొత్తికోయలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని టీడీపీ మండల అధ్యక్షుడు చిటమట రఘు అన్నారు. సోమవారం గొత్తికోయలతో కలిసి ఐటీడీఏ ఎదుట ధర్నా నిర్వహించారు. మండలంలో గొత్తికోయలు 15 సంవత్సరాలుగా జీవనం కొనసాగిస్తున్నా ప్రభుత్వం వారికి కనీస సౌకర్యాలు కల్పించడం లేదని ఆరోపించారు. గొత్తికోయలకు మెరుగైన సేవలు కల్పించాలని కోరారు. గొత్తికోయగూడాల్లో వైద్యశిబిరాలు ఏర్పాటు చేయాలని, దోమ తెరలు పంపిణీ చేయాలన్నారు. ఈ మేరకు ఏపీఓ వసంతరావుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు ఖలీల్ ఖాన్, గౌస్ పాల్గొన్నారు.

పాఠశాలల అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

ములుగు రూరల్: పాఠశాలలో తల్లిదండ్రులు భాగస్వాములైతే విద్యా వ్యవస్థ సమర్థవంతంగా పనిచేస్తుందని డీఆర్వో పోరిక మోహన్‌లాల్ అన్నారు. మండలంలోని పత్తిపల్లి ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించిన పేరెంట్స్ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తోందన్నారు. అన్ని అర్హతలు ఉన్నవారే ప్రభుత్వ పాఠశాల్లో ఉపాధ్యాయులుగా ఉన్నారన్నారు. ఎంపీపీ భూక్య మంజుల–మురళీ, సర్పంచ్ బుర్రి రజిత–సాంబయ్య పాల్గొన్నారు.

సమాచారం

ములుగు: మండలకేంద్రంలోని 100 పడకల ఏరియా ఆస్పత్రిలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఓపీ సేవలు ఉంటాయి. ఎమర్జెన్సీ సేవలు 24 గంటలు అందుబాటులో ఉంటాయి. ఓపీలో ముగ్గురు, వార్డు డ్యూటీలో ఒక డాక్టర్ అందుబాటులో ఉంటారు.

గ్యాస్ సమాచారం
లక్ష్మీగ్యాస్ ఏజెన్సీ పరిధిలో ఆదివారం వరకు బుకింగ్ చేసుకున్న వినియోగదారులకు మంగళవారం గ్యాస్ సరఫరా ఉంటుంది. ములుగు, వెంకటాపురం, గోవిందరావుపేట మండల వినియోగదారులకు సరఫరా ఉంటుంది. బుకింగ్ కోసం వినియోగదారులు 9666012345కి ఇతర సమస్యల కోసం కార్యాలయంలో సంప్రదించాలి.

అవినీతిపై విచారణ చేపట్టాలి

వెంకటాపురం(కె): మండలపరిధిలోని మరికాల పంచాయతీలో జరిగిన అవినీతి అక్రమాలపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ సోమవారం బెస్తగూడెం, వాడగూడెం గ్రామస్తులు కాంగ్రెస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్‌లో మానవహారం నిర్వహించారు. అనంతరం మండలపరిషత్ కార్యాలయాన్ని ముట్టడించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చిడెం మోహనరావు మాట్లాడుతూ మరికాల పంచాయతీలోని ఇసుక రీచ్‌లో పంచాయతీ పేరుతో ఇసుక లారీల నుంచి వసూలు చేసిన సొమ్మును పంచాయతీ ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. ఇసుక లారీలతో రోడ్లు శిథిలమయ్యాయని, మరమ్మతు చేయించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు చిడెం శివ, సయ్యద్ హమీద్, సయ్యద్ హుస్సేన్ పాల్గొన్నారు.



మానవహారం నిర్వహిస్తున్న గ్రామస్తులు

లోకల్ వాయిస్

మిషన్ భగీరథ పనులు నాణ్యంగా చేపట్టాలి



ములుగు: డివిజన్‌లో చేపడుతున్న మిషన్ భగీరథ పనులను నాణ్యంగా చేపట్టాలి. పలు ప్రాంతాల్లో రోడ్లను ఆనుకొని పైపులైన్ వేస్తున్నారు. భవిష్యత్ రోడ్లు వేసే సమయంలో పైపులైన్ శిథిలమయ్యే ప్రమాదం ఉంది. దీంతో మంచినీటి సరఫరాకు ఇబ్బందులు ఎదురయ్యే ప్రమాదం ఉంది. నిబంధనల మేరకు పనులు చేపట్టేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి. గడువు ముగుస్తుందని నాసిరకంగా పనులు చేపడితే ఇబ్బందులు ఎదురుకావచ్చు.

–ఒజ్జెల కుమార్,ములుగు

డబుల్‌బెడ్ రూం ఇళ్లు ఇవ్వాలి



ఏటూరునాగారం: అంబేద్కర్ నగర్‌లోని దళితులకు డబుల్‌బెడ్ రూం ఇళ్లు ఇవ్వాలి. ఎన్నో ఏళ్ల నుంచి మట్టి తడకలు, గూనపెంకులు, పూరిగుడిసెల్లోనే ఉంటున్నాం. ఎన్నికల సమయంలో వచ్చే నాయకులు వాగ్దానాలు చేసి మరిచిపోతున్నారు. వర్షాకాలం వస్తే అంత కురుసుడే ఉంటుంది. బురదరోడ్లు. అధ్వానంగా కాల్వలు ఉన్నాయి. పక్కా ఇళ్లు లేక అవస్థలు పడుతున్నాం. దళితులపై న్యాయం చేసి ఇళ్లు నిర్మించి ఇవ్వాలి.

– బొగ్గం రాంబాబు, ఏటూరునాగారం

జీఓ నంబర్ 3కు ప్రభుత్వం తూట్లు

- ఏటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గొప్ప వీరయ్య
- ఏకీకృత సర్వీస్ రూల్స్ అమలు చేయాలని ఐటీడీఏ ఎదుట ధర్నా

ఏటూరునాగారం: జీఓ నంబర్ 3కు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తూట్లు పొడుస్తున్నాయని ఏటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గొప్ప వీరయ్య అన్నారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి ఉపాధ్యాయులకు ఏకీకృత సర్వీస్ రూల్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. సోమవారం ఈ మేరకు ఏటీఎఫ్ ఆధ్వర్యంలో ఐటీడీఏ ఎదుట ఉపాధ్యాయులు, తుడుందెబ్బ, ఏఎస్‌యూ నాయకులు ధర్నా చేశారు. కార్యక్రమంలో భాగంగా కొమురం భీం విగ్రహానికి వీరయ్య పూలమాల వేసి మాట్లాడారు. రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్ ప్రకారం ఏకీకృత సర్వీస్ రూల్స్ ద్వారా చేపట్టబోయే బదిలీలు, నియామకాలు, పదోన్నతులు జీఓ నంబర్ 3 ద్వారా చేపట్టాలన్నారు. ఏజెన్సీలో ఎంఈఓ, డిప్యూటీ ఈఈ, డీఈఈ, జేఎల్ తదితర పోస్టులను స్థానిక గిరిజన ఉపాధ్యాయులకు ఇచ్చేలా జీఓ నంబర్ 3కు అనుబంధంగా జీఓ జారీ చేయాలన్నారు. ఆశ్రమ, కేజీబీవీ, గురుకుల పాఠశాలల్లో పనిచేస్తున్న సీఆర్‌టీలను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీలోని అన్ని యాజమాన్య పాఠశాలల్లో ఉపాధ్యాయ నియామకాలను టీఎస్‌పీఎస్సీ ద్వారా కాకుండా జీఓ 3 ప్రకారం ప్రత్యేక డీఎస్సీతో భర్తీ చేయాలన్నారు. పదో పీఆర్సీ ప్రకారం సీఆర్‌టీల వేతనాలు చెల్లించాలని కోరారు. ఈ మేరకు ఐటీడీఏ పీఓ చక్రధర్‌రావుకు వినతిపత్రం అందజేశారు. ఏటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిద్ద బోయిన లక్ష్మీనారాయణ, నాగరాజు, కుమార్, సంతోష్, శ్రీనివాస్, జయంధర్, రాఘవరావు, సుగుణ, తాడ్వాయి జెడ్పీటీసీ సరోజన, తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు బాల కృష్ణ, ఆదివాసీ విద్యార్థి సంఘం నాయకుడు కొప్పుల రవి, తుడుందెబ్బ రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు పొడెం బాబు, నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఐటీడీఏ పీఓకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో





జయజానకీ నాయక
తిరుమల కళామందిర్ (ములుగు)
11.30, 2.30, 6.30, 9.30
జయజానకీ నాయక
మేయర్ రంగా (వస్రా)
11.30, 2.30, 6.30, 9.30
గౌతమ్‌నంద
వెంకటేశ్వర (ఏటూర్‌నాగారం)
11.30, 2.30, 6.30, 9.30

ఇసుక ట్రాక్టర్ల స్వాధీనం

వెంకటాపురం(కె): మండలపరిధిలోని గోదావరి పాయ నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను సోమవారం రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. తహసీల్దార్ పాలకుర్తి భిక్షం వివరాల మేరకు.. మంగపేట గోదావరి ఇసుక పాయ నుంచి ఐదు ట్రాక్టర్లతో అక్రమంగా ఇసుక తరలిస్తున్నన్న సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించగా మూడు ట్రాక్టర్లు పట్టుబడ్డాయి. తప్పించుకున్న ట్రాక్టర్ల వివరాలు సేకరిస్తున్నట్లు తహసీల్దార్ పేర్కొన్నారు.

డీవీఎస్‌ఎఫ్ మండల కార్యవర్గం

ములుగు: దిశ వలంటరీ సర్వీస్ ఫౌండేషన్ (డీవీఎస్‌ఎఫ్) మండల కమిటీలను సోమవారం ఆ సంఘం అధ్యక్షుడు లైశెట్టి రవిరామన్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ములుగు డివిజన్ కన్వీనర్‌గా బొంతల కుమార్, వెంకటాపురం మండల కన్వీనర్‌గా చాగర్తి రఘు, ఏటూరునాగారం, కన్నాయిగూడెం మండలాల కన్వీనర్‌గా కొరెం ఈశ్వర్ ఎన్నికయ్యారు.

ముదిరాజ్ సంఘం జవహర్‌నగర్ అధ్యక్షుడిగా రామయ్య



వెంకటాపురం(ఎం): మండలంలోని జవహర్‌నగర్ ముదిరాజ్ సంఘం గ్రామ అధ్యక్షుడిగా నాగుల రామయ్యను నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు ఏర్ల వెంకన్న ఉత్తర్వులు జారీ చేసినట్లు వెంకటాపురం మండలాధ్యక్షుడు మెట్టు సురేష్ తెలిపారు. నియామకానికి సహకరించిన ముదిరాజ్ సంఘం నాయకులు ఏర్ల వెంకన్న, కలాల అనిల్, మెట్టు సురేష్, సాదు రాజు, అలువాల ధనుంజయ, మెట్టు భిక్షపతికి రామయ్య కృతజ్ఞతలు తెలిపారు.

వ్యాక్సినేషన్‌ను పరిశీలించిన డబ్ల్యూహెచ్‌ఓ అబ్జర్వర్

ములుగు రూరల్: మీజిల్స్, రూబెలా వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అబ్జర్వర్ డాక్టర్ రమేష్ పరిశీలించారు. సోమవారం మండలంలోని అబ్బాపురం, శ్రీరాములపల్లి, బాణాలపల్లి గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాల్లో రాయినిగూడెం పీహెచ్‌సీ వైద్య సిబ్బంది వ్యాక్సిన్లు వేశారు. ఈ సందర్భంగా రమేష్ సిబ్బంది పనితీరును గమనించారు. ఎంఆర్ వ్యాక్సిన్‌ను సద్వినియోగం చేసుకోవాలని పిల్లల తల్లిదండ్రులకు సూచించారు. రాయినిగూడెం పీహెచ్‌సీ వైద్యుడు అజ్మీర చందూనాయక్, సూపర్‌వైజర్ రవి, హెల్త్ అసిస్టెంట్‌లు వెంకన్న, రాజయ్య,ఏఎన్‌ఎంలు భూక్య తిరుమల, శ్రీలత, రాజమణి, కేసుబాయి పాల్గొన్నారు.



పచ్చిక మైదానం కాదు సుమా!

ఏటూరునాగారం: పచ్చగా కనిపిస్తున్నా..ఇది అందమైన పచ్చిక మైదానం కాదు. మైదానం అనుకొని అనుకుంటే నీళ్లలో కాలేసినట్లే.. కాస్త లోతుగా ఆలోచిస్తే ఇప్పటికే అర్థమై ఉంటుంది... ఏటూరునాగారం మండలం పస్రాపురం పెద్ద చెరువులో తామర పువ్వులు, ఆకులు, అల్లిపువ్వులు పెరిగి చెరువులోని నీళ్లు కనిపించకుండా ఇలా పచ్చగా దర్శనమిస్తోంది. చెరువంతా పరుచుకోవడంతో ఇది క్రీడా మైదానాన్ని తలపిస్తోంది.

ప్రజావాణి వెలవెల

వెంకటాపురం(కె): మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యాక్రమం అధికారులు లేక వెలవెలబోయింది. ప్రజావాణికి అన్ని విభాగాల అధికారులు హాజరై ప్రజా సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినప్పటికీ మండలస్థాయి అధికారులు ఆదేశాలను బేఖాతరు చేస్తున్నారు. కార్యక్రమానికి మండలంలోని 27 శాఖల అధికారులు హాజరుకావాల్సి ఉండగా కేవలం మూడు శాఖ అధికారులు మాత్రమే హాజరైయ్యారు. దీంతో తమ సమస్యలు విన్నవించుకుందామని సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు నిరాశగా వెనుతిరిగారు. ఉన్నతాధికారులు స్పందించి ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు హాజరయ్యేలా చర్య తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



ప్రజావాణికి హాజరైన ముగ్గురు అధికారులు

ఉపాధ్యాయుల సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయి

వెంకటాపురం(ఎం): ఉపాధ్యాయులు అందించిన సేవలు విద్యార్థుల హృదయాల్లో పదిలంగా నిలిచిపోతాయని రాష్ట్ర ఇంటిలిజెన్స్ డీఎస్పీ దండుగూరి రమేష్ అన్నారు. సోమవారం మండలంలోని నల్లగుంట జెడ్పీఎస్‌ఎస్‌కు చెందిన ఉపాధ్యాయుడు గండె జగన్నాథం పదవీ విరమణ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పదని, జగన్నాథం సేవలు మరువలేమని కొనియాడారు. జగన్నాథం దంపతులను ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు సత్కరించారు. ఎంఈఓ చాగర్ల అయిలయ్య, యుటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి, నక్క తిరుపతి, ఉపాధ్యాయ సంఘాల నాయకులు తంగెళ్లపల్లి రాజయ్య, కోకిల శ్రీరంగం, జనగాం బాబురావు, గోన్కుల సారయ్య, సుబ్బారెడ్డి, పద్మాకర్‌రెడ్డి, హమీద్, సురేష్, భానుప్రకాష్ పాల్గొన్నారు.



జగన్నాథం దంపతులను సత్కరిస్తున్న ఉపాధ్యాయులు

పోడు భూములకు పట్టాలివ్వాలి

ములుగు: నిరుపేదలు సాగు చేసుకుంటున్న పోడు, రెవెన్యూ భూములకు పట్టాలు ఇవ్వాలని కోరుతూ సీపీఎం ములుగు, వెంకటాపురం(ఎం) మండల కమిటీల ఆధ్వర్యంలో సోమవారం మండలకేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ములుగు సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి సూడి క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ అటవీహక్కు చట్టాన్ని అమలు చేయడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. సబ్‌కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. తుమ్మల వెంకటరెడ్డి, ఎండీ అమ్జద్‌పాషా, రాజేందర్, రాజు, నారాయణ, గఫూర్, రూప్‌సింగ్, చంద్రయ్య, పరంసింగ్, దిగిని సమ్మయ్య, దొమ్మటి సదయ్య పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు

సీపీఎస్‌పై పోరుకు టెస్టా మద్దతు

గోవిందరావుపేట: సీపీఎస్ విధానంపై ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ పిలుపు మేరకు సెప్టెంబర్1న చేపట్టనున్న విద్రోహ దినం కార్యక్రమాలకు టెస్టా మద్దతు తెలిపింది. ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు సక్రు నాయక్ మండలకేంద్రంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ వివరాలు వెల్లడించారు. 2004 నుంచి అమలులో ఉన్న సీపీఎస్ విధానం వల్ల ఉద్యోగులు తీరని అన్యాయానికి గురవుతున్నారన్నారు. పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రం సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. మూనానాయక్, సూర్యం, కొర్ర రఘురాం, శివరాం, జీపీనాయక్, తేజ్యా, బాబూరావు, సమ్మయ్య, రాజేశ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

ఓపెన్ టెన్త్, ఇంటర్ కోర్సులకు దరఖాస్తులు

ములుగు: ఓపెన్ టెన్త్, ఇంటర్మీడియట్ అడ్మిషన్లకు ఈ నెల 31లోపు దరఖాస్తు చేసుకోవాలని మండలకేంద్రంలోని కాకతీయ హైస్కూల్ కరస్పాండెంట్ సాంబయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు పుట్టిన తేదీ, ఆధార్‌కార్డు, కులం సర్టిఫికేట్ జిరాక్స్ కాపీలను తీసుకురావాలని తెలిపారు. పూర్తి వివరాలకు ఫోన్ నెంబర్ 8978916637, 9505478073లో సంప్రదించాలన్నారు.

పీఆర్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడిగా నాగేశ్వర్‌రావు

మంగపేట: టీఎస్ పీఆర్‌టీయు జిల్లా ఉపాధ్యక్షుడిగా కమలాపురం జెడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు మద్దెల నాగేశ్వర్‌రావు ఎన్నికైనట్లు మండల అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మీనారయణ, భద్రయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన నాగేశ్వరావును మండల అసోషియేట్ అధ్యక్షుడు పెట్రం సుధాకర్ కార్యవర్గ సభ్యులు మేనక, నర్సింహులు అభినందించారు.

మామిడిగూడెం స్కూల్‌లో పాము కలకలం

- పరుగులు పెట్టిన విద్యార్థులు, ఉపాధ్యాయుడు
- పామును చంపిన గూడెం ప్రజలు

ఏటూరునాగారం(ములుగు): ఏటూరునాగారం మండలంలోని మామిడిగూడెం (గొత్తికోయగూడెం) ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పైకప్పులో పాము చేరి విద్యార్థులు, ఉపాధ్యాయులను భయభ్రాంతులకు గురి చేసింది. సోమవారం పాఠశాలకు చేరుకున్న విద్యార్థులకు హెచ్‌ఎం రవీందర్ పాఠాలు బోధిస్తున్న క్రమంలో పెంకల్లోకి పాము చేరి కలకలం సృష్టించింది. వెంటనే విద్యార్థులు, ఉపాధ్యాయుడు బయటకు పరుగులు తీశారు. పైకప్పు పెంకులు కావడంతో గూడెం లోని ప్రజలు చేరుకొని వాటిని తొలగించి పామును కొట్టి చంపారు. అయితే గతంలో పక్కా భవనం మంజూరైంది. మామిడిగూడెం రిజర్వ్ ఫారెస్టులో ఉందని అటవీశాఖ అధికారులు భవనం నిర్మించడానికి అనుమతులు ఇవ్వలేదు. దీంతో కర్రలు, పెంకులతో నిర్మించిన వాటిలోనే పాఠశాలను నిర్వహించాల్సి వస్తోందని హెచ్‌ఎం చెప్పారు. వర్షాకాలం వచ్చిందంటే పాముల భయం ఎక్కువగా ఉంటుందన్నారు. పిల్లలు కూడా భయపడుతున్నారని వాపోయారు.

నిరుద్యోగ భృతి కల్పించాలి

ములుగు: జిల్లా వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగులకు ప్రభుత్వం ప్రతినెలా జీవన భృతి కల్పించాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్‌ఐ) రాష్ట్ర కార్యదర్శి విజయ్ కోరారు. మండలకేంద్రంలోని సంఘం కార్యాలయంలో జిల్లా కన్వీనర్ రత్నం ప్రవీణ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

ఇంటర్వ్యూ

చంద్రశేఖర్, ఈజీఎస్ ఏపీడీ

అంశం : ఇందిర జలప్రభ అమలు తీరు



ఏటూరునాగారం:

ప్రశ్న : ఇందిర జల ప్రభ కింద ఎన్ని బోర్లు మంజూరయ్యాయి ?

సమాధానం: మండలవ్యాప్తంగా 104 మంజూరు కాగా 72 పనులు పూర్తి చేశాం. ఇంకా 32 బోర్లకు మోటార్లను అమర్చాల్సి ఉంది. ఈ 32 బోర్లకు విద్యుత్ కనెక్షన్లు లేక అమర్చలేదు.

ప్రశ్న : దరఖాస్తులు ఏమైనా పెండింగ్‌లో ఉన్నాయా ?

సమాధానం: చాలామంది రైతులు ఇందిర జలప్రభకింద బోరు, మోటార్లు కావాలని దరఖాస్తులు చేసుకున్నారు. ప్రభుత్వం ఈ స్కీంను నిలిపివేసింది. గతంలో చేపట్టిన పనులను ఎస్సీ రైతులైతే ఎస్సీ కార్పొరేషన్ కింద, ఎస్టీ అయితే ఐటీడీఏ కింద నిధులు సమకూర్చుకొని పనులు చేయించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. వాటిని పరిశీలిస్తున్నాం.

ప్రశ్న : నిధులు ఎంత మేర ఖర్చు చేశారు ?

సమాధానం: ఇందిరజల ప్రభ కింద రూ. 66. 24 లక్షలు మంజూరు కాగా వాటితో బోర్లు, మోటార్లు, విద్యుత్ కనెక్షలను ఇప్పించాం. గిరిజన రైతులకు ఇంకా బోర్లు కావాలని ఐటీడీఏకు దరఖాస్తులతో వస్తుండడంతో వాటిని ఇతర అధికారులు గ్రౌండ్ వాటర్‌కు బదిలీ చేస్తున్నారు.

మంగళవారం
ఆగస్టు | 29 | 2017
సాక్షి

రిజర్వేషన్లు కల్పించాలి..



క్రీడాకారులకు రిజర్వేషన్లు కల్పించాలి. అన్నిరంగాల్లో ప్రాధాన్యతనివ్వాలి. ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింప చేయాలి. ఉద్యోగాల్లో అవకాశం కల్పించాలి. ప్రొ.కబడ్డీలో గ్రామీణ క్రీడాకారులను ఎంపిక చేయాలి. పేద క్రీడాకారులను రాష్ట్ర, జాతీయ స్థాయి టోర్నమెంట్‌కు తీసుక వెళ్లడం చాలా ఇబ్బందిగా ఉంది.

– ఎండీ రబ్బానీ, కబడ్డీ కోచ్, చల్లగరిగె

జాతీయ స్థాయిలో ఆడాను..



సీనియర్ క్రీడాకారులను స్ఫూర్తిగా తీసుకొని రబ్బానీ ప్రోత్సాహంతో ఐదు సార్లు జాతీయ స్థాయి కబడ్డీ టోర్నమెంట్‌లో వరంగల్ జిల్లా తరుపున ఆడాను. ఎన్నో పతకాలు సాధించాం. ఇప్పటికీ జూనియర్, సబ్ జూనియర్ క్రీడాకారులకు శిక్షణ ఇస్తున్నాం. ప్రభుత్వం స్పందించి గ్రామీణ క్రీడాకారులను ఆదుకోవాలి.

– చల్లా శ్రీనివాస్‌రెడ్డి, జాతీయ క్రీడాకారుడు

పీఈటీ కోర్సు పూర్తి చేశా..



కబడ్డీ ఆటంటే ప్రాణం. ఐదో తరగతి నుంచే ప్రాక్టిస్ చేశాను. సీనియర్ క్రీడాకారుల ప్రోత్సాహంతో ఎనిమిది సార్లు రాష్ట్ర స్థాయిలో, నాలుగు సార్లు జాతీయ స్థాయిలో ఆడాను. జిల్లా పేరు నలు దిశలు చాటాం. రబ్బానీ ప్రోత్సహం మరువలేనిది. ప్రస్తుతం పీఈటీ కోర్సు పూర్తి చేశాను. డీఎస్సీ కోసం ఎదురుచూస్తున్నా.

– నేరేళ్ల అరుణ్‌కుమార్, జాతీయ క్రీడాకారుడు

కష్టపడి కానిస్టేబుల్ అయ్యాను..



కబడ్డీ ఆట కోసం రోజు రన్నింగ్ చేయడం వలన కానిస్టేబుల్ ఉద్యోగం సంపాదించాను. ఐదు సార్లు రాష్ట్ర స్థాయి, రెండు సార్లు జాతీయ స్థాయిలో ఆడడం జరిగింది. కష్టపడి ఉద్యోగం సంపాదించాలనే లక్ష్యంతో ముందుకు సాగాను. ప్రస్తుతం హైదరాబాద్‌లో పోలీసు శిక్షణ పొందుతున్నాను.

– పాలకుర్తి నవీన్, జాతీయ క్రీడాకారుడు

ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలి..



గ్రామంలోని పీఈటీలు, సీనియర్ల సహకారం, ప్రోత్సాహంతో కబడ్డీ క్రీడలో రాణించాను. 2011లో హైదరాబాద్‌లో, 2012లో చెన్నైలో జాతీయస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొన్నాను. క్రీడాకారులను గుర్తించి ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకుంటే ప్రోత్సాహంగా ఉంటుంది.

– వేళ్ల శ్రీకాంత్, కబడ్డీ క్రీడాకారుడు

కబడ్డీకి కేరాఫ్‌గా ఛాగల్లు..



ఛాగల్లు గ్రామం ప్రస్తుతం కబడ్డీ క్రీడకు పెట్టింది పేరుగా మారింది. 1983లో కబడ్డీ క్రీడను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా 'సమత క్రీడా మండలి' స్థాపించాం. మండలి అధ్యక్షుడు, సభ్యుల ఆధ్వర్యంలో గ్రామంలో యువతకు కబడ్డీలో శిక్షణ ఇచ్చేవాళ్లం. రోజురోజుకు కబడ్డీ ఆదరణకు పెరగడంతో పాటు ఇక్కడి నుంచి ఎందరో క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయికి వెళ్లడం సతోషంగా ఉంది.

– గాండ్ల మల్లిఖార్జున్, పీఈటీ

ఆటల పల్లెలు

రాణిస్తున్న గ్రామీణ క్రీడాకారులు

- జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు
- ప్రభుత్వ ప్రోత్సాహం కరువు
- నేడు జాతీయ క్రీడా దినోత్సవం

పల్లెల్లో క్రీడాకారులకు కొదవ లేదు. జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులు ఉన్నారు. అలాంటి పల్లె క్రీడాకారులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. వారికి తగిన శిక్షణ ఇచ్చి ఆర్థికంగా ఆదుకుంటే రాష్ట్రానికి, దేశానికి మరింత కీర్తి ప్రతిష్టలు తెస్తామంటున్నారు. నేడు జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా 'సాక్షి' ప్రత్యేక కథనం..

చివరికి కుల వృత్తే ఆధారం..



బాల్నె శ్రీనివాస్

హసన్‌పర్తి: ఈయన పేరు బాల్నె శ్రీనివాస్. అర్బన్ జిల్లా హసన్‌పర్తి మండలం సిద్దాపురం గ్రామం. ఇంటర్ వరకు చదువుకున్న ఈయన కబడ్డీ క్రీడాకారుడు. 1992లో హర్యానాలో జరిగిన జాతీయస్థాయి జూనియర్ రూరల్ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ కెప్టెన్‌గా వ్యవహించారు. ఆంధ్రప్రదేశ్‌లోని ఒంగోలు, సిర్పూర్ కాగజ్ నగర్, వరంగల్, ఐలాపూర్, గోదావరిఖనిలో జరిగిన సబ్ జూనియర్ జిల్లాస్థాయి, అంతర్‌రాష్ట్ర స్థాయి పోటీల్లో అద్భుత ప్రదర్శన ప్రదర్శించాడు. జాతీయ స్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీలకు కెప్టెన్‌గా వ్యవహరించిన శ్రీనివాస్ చివరికి కుల వృత్తే దిక్కైంది. ప్రభుత్వ, ప్రైవేట్ కంపనీల్లో ఉద్యోగం లభించకపోవడంతో తాటి చెట్లు ఎక్కుతూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు.

అప్పుడు చప్పట్లు కొట్టారు.. ఇప్పుడు చూసే వారేలేరు...



జూలూరి రవీందర్

ఈయన పేరు జూనూరి రవీందర్. అర్బన్ జిల్లా హసన్‌పర్తి మండలం సిద్దాపురం గ్రామం. జాతీయ స్థాయిలో మంచి ప్రదర్శన కనబర్చాడు. ప్రస్తుతం కిరాణం షాపు నిర్వహిస్తు జీవనం గడుపుతున్నాడు. 1989లో ఉత్తరప్రదేశ్ రాష్ట్రం లక్నోలో జరిగిన సబ్ జూనియర్ పోటీలకు రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించాడు. విజయవాడ, ముంబాయి, కలకత్తా, వరంగల్‌లో జరిగిన జాతీయ స్థాయి కబడ్డీ పోటీల్లో అద్భుత ప్రదర్శన కనబరిచాడు. జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనప్పటికీ ఉద్యోగం కోసం ప్రయత్నించిన దొరకపోవడంతో ఆటో డ్రైవర్‌గా పనిచేశాడు. 2004లో జరిగిన రోడ్డు ప్రమాదంలో రవీందర్ తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ఘటనలో రవీందర్ కాలు తొలగించారు. ప్రస్తుతం చిన్న కిరాణం షాపు నిర్వహిస్తున్నాడు. ప్రస్తుతం షాపు కూడా సక్రమంగా నడవకపోవడం వల్ల కుటుంబ సభ్యులు దుర్భర జీవితాన్ని గడుపుతున్నారు.

పరుగుల రాణి.. శిరీష



మంత్రి ఈటల చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకుంటున్న శిరీష(ఫైల్)

కమలాపూర్ (హుజూరాబాద్):

చిన్నతనం నుంచి ఆ అమ్మాయికి క్రీడలంటే అమితాసక్తి. 2010లో ఆరో తరగతి చదువుతున్నప్పటి నుంచే పరుగుల పోటీల్లో రాణిస్తోంది. ఆమె ప్రతిభను గుర్తించిన తల్లిదండ్రులు సైతం ఆమెను ప్రోత్సహించారు.దీంతో పాఠశాల స్థాయి నుంచే పరుగుల పోటీల్లో పాల్గొంటూ జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చి పలు పతకాలు, పలువురి ప్రశంసలు అందుకోవడమే కాకుండా రెండు సార్లు జాతీయ స్థాయి పోటీల్లోనూ పాల్గొంది. వరంగల్ అర్బన్ జిల్లా కమలాపూర్ మండలంలోని పంగిడిపల్లికి చెందిన వ్యవసాయ కుటుంబీకులైన అన్నారపు సాయిలు, శోభారాణి దంపతుల చిన్నకూతురు శిరీష. ఐదో తరగతి నుంచి కరీంనగర్ ఎల్ఎండీ కాలనీలోని ఎంజేపీ గురుకుల పాఠశాలలో చదివిన శిరీష ప్రస్తుతం వరంగల్ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో డిప్లొ మా ద్వితీయ సంవత్సరం చదువుతోంది. పాఠశాల స్థాయిలో కోచ్‌లు లాజరస్, ఎంజేపీ ప్రిన్సిపాల్ పత్యం శ్రీనివాస్, తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే తాను పరుగు పోటీల్లో రాణించానని, ఒలింపిక్స్‌లో పాల్గొనాలనేది జీవిత లక్ష్యమని, ప్రభుత్వం తనను ప్రోత్సాహిస్తే మరింతగా రాణిస్తానంటోంది శిరీష.

అమలుకు నోచుకోని క్రీడాపాలసీ

వరంగల్ స్పోర్ట్స్ : స్వాతంత్ర్యం అనంతరం 41 సంవత్సరాల తర్వాత మొదటిసారిగా 1988లో క్రీడలను గుర్తిస్తూ మన రాష్ట్రంలో అప్పటి ప్రభుత్వం గెజిట్ జారీ చేసింది. తద్వారా క్రీడలకు ఉద్యోగ నియామకాలు.. ప్రతిభ గల క్రీడాకారులకు ప్రోత్సహకాల అందజేత ఈ చట్ట రూపంలోకి వస్తాయి. అంతకుముందే క్రీడాకోటాలో ఉద్యోగ రిజర్వేషన్ల కోసం 1977లో ఈ చట్టం కోసం ఉద్యమాలు జరిగాయి. దీంతో ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్‌లో క్రీడాకోటా కోసం జీఓ నంబర్ 115 తీసుకొచ్చి అక్రమమార్గంలో గ్రూప్4 నియామకాలు జరిగాయి. ఈ నియామకాల్లో సీమాంధ్రకు చెందిన కొందరు అక్రమంగా లబ్ధిపొందారని ఛాలెంజ్ చేయడంతో 1988లో చట్టం వచ్చింది. అనేక సంవత్సరాల తర్వాత మే4, 2000 సంవత్సరంలో అప్పటి సీఎం చంద్రబాబు క్రీడాపాలసీకి జీఓ నంబర్ 84 తొలిసారిగా క్రీడాకారుల సంక్షేమార్ధం క్రీడాపాలసీని తీసుకొచ్చారు. ప్రస్తుతం ఈ జీఓ ఆధారంగానే క్రీడాపాలసీ కొనసాగుతుంది. 2012లో నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి, 2016లో తెలంగాణ ప్రభుత్వం సైతం క్రీడాపాలసీ జీఓకు మెరుగులు దిద్దుతూ కొత్తపాలసీగా నామకరణం చేసింది. జీఓ నంబర్లు మారిన పాలసీ అమలులో మార్పు మాత్రం రావడం లేదు. క్రీడాపాలసీ జీఓ ఆధారంగా క్రీడాకారులకు నగదుతోపాటు ఇతర సౌకర్యాలు కల్పిస్తుంది. ఇవి కూడా ఎక్సైజ్ సుంకం నుంచి 5 శాతం, కార్పొరేషన్, గ్రామపంచాయతీ, మున్సిపాలటీల సెస్ నుంచి 3శాతం, రాష్ట్ర బడ్జెట్‌లో 0.5శాతం నిధులను కేటాయించాలని పాలసీ చెబుతుంది. అయితే క్రీడాపాలసీ ప్రకారం క్రీడాకారుల సంక్షేమం, ఉపాధి అంశమైన రిజర్వేషన్ల కల్పనలో ఈ జీఓల ఆధారంగా క్రీడాకారులకు లబ్ధిచేకూర్చడం ఆచరణ సాధ్యం కాదు. జనరల్ విభాగంలోని అభ్యర్థులకు అన్యాయం జరుగుతుందని అమలుకు నోచుకోవడం లేదు.



చిట్యాల: కబడ్డీ ఆడుతున్న కోచ్ రబ్బానీ

చిట్యాల(భూపాలపల్లి) :

మండలంలోని చల్లగరిగె గ్రామం ఆటలకు అడ్డగా మారింది. కబడ్డీకి ఆ పల్లె పుట్టినిల్లుగా పేరు గడిచింది. గత 40 ఏళ్ల నుంచి కబడ్డీ, బ్యాడ్మింటన్ క్రీడల్లో రాష్ట్ర, జాతీయ స్థాయిలో క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శిస్తున్నారు. చల్లగరిగె క్రీడాకీర్తిని నలుదిశలు చాటుతున్నారు. గ్రామంలో 5 వేలకు పై గా జనాభా ఉంది. 500లకు పైగా క్రీడాకారులు ఉన్నారు.

ఆటలకు ఆదిగురువులు

చల్లగరిగె గ్రామంలో గత 40 ఏళ్ల క్రితం నుంచి కబడ్డీ, బ్యాడ్మింటన్ క్రీడలకు అనేక మంది ఆదిగురువులుగా మారారు. బండి ఆగయ్య, కర్రె నర్సింహారెడ్డి, బండి నగేష్, కర్రె పురేందర్‌రెడ్డి, కర్ణాకంటి దేవేందర్‌రెడ్డి, కర్రె సనోత్తంరెడ్డి, కర్రె సాంబశివరెడ్డి, రవీందర్‌రెడ్డి, వీరారెడ్డి, రబ్బానీ, రాజిరెడ్డి, చంద్రమౌళిలు ఆటకు బీజం వేశారు. వారి క్రీడాస్ఫూర్తిని పుణికిపుచ్చుకొని ఎందరో క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎదిగారు. కబడ్డీ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మహ్మద్ అజీజ్ ఖాన్‌ను తమకు దేవుడని కొనియాడుతున్నారు.

కబడ్డీ అంటే రబ్బానీ..

మండలంలో కబడ్డీ అంటే రబ్బానీ అంటారు. గత ఇరువై ఏళ్ల నుంచి రబ్బానీ ఎందరో విద్యార్థులను క్రీడాకారులుగా తీర్చిదిద్దారు. జోన్, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించేలా ప్రొత్సహించారు. ప్రతి యేటా మూడు సార్లు జిల్లా స్థాయి కబడ్డీ శిక్షణ శిబిరాలు చల్లగరిగెలోనే నిర్వహించి ఐదు జిల్లాల స్థాయి ఆహ్వానిత జట్లకు పోటీలు నిర్వహిస్తూ ప్రొత్సహిస్తున్నారు.



చిట్యాల: ప్రాక్టిస్ చేస్తున్న క్రీడాకారులు (ఫైల్)

కబడ్డీలో కెవ్వుకేక ఛాగల్లు..



రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో తలపడుతున్న ఛాగల్లు క్రీడాకారులు(ఫైల్)

స్టేషన్‌ఘన్‌పూర్: డివిజన్ కేంద్రానికి నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న మండలంలోని ఛాగల్లు గ్రామం కబడ్డీ క్రీడకు కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తుంది. గ్రామంలో కబడ్డీ క్రేజ్ విపరీతంగా ఉండగా గ్రామం నుంచి పలువురు యువకులు జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీల్లో ఆడి గుర్తింపు పొందారు. గ్రామానికి చెందిన పొన్న చేరాలు, గాండ్ల మల్లిఖార్జున్, పట్టాభి రామారావు, గాండ్ల కొమురయ్య, చిత్తరంజన్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, అమీర్‌పాషా, దయ్యాల కుమార్ తదితరులు గ్రామంలో కబడ్డీ అభివృద్ధికి కృషి చేశారు. రోజూవారి పనులు చేసుకుంటూనే ప్రతీరోజూ ఉదయం, సాయంత్రం తప్పనిసరిగా కబడ్డీ ఆడేవారు. 1983లో 'సమత క్రీడా మండలి'ని స్థాపించి దాని ఆధ్వర్యంలో 1984 నుంచి ప్రతీ ఏటా సంక్రాంతి పండుగకు ముందు కబడ్డీ క్రీడలు నిర్వహించేవారు. ఏ పోటీలకు వెళ్లినా ప్రథమస్థానంలో నిలువడంతో గ్రామం కబడ్డీలో కెవ్వుకేకగా పేరు తెచ్చుకుంది. దీంతో పాటు గ్రామానికి చెందిన పలువురు యువకులు జాతీయ స్థాయిలో రాణించారు. గ్రామస్తుడు, కబడ్డీ క్రీడాకారుడు, జనగామ జోన్ అధ్యక్షుడు గాండ్ల మల్లిఖార్జున్ శిక్షణలో పలువురు కబడ్డీ క్రీడాకారులు తయారయ్యారు.

వాలీబాల్‌లో ఉన్నత శిఖరాలకు ఎదిగిన వెంకటనారాయణ



మెడల్స్‌తో కన్నా వెంకటనారాయణ

కేసముద్రం(మహబూబాబాద్): గ్రామీణ ప్రాంతంలో పుట్టిన ఓ సామాన్యుడు చిన్నతనం నుంచి వాలీబాల్‌పై ఉన్న ఆసక్తి ఇంతింతై వటుడింతై అన్నమాదిరిగా ఏకంగా వాలీబాల్ క్రీడల్లో భారత జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించి అందరికి ఆదర్శంగా నిలిచాడు కేసముద్రం మండలం ఇనుగుర్తి గ్రామానికి చెందిన కన్నా వెంకటనారాయణ. గ్రామానికి చెందిన కన్నా లక్ష్మీ, మార్కయ్య దంపతుల రెండో కుమారుడైన కన్నా వెంకటనారాయణ చదువుకునే రోజుల్లో పాఠశాల మైదానంలో ఆడుతున్న వాలీబాల్ క్రీడను ఆసక్తిగా చూస్తుండేవాడు. క్రమేపి ఆటపై ఉత్సాహాన్ని కనబరచి కొమురయ్య సార్ పోత్సాహంతో మిని నేషనల్‌లో ఆడి ప్రతిభ కనబర్చాడు. అక్కడి నుంచి సీనియర్ నేషనల్, ఫెడరేషన్ టోర్నమెంట్, డిపార్ట్‌మెంట్ టోర్నమెంట్, జూనియర్ ఇండియా, సీనియర్ నేషనల్, సీనియర్ ఇండియాస్థాయిలో ఆడి ప్రతిభను కనబరుస్తూ వచ్చాడు. 22 సంవత్సరాల క్రీడాప్రస్థానంలో వివిధ రకాల మెడల్స్ సాధించి ఇనుగుర్తి గ్రామానికి పేరుప్రతిష్టలను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లారు. ఈ మేరకు స్పోర్ట్ కోటా కింద మొదట సెంట్రల్ ఎక్సైజ్‌లో ఉద్యోగం, తర్వాత స్టేట్ బ్యాంక్ ఆఫ్ఇండియాలో, రైల్వేలో ఉద్యోగం చేసిన వెంకటనారాయణ, ప్రస్తుతం ఆర్టీసీలో స్పోర్ట్స్ ఆఫీసర్‌గా పనిచేస్తూ, తెలంగాణ వాలీబాల్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్‌గా, సెలక్షన్ కమిటీ చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు.

జూడో క్రీడకు ప్రసిద్ధి 'ధర్మారం'



12 సార్లు జాతీయ స్థాయి జూడో పోటీల్లో పాల్గొన్న విష్ణు

గీసుకొండ(పరకాల): నగరంలోని ధర్మారం జూడో క్రీడకు ప్రసిద్ధి. ఇక్కడ శిక్షణ పొందిన వారు చాలా మంది రాష్ట్ర, జాతీ య స్థాయి పోటీల్లో పాల్గొనడమే కాకుండా అనేక పతకాలను సాధించారు. 1993 నుంచి గ్రామంలో జూ డో పోటీలను నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం జూడో అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉన్న కైలాశ్‌యాదవ్ గ్రా మంలో జూడో అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారు. ప్రత్యేకంగా శేశగిరి, పొడాల రామయ్య అనే వారిని కోచ్‌లుగా నియమించి విద్యార్థుల్లో జూడో ప ట్ల ఆసక్తిని పెంచారు. ఇక్కడ శిక్షణ పొందిన క్రీడాకారులు ఆల్ ఇండియా యూనివర్సిటీ పోటీల్లో పాల్గొని పతకాలను సాధిం చారు. కనీసం మ్యాట్లు, ఇతర క్రీడా సామగ్రి లే కుండానే శిక్షణ పొందు తూ విద్యార్థులు రాటుదేలు తున్నారు. గ్రామానికి చెందిన దార్న కన్నయ్య 1994లో జాతీయ స్థాయి జూడో పోటీల్లో పాల్గొన్నారు. దు పాకి సంతోష్‌కుమార్ గతంలో పాఠశాల స్థా యి నుంచే జాతీయ, యూనివర్సిటీ స్థాయి పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచారు. రాష్ట్ర జూడో అసోసియేషన్ ద్వారా రాష్ట్రస్థాయి టీంలకు మేనేజర్‌గా వ్యవహించారు. అలాగే ధర్మారంకు చెందిన గాదె విష్ణు ఇప్పటి వరకు 12 జాతీయ స్థాయి జూడో పోటీల్లో పాల్గొని ప్రతిభను చాటారు. గోదాసి వెన్నెల అనే విద్యార్థిని 2017 లో ఆగ్రాలో జరిగిన జా తీయ జూడో పోటీల్లో పాల్గొంది.

గ్రామస్థాయి నుంచి తెలంగాణ కోచ్‌గా..



కోసర కృష్ణప్రసాద్, తెలంగాణ రాష్ట్ర వాలీబాల్ చీఫ్ కోచ్

గోవిందరావుపేట: మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో పుట్టి పెరిగి తన గ్రామంలో ఆడుకుంటున్న వాలీబాల్‌పై మక్కువతో నేర్చుకుని అంచెలంచెలుగా ఎదిగి నేడు తెలంగాణ రాష్ట్ర కోచ్‌గా, రాష్ట్ర సెలక్షన్ కమిటీ సభ్యుడిగా ఉన్నాడు చల్వాయికి చెందిన కోసర కృష్ణప్రసాద్. చల్వాయికి చెందిన నారాయణస్వామి, రమాదేవిల ముగ్గురు కుమారుల్లో చిన్నవాడైన కృష్ణప్రసాద్ చిన్నతనంలోనే పాఠశాలలో వాలీబాల్ పట్ల చూపుతున్న ఆసక్తిని చూసి పీఈటీ రాములు గుర్తించి ప్రోత్సహించాడు. దీంతో పాటు గురువులు, తల్లి, సోదరులు, గ్రామస్తుల ప్రోత్సాహంతో ఉన్నతస్థాయికి చేరుకుని పలువురికి ఆదర్శంగా నిలవడంతో పాటు తన గ్రామంలో వాలీబాల్ అభివృద్ధికి తనవంతు సహకారాన్ని అందిస్తున్నాడు. 1997లో జాతీయ స్థాయి సబ్ జూనియర్ వాలీబాల్ పోటీలకు ఎంపికయి అక్కడి నుంచి జూనియర్ నేషనల్స్, జాతీయ పోటీలు, యూనివర్సిటీ పోటీలు, ప్రపంచ యూనివర్సిటీ పోటీలు, బీచ్‌వాలీబాల్ పోటీల్లో పాల్గొన్నారు. 2014లో లెవల్–1 ఇంటర్నేషనల్ వాలీబాల్ కోచ్‌పూర్తి చేసిన ఆయన గత సంవత్సర కాలంగా తెలంగాణ రాష్ట్ర జట్టు కోచ్‌గా పదవీ బాధ్యతలు నిర్వహిస్తున్నాడు. రక్షణశాఖలో స్పోర్ట్స్ కోటాలో 2005లోనే ఉద్యోగం సంపాదించాడు. నూతనంగా ఏర్పాటైన జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో వాలీబాల్ అభివృద్ధికి నా వంతు సహకారాన్ని అందిస్తానని కృష్ణప్రసాద్ అంటున్నాడు.

కరాటేలో వేల మందికి శిక్షణ...

విద్యార్థులకు శిక్షణ ఇస్తున్న శ్రీనుబాబు





సాధన చేస్తున్న శ్రీనుబాబు

నర్సంపేట: కష్టపడి కానిస్టేబుల్ ఉద్యోగాన్ని సంపాదించుకున్నాడు..విధుల్లో చేరి పది సంవత్సరాల పాటు విధి నిర్వహణ చేపట్టాడు..కరాటేపై ఉన్న మమకారం ఉద్యోగాన్ని వదిలేలా చేసింది. 2000 సంవత్సరంలో ఉద్యోగం వదిలి కరాటే బాటపట్టాడు. నాటి నుంచి వేలమందికి శిక్షణ ఇస్తూ అనేక పతకాలు సాధించే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నాడు పట్టణానికి చెందిన కరాటే మాస్టర్ రచ్చ శ్రీనుబాబు. పట్టణానికి చెందిన శ్రీనుబాబు1981లో కరాటే నేర్చుకున్నాడు. 1984లో బుడోకాన్ ఇంటర్నేషనల్ నుంచి తొలిసారి బ్లాక్ బెల్ట్ సాధించాడు. కరాటేలో యువతీ, యువకులను తీర్చిదిద్ది బంగారు, వెండి, కాంస్య పథకాలను సంపాదించే విధంగా తయారు చేసి తన కంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నాడు. ఆసియా లెవల్ పోటీల్లో రెఫరీగా విధులు నిర్వహించి మంచి గుర్తింపు సాధిస్తున్నాడు. ప్రస్తుతం మిట్సుకాయా కాయ్ షిటోరియో కరాటే సంస్థకు తెలంగాణ రాష్ట్ర చీఫ్ ఇన్స్‌స్ట్రక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నాడు.

జిల్లాలో కానరాని 'ధ్యాన్‌చంద్' వారసులు

వరంగల్‌స్పోర్ట్స్: ఆయన భారత క్రీడాలోకానికి దిక్సూచి. నాలుగు సార్లు ఒలంపిక్స్‌లో పతకాలను సాధించిన విశ్వవిజేత. భారత్ గర్వించదగ్గ క్రీడా దిగ్గజం అతనే హాకీ క్రీడా మాంత్రికుడు ధ్యాన్‌చంద్. జాతీయ క్రీడా దినోత్సవం క్రీడాకారులకు ఒక పండుగ రోజు. భారతరత్న, హాకీ పితామహుడు ధ్యాన్‌చంద్ పుట్టిన రోజును (ఆగస్టు 29) దేశంలో క్రీడాదినోత్సవంగా జరుపుకుంటున్నారు.

డీఎస్‌ఏ నిర్లక్ష్యం: జాతీయ క్రీడా హాకీ పట్ల డీఎస్‌ఏ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందనే విమర్శలు వినిపిస్తున్నాయి. అర్జున పిచ్చయ్య, ద్రోణాచార్య అవార్డు నాగపురి రమేష్ లాంటి అంతర్జాతీయ క్రీడాకారులకు నిలయమైన వరంగల్‌లో జాతీయస్థాయిలో రాణిస్తున్న హాకీ క్రీడాకారులు లేకపోవడం విశేషం. వరంగల్ జిల్లాలో ద్యాన్‌చంద్ వారుసులమని గర్వంగా చెప్పుకునే ఒక్కరిని తయారుచేయడంలో డీఎస్‌ఏ పూర్తిగా విఫలమైంది.

టోర్నమెంట్ల నిర్వాహణ శూన్యం..

డీఎస్‌ఏ ఆధ్వర్యంలో రాష్ట్ర, జాతీయ స్థాయి టోర్నమెంట్‌లు నిర్వహించిన దాఖలాలు కనిపించడం లేవు. తూతూ మంత్రంగా జిల్లా స్థాయి ఎంపికలు నిర్వహించినట్లు పత్రిక ప్రకటనలు ఇచ్చుకున్నాయే తప్పా.. చెప్పుకో దగ్గ కృషి చేయలేదనే తెలుస్తుంది.

హాకీ కోచ్ లేదు: డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీలో షటిల్, టెన్నిస్, క్రికెట్, స్విమ్మింగ్, అథ్లెటిక్స్, హ్యాండ్‌బాల్ కోచ్‌లు ఉన్నారు. కానీ హాకీ కోచ్ లేకపోవడం పట్ల హాకీకి డీఎస్‌ఏ ఇస్తున్న ప్రాధాన్యత అర్థమవుతుంది. కోచ్ లేనప్పటికీ స్వంతంగా ప్రాక్టీస్ చేసే క్రీడాకారులకు సరైన మైదానం సైతం ఏర్పాటు చేయడంలో డీఎస్‌ఏ నిర్లక్ష్యం బాహాటంగానే కనిపిస్తుంది.

క్రీడా పోటీలను నిర్వహిస్తున్నాం...



జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని నేడు జేఎన్ఎస్‌లో జిమ్నాస్టిక్స్, అథ్లెటిక్స్, హ్యాండ్‌బాల్, హాకీ, షటిల్ పోటీలను నిర్వహిస్తున్నాం. వరంగల్ డీఎస్‌ఏలో హాకీ కోచ్ ఉన్నట్టుగా రికార్డుల్లోనే లేవు. నాకు తెలిసి గత దశాబ్దకాలంగా హాకీ కోచ్ లేదు. ఆ స్థాయిలో హాకీ టీంలు కూడా జిల్లాలో లేవనే చెప్పాలి.

– ధనలక్ష్మి, డీవైఎస్ఓ